ఛాయ్! ఓజీ!!

ముచ్చటగా మూడు! క్విజ్

1. ప్రపంచంలో తొలి టాకీ సినిమా పేరు?
2. కాకతీయుల రాజ చిహ్నం ఏమిటి?
3. మాతృభాషా దినోత్సవం ఏ రోజున జరుపుతారు?



ఒక గంటలో మన శరీరంలో పునరుత్పత్తి అయ్యే కణాల సంఖ్య 100 కోట్లు.



ఇతరులను చూసి ఈర్ష్యపడే ఏ వ్యక్తీ గొప్ప పనులు సాధించలేడు.

- టాలీ రాండ్

అడవిలో అమ్మాయి సాహసాలు!

ఎర్రగౌనమ్మాయి... క్రూరమైన తోడేలు... ఇద్దరూ కలిశారు... సాహసాలు చేశారు... ఇంతకీ ఎక్కడ?

పదేళ్ల చిన్నారి. ఎప్పుడూ ఎర్రకోటు వేసుకుంటుంది. ఆమెకో తోడేలు ఎదురైంది. ఇద్దరూ మొదట్లో శత్రువులు, తరువాత మిత్రులయ్యారు. వీరిద్దరూ అడవిలో చేసే హంగామా ఇంతా అంతా కాదు. తప్పిపోయిన వారిని చాకచక్యంగా వెతికి తెస్తారు. దెయ్యాలతో పోరాడుతారు. ఇంతకీ ఎక్కడ? 'హుడ్‌వింక్‌డ్ టూ! హుడ్ వర్సస్ ఈవిల్' అనే త్రీడీ యానిమేషన్ సినిమాలో. దీనిని తీయడానికి పాతిక లక్షల డాలర్లు ఖర్చయ్యాయి. అంటే పన్నెండున్నర కోట్ల రూపాయలన్నమాట. 2005లో విడుదలైన 'హుడ్‌వింక్‌డ్' సినిమాకి రెండో భాగంగా వచ్చిన ఇది త్వరలో మనముందుకి రాబోతోంది.

ఎర్రకోటమ్మాయి పేరు రెడ్. ఒకసారి అమ్మమ్మకి ఒంట్లో బాగోక పోతే ఆమెను చూడటానికి అడవి గుండా వెళుతుంది. మధ్యలో ఒక తోడేలు ఈ పిల్లని చూసి తినేయాలనుకుంటుంది. అయితే అనుకోకుండా ఇద్దరూ మంచి స్నేహితులైపోతారు. తోడేలు రెడ్‌తోనే ఉండిపోతుంది. ఆపై కలిసి మెలిసి అడవిలో తిరుగుతూ ఉంటారు. కష్టాల్లో ఉన్న జంతువుల్ని ఆదుకుంటారు కూడా. ఓసారి అడవి పక్కన ఉండే ఇద్దరు అన్నాచెల్లెళ్లు కనిపించకుండా పోతారు. వాళ్లు ఏమయ్యారో ఎవరికీ తెలియదు. ఏదో దుష్టశక్తి ఎత్తుకు పోయుంటుందని చెప్పుకుంటారంతా. అప్పుడు రెడ్, తోడేలుతో కలిసి వారిని వెతకడానికి బయలుదేరుతుంది. దారిలో వీళ్లు ఎన్ని కష్టాలు పడతారో? చివరికి వారిని ఎలా కాపాడారో సినిమాలో చూడాల్సిందే.

ఈ సినిమాను అమెరికాలో జానపద కథగా చెప్పుకునే 'లిటిల్ రెడ్ రైడింగ్ హుడ్' ఆధారంగా తీశారు. పాత్రల రూపకల్పనకు ఆధునికమైన సాంకేతికతను వాడారు. అందుకనే అంత ఖర్చన్నమాట. 2008 నుంచి రెండున్నరేళ్ల పాటు కష్టపడి ఈ సినిమాను నిర్మించారు. మొదటి సినిమా 'హుడ్‌వింక్‌డ్' పిల్లలికి ఎంతో నచ్చి, కాసుల వర్షం కురిపించింది. దీనిని తీయడానికి కోటి రూపాయల డాలర్లు ఖర్చయితే, 16 కోట్ల డాలర్లు వసూలు చేసింది.

ఎవరీ హీరోయిన్?

ఎవరు నేను?

నేనొక అయిదక్షరాల ఆంగ్లపదాన్ని. నా చివర మూడక్షరాలకు 'నీరసం' అని, 1,3,4,2 అక్షరాలకు పట్టుబట్టు అని, చివరి 4 అక్షరాలకు చంపు అని అర్థం. ఇంతకీ నేనేవరు?

- తాన్న రవి, పురుషోత్తపల్లి

నేను చేసిన మంచిపని!

దాచుకున్నది దానం చేశా!

ఓసారి మా పాఠశాలకు జ్ఞాన సరస్వతీ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ వాళ్లు వచ్చారు. పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు కొనివ్వడానికి వాళ్లు మమ్మల్ని విరాళాలు అడిగారు. మా ఇంట్లో వాళ్లను అడిగితే కొంత ఇచ్చారు. నేను దాచుకున్న డబ్బు కూడా అందులో కలిపాను. మొత్తం రూ. 500 అయ్యింది. వాటిని తీసుకెళ్లి మా బడిలో అప్పగించాను. అప్పుడు మా తెలుగు మాష్టారు నన్ను పిలిచి ఎంతగానో అభినందించారు.

- ఎన్. లింగస్వామి, 8వ తరగతి, చింతపట్ల

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం.
మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

చిలిపి ప్రశ్న

ఎవరూ కోరుకోని వరం?

- మహ్మద్ జెయినోద్దీన్, ఉమ్మెడ

పదాల వా'ణి'!

ఆధారాలకు తగ్గ తెలుగు పదాల్ని గళ్లలో రాయండి.

1. పాము		ణి
2. రాజు భార్య		ణి
3. సరస్వతి		ణి
4. ఓ రత్నం		ణి
5. వరుస		ణి
6. భూమి		ణి
7. ఓ సినీనటి		ణి
8. ఒక నక్షత్రం		ణి
9. మార్కెట్		ణి
10. జడ		ణి

- కె. శ్రీహర్ష, హైదరాబాద్

నవ్వుల జల్లులు!

టీచర్: రాజూ! నీకు తెలిసిన కళల పేర్లు చెప్పు?

రాజు: ఎదురింటి శశికళ, పక్కింటి చంద్రకళ సార్...!

- ఎం. పేర్రాజు, దుర్గాడ

సూర్య: రోజూ పిల్లిలా ఉండే మీ నాన్న ఎందుకలా అరుస్తున్నాడు?

సోము: ఇవాళ మా అమ్మ మౌన వ్రతం...!

- వి. భరత్‌కుమార్, ఆమదాలవలస

టంగ్ ట్విస్టర్స్!

- How much wood could a wood chopper chop, if a wood chopper could chop wood?
- Lesser leather never weathered wetter weather better.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- **Law maker** = శాసనకర్త
- **శూన్యం** = సున్నా

చుక్కలు కలపండి



పొడుపు కథలు

1. నామముండును కాని పూజారిని కాను, వాలముండును కాని కోతిని కాను
2. తెల్లకోటు తొడుక్కున్న ఎర్రముక్కు దొర?

జవాబులు: 1. తుంగ 2. ఉల్లి

ఆ కాంతిలో క్రియ జరగదా?



ప్రశ్న: కాంతి లేని సమయాల్లో కిరణజన్య సంయోగ క్రియ జరగదెందుకు? ట్యూబ్‌లైట్ కాంతిలో ఈ క్రియ జరుగుతుందా?

-ఎమ్. నిఖిల్, నక్కల గుట్ట (వరంగల్)

జవాబు: మొక్కల్లో జరిగే ఆ చర్య పేరే కిరణ జన్య సంయోగ క్రియ (Photo-synthesis). కాంతి కిరణాల సమక్షంలో జరిగేది కాబట్టే ఆ పేరు. ఈ క్రియలో పాల్గొనే నీరు, కార్బన్ డయాక్సైడుల కన్నా వాటి నుంచి ఏర్పడే పిండి పదార్థాలకు శక్తి ఎక్కువ. అంటే శక్తి తక్కువ ఉన్న పదార్థాలు కలిసి శక్తి ఎక్కువగా ఉన్న పదార్థాలుగా మారాయన్నమాట. శక్తిని సృష్టించలేమనీ, నశింపచేయలేమని శక్తి నిత్యత్వ సూత్రం (Law of conservation of energy)లో చదువుకుని ఉంటారు. కాబట్టి కాంతిశక్తే పిండిపదార్థాలలో నిగూఢమవుతుందన్నమాట. కాంతి లేకుండా కిరణ జన్య సంయోగ క్రియ జరగదు. ట్యూబ్‌లైటు వెలుగులో కూడా ఈ క్రియ జరుగుతుంది. అయితే ఈ కాంతి తీవ్రత తక్కువ కాబట్టి నెమ్మదిగా జరుగుతుంది.

-ప్రొ॥ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; రాష్ట్ర కమిటీ, జనవిజ్ఞాన వేదిక

ఏమిటివి?

పదాల అమరికను బట్టి మనం తరచూ వాడే పదబంధాల్ని కనుక్కోగలరా?

1. ఎగసి అల
2. కంప (ఛీఛీవాసో...)

అంకెల్ని తిరగేస్తే అక్షరాలు

కాలిక్యులేటర్‌లో కింది అంకెల్ని కొట్టండి. ఆపై దాన్ని తిరగేసి చూసి ఏ పదాలు వచ్చాయో చూడండి?

ఎ. 5508 బి. 733
సి. 663 డి. 5663

సినిమా స్ఫురించిందా?

బొమ్మలతో ముడిపడి ఉన్న తెలుగు సినిమా పేర్లను కనిపెట్టండి?

1

2

3

కోపం వచ్చినప్పుడు నిదానంగా ఆలోచించేవాళ్లు వివేకులు.
- థామస్‌పుల్లర్

హాయ్! బుజ్జీ!!

అందమైన డ్రాకులారా

కోరపళ్లతో భయపెట్టే డ్రాకులా దెయ్యం తెలుసుగా! అతనికి ఒక ముద్దుల కూతురు ఉంది. పేరు డ్రాకులారా. ఇక్కడున్న బొమ్మ ఆమెదే. దెయ్యాల బొమ్మల్ని ఇష్టపడే పిల్లల కోసం ప్రత్యేకంగా దీనిని తయారుచేశారు. ఈ డ్రాకులారా వయసెంతో తెలుసా? 1599 ఏళ్లు. తన 1600 పుట్టిన రోజు కోసం ఎదురు చూస్తోంది. డ్రాకులారాని కొంటే ఆమె పెంచుకునే ఒక పెంపుడు జంతువుని, ఆమె రాసుకునే డైరీని, బ్రష్‌ని, మరి కొన్ని వస్తువులను కూడా ఇస్తారు. దీని ధర 31.98 డాలర్లు.

కొత్త బొమ్మొచ్!

అవి ఏవో?

ఇక్కడ ఇచ్చిన ఇంగ్లిషు పదాల్లో స్పెలింగ్ సరిగా ఉన్నవేమిటో గుర్తు పట్టగలరా? సందేహం వస్తే నిఘంటువు చూడండి.

1. (a) drunkeness	(b) drunkenness
2. (a) coolly	(b) cooly.
3. (a) incidently	(b) incidentally.
4. (a) embarrassment	(b) embarassment
5. (a) sieze	(b) seize.

నవ్వుల జల్లులు!

కొడుకు: నాన్నా నా ఫోన్ నుంచి నీకు చేస్తే స్విచ్ఛాఫ్ వస్తోంది?

వెంగళప్ప: అయితే అన్నయ్య ఫోన్ నుంచి చెయ్యరా!

- **పి. వంశీకృష్ణ,** పనసపాడు

జడ్జి: నువ్వు చేసిన నేరం ఏమిటి?

సుబ్బు: అందరి కన్నా ముందు షాపింగ్ చేయడం.

జడ్జి: అది నేరమెలా అవుతుంది?

సుబ్బు: అప్పటికి ఇంకా షాపు తెరవలేదు సార్!

- **కె. పవన్,** ఉప్పరపల్లి

చిన్నారి అయ్యింది సీఈవో!

ప్రపంచవ్యాప్తంగా బోలెడు కంపెనీలు... వాటిల్లో అత్యున్నత పదవి సీఈవో... మరి అతి చిన్న సీఈవో ఎవరో తెలుసా? మన దేశానికి చెందిన 14 ఏళ్ల సింధూజ! ఆమెను 'హాయ్‌బుజ్జీ' పలకరించింది...

సీఈవో అంటే చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అని తెలుసుగా? అంటే ముఖ్య కార్యనిర్వహణ అధికారి అన్నమాట. కంపెనీలో అన్ని పనులూ సీఈఓ అనుమతితోనే జరుగుతాయి. అలాంటి హోదాలో పద్నాలుగేళ్ల పాపని ఊహించుకోగలమా? కానీ అదే సాధించి సంచలనం సృష్టించింది చెన్నైలో తొమ్మిదో తరగతి చదువుతున్న సింధూజ. అలా 'ప్రపంచంలోనే అతి చిన్న సీఈవో'గా గుర్తింపు పొందింది. ఇంతకీ ఏ కంపెనీకో తెలుసా? చెన్నైలోని 'సెప్పన్' అనే యానిమేషన్ కంపెనీకి. 2010లో ప్రారంభమైన దీంట్లో 40 మంది ఉద్యోగులున్నారు. కదిలే బొమ్మలతో కూడిన ప్రకటనలు (యాడ్స్), లఘుచిత్రాలు కావాలంటే ఈ కంపెనీని సంప్రదిస్తే రూపొందించి ఇస్తారన్నమాట.

సింధూజకి ఈ హోదా ఆషామాషీగా ఏమీ దక్కలేదు. బొమ్మలు గీయడంలో, వాటితో యానిమేషన్ చేయడంలో నైపుణ్యం సాధించింది. 'నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్' అనే జాతీయ సంస్థ గుర్తింపును కూడా పొందింది. ఆమధ్య హైదరాబాద్‌లో జరిగిన 'గేమింగ్ అండ్ యానిమేషన్ కాన్క్లేవ్' పోటీలో పాల్గొని 'ఫాస్టెస్ట్ యానిమేటర్'గా ఎంపికైంది కూడా. 'గ్లోబల్ వార్మింగ్' అంశంపై ఎనిమిది గంటల్లో 20 నిమిషాల నిడివి ఉండే యానిమేషన్ చిత్రాన్ని రూపొందించింది. ఇప్పుడామె మూడు ప్రాజెక్ట్‌లతో పాటు, జాయ్ అలూకాస్ జ్యుయెలరీ కంపెనీ కోసం ఒక ప్రకటన రూపొందించే పనిలో ఉంది.

ఇంతకీ సింధూజకి బొమ్మల మీద ఆసక్తి ఎలా కలిగింది? ఆమె నాన్న రాజమారన్ కార్టూనిస్ట్. ఆయన దగ్గరే బొమ్మలు గీయడం నేర్చుకుని యానిమేషన్ ప్రక్రియలో ఆరితేరింది. ఆరో తరగతి చదువుతున్నప్పుడే తొలిసారిగా 'డోన్ట్ డిస్టర్బ్ యానిమల్స్' అనే యానిమేషన్ ప్రాజెక్ట్ చేయడం విశేషం.

సింధూజ చదువులోనూ చురుకే. బడికి వెళుతూనే ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తోంది. కస్టమర్లతో మర్యాద పూర్వకంగా మాట్లాడుతూ ఆకట్టుకుంటోంది. త్వరలో ఉద్యోగుల సంఖ్య కూడా పెంచుతుందిట ఈ చిన్నారి బిగ్ బాస్. కెనడాలోని ప్రతిష్ఠాత్మక వాంకోవర్ స్కూల్లో యానిమేషన్ నేర్చుకోవడం తన లక్ష్యమని చెబుతోంది.

-**టి. ఉదయ్‌కుమార్,** న్యూస్‌టుడే, చెన్నై

అంకెల్ని తిరగేస్తే అక్షరాలు

కాలిక్యులేటర్‌లో కింది అంకెల్ని కొట్టండి. ఆపై దాన్ని తిరగేసి చూసి ఏ పదాలు వచ్చాయో చూడండి?

ఎ.77345663 బి. 063

సి. 37816173

మూడు కొమ్ములు!

ఆధారాలకు తగ్గ తెలుగు పదాల్ని రాయండి. ఆ పదాల్లో అన్ని అక్షరాలకి కొమ్ములు ఉంటాయి.

1. వెంట్రుకలు
2. అంగారకుడు
3. సబ్బు ఇచ్చేది
4. కీటకం
5. కోటకు ఉండేది
6. సాక్ష్యం
7. సులభం
8. ఒక రుచి
9. ఉపాధ్యాయుడు
10. గెంతు

- **గుడిపూడి రాధికారాణి,** మచిలీపట్నం

ఒకసారి ఏమయిందంటే..

అమ్మకి అప్పగించా!

ఒక రోజు ఏడాదిన్నర వయసుండే ఓ బాబు మా వీధిలోకి వచ్చాడు. ఇంకా మాటలు కూడా సరిగా రావు. ఇంతకు ముందు ఆ పిల్లాడిని వీధిలో మేము చూడలేదు. చుట్టుపక్కల ఎవరిని అడిగినా తెలియదనే సమాధానం చెప్పారు. బాబు ఏడుస్తుండడంతో నేను వాణ్ని జాగ్రత్తగా ఇంటికి తీసుకెళ్లి పాలు, బిస్కెట్‌లు తినిపించాను. వాడి కోసం ఎవరైనా వస్తారని చూశాను. రెండు గంటల తరువాత ఒకామె, ఓ కుర్రాడు 'బాబు తప్పిపోయాడు' అంటూ వెతుక్కుంటూ వచ్చారు. వాళ్లకి ఈ బాబుని చూపించాను. ఆవిడని చూడగానే బాబు 'అమ్మా!' అంటూ పరిగెట్టాడు. వాళ్లమ్మే అని తెలిసి ఆమెకు చిన్నారిని అప్పగించా. వాళ్లు మాకు ఎంతో కృతజ్ఞతలు తెలిపి వెళ్లిపోయారు.

- **ఆర్. మనోజ,** 4వతరగతి, వేలివెన్ను, ప॥గో జిల్లా

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం.
మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

చిలిపి ప్రశ్న

వంటకాలు ఉండని విందు?

- **పి. వంశీకృష్ణ,** పనసపాడు

ఈ కాళ్లు దేనివో?

1. ఇగువానా 2. ఖడ్గమృగం 3. ఎలుగుబంటి

సమాధానాలు: 1.b 2.a 3.b 4.a 5.b **స్పెల్లింగ్:** 1. drunkenness 2. coolly 3. incidentally 4. embarrassment 5. seize. **ఈ కాళ్లు:** 1. ఇగువానా 2. ఖడ్గమృగం 3. ఎలుగుబంటి 4. ఎగువ 5. ఇగువ 6. ఎగువ 7. ఇగువ 8. ఎగువ 9. ఇగువ 10. ఎగువ **ఇలా:** 1. ELIGIBLE 2. EGO 3. EGGSHELL 4. EGGSHELL 5. ఇగువ **ఇలా:** 1. ఇగువ 2. ఇగువ 3. ఇగువ 4. ఇగువ 5. ఇగువ 6. ఇగువ 7. ఇగువ 8. ఇగువ 9. ఇగువ 10. ఇగువ **ఇలా:** 1. ఇగువ 2. ఇగువ 3. ఇగువ 4. ఇగువ 5. ఇగువ 6. ఇగువ 7. ఇగువ 8. ఇగువ 9. ఇగువ 10. ఇగువ **ఇలా:** 1. ఇగువ 2. ఇగువ 3. ఇగువ 4. ఇగువ 5. ఇగువ 6. ఇగువ 7. ఇగువ 8. ఇగువ 9. ఇగువ 10. ఇగువ

వంతెలను దాటే భయాన్ని Gephyrophobia అంటారు.



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Lay off = మూసివేత
- జాప్యము = ఆలస్యము

పొడుపు కథలు!

1. తెల్లని విస్తరిలో నల్లని మెతుకులు, తెలివిని పెంచుతాయి?
2. చిట్టెడు నీళ్లతో కొండంత వెలుగు?

బొమ్మల తాతయ్య లీల!

ఆ బొమ్మల తాతయ్య మట్టి పిసికి ఏవేవో బొమ్మలు చేస్తుంటాడు. వాటిని తన బొమ్మల కొలువులో పెడుతుంటాడు. ఆయన ఓ గద్దను చేశాడు. దాన్ని ఆకాశంలోకి విసిరాడు. అది ఆకాశంలో చక్కర్లు కొట్టి, వెళ్లి పర్వత శిఖరం మీద కూర్చుంది.

తర్వాత బొమ్మల తాత పచ్చటి ఆకులతో, ఎర్రటి పళ్లతో ఓ మర్రిచెట్టును చేశాడు. దాన్ని కొండలోయలో సరస్సు ఒడ్డున నిలిపాడు. ఈసారి ఓ చిలుకను చేశాడు. దాని ముక్కుకి ఎర్ర రంగు అద్దాడు. ఒంటికి పచ్చరంగు వేశాడు. చిలుక భయంభయంగా గద్దవైపు చూసింది. సంతోషంగా చెట్టువైపు చూసింది. తుర్రున ఎగిరి వెళ్లి మర్రి చెట్లో నక్కి కూర్చుంది. తాతయ్యకు క్షణం తీరిక లేదు తన పనిలో తానున్నాడు.

కథ

గద్ద చూపు ఎప్పుడూ చిలుకపైనే! అది తరిమినప్పుడల్లా, చిలుక తప్పించుకుపోయి, మర్రిచెట్లో దాక్కునేది. గద్ద కొమ్మ కొమ్మా వెతికేది. చిలక ముక్కుల్లా ఎర్రటి పళ్లూ, చిలకల్లా పచ్చటి ఆకులు తప్ప అసలు చిలుక కనిపించేది కాదు. గద్ద విసిగిపోయి కొండ కొమ్ముపైకి ఎగిరి వెళ్లిపోయేది. ప్రతిసారీ ఇదే తంతు!

చివరికి, దిగ్భ్రాంతికరమైన సంఘటన ఒకటి జరిగింది. విశాలాకాశంలో తోక ముడిచిన మృత్యువు ఈసారి చెట్లోనే దర్శనమిచ్చింది. గద్దనోటికి చిక్కకుండా తప్పించుకు వచ్చిన చిలుక ఆకుల గుబురులో దాగి ఆయాసం తీర్చుకుంటోంది. అది ఊహించనే లేదు. లటుక్కున మృత్యువు కోరల్లో చిక్కుకుపోయింది.

అయ్యో! ఎలా జరిగింది ఈ ఘోరకలి? బొమ్మల తాతయ్య విసిరిన మాయాజాలమే ఇది! చిలుక రంగులు పులుముకుని వెళ్లిపోయిన తర్వాత అతడు ఓ పామును చేశాడు. దానికి పచ్చరంగు వేసి విడిచిపెట్టాడు. అది పచ్చిక మైదానాల మీద పాకుతూ వెళ్లింది. పచ్చని పొదల్లో దాగింది. దొరికిన కప్పల్నీ, మిడతల్నీ, పురుగుల్నీ తిని బాగా బలిసింది. గద్ద నుంచి తప్పించుకుపోతున్న చిలుకను పలుమార్లు చూసింది. మర్రి చెట్లో రక్షణ పొందుతున్నదని గ్రహించింది. ఇంకెందుకు ఆలస్యం? పచ్చగా ఉంటే చాలు, పసిరిక పామునైనా దాచుకుంటుంది కదా చెట్టు? పచ్చిక మోసుల చాటునే జరజరా పాకుతూ పోయింది పాము. మర్రి చెట్టు ఎక్కింది. చిలక్కి తెలియదు, పచ్చని ముసుగేసుకున్న పసిరిక పాము మూరెడు దూరంలోనే నోరు బార్లా తెరచి నుంచుందని.

అంతా బొమ్మల తాతయ్య లీల! చిలుక కలలోనైనా అనుకోలేదు కదా, రక్షించే దేవతకూ, భక్షించే రాక్షసికీ ఒకే రంగు పులుముతాడని!

- **కలువకొలను సదానంద**

దారి కనుక్కోండి!



పతనానికి
దారితీసేది
అహంకారమే.
-కన్ఫ్యూషియస్

పేరు బాగుందా బుస్... బుస్?!

ఆన్‌లైన్లో పోటీ...
వేలాది మంది స్పందన... దేనికో తెలుసా?
పేరు పెట్టడానికి! ఇంతకీ ఎవరికి? ఓ పాముకి!

అనగనగా ఒక పాము. ఉన్నట్టుండి ప్రముఖురాలైపోయింది. పేపర్లలో వార్తలు. టీవీల్లో ప్రసారాలు. వెబ్‌సైట్లలో చర్చలు. దీనికి ట్విట్టర్‌లో ప్రత్యేక ఎకౌంట్ ఏర్పడింది. ప్రపంచ వ్యాప్తంగా సుమారు రెండు లక్షల నలభై వేల మంది అనుసరిస్తున్నారు. ఇక దానికి పేరు పెట్టడానికి ఆన్‌లైన్లో పోటీ పెడితే వేలాది మంది పాల్గొన్నారు. ఇంత మంది అభిమానుల్ని సంపాదించుకున్న అదిప్పుడో పెద్ద సెలబ్రిటీ. ఇంతకీ ఏం చేసిందని ఇంత ప్రచారం?

న్యూయార్క్‌లోని బ్రాంక్స్ అనే జంతు ప్రదర్శనశాలకి వెళితే కానీ ఆ పాము కథ తెలియదు. అది పాపం, దాని మానాన అది మిగతా పాములతో కలిసి దానికి కేటాయించిన ప్రాంతలో అటూ ఇటూ పాకుతూ ఉండేది. అయితే ఓ రోజు ఉదయం జూ ఉద్యోగులు వచ్చేసరికి అది కనిపించలేదు. అంతే... అధికారులు, పనివాళ్లు పరుగులు పెట్టారు. చెట్టూపుట్టా వెతకడం మొదలుపెట్టారు. అదసలే విషపూరితమైన ఈజిప్షియన్ త్రాచుపాము. ఎవరినైనా కాటేసిందో అంతే సంగతులు. విషయం బయటకి పొక్కింది. 'జూలో పాము అదృశ్యం' అంటూ పత్రికల్లో వార్తలు, టీవీల్లో ప్రసారాలూ వచ్చాయి. జూ చుట్టుపక్కల వారందర్నీ అప్రమత్తం చేశారు. అందరిలోనూ ఉత్కంఠ మొదలైంది. ఇంతకీ అదెక్కడుంది? అదే జూలోని ఓ భవనంలో దాక్కుంది. దీనికి చీకటిగా, వెచ్చగా ఉండే వాతావరణం అంటే ఇష్టం. అలాంటి చోటు చూసుకుని ముడుచుకుని పడుకుంది. అది బయటికి రావాలంటే ఆకలైనా వేయాలి, లేదా అక్కడి వాతావరణమైనా మారాలి. జూ అధికారులు దాని ఆహారమైన ఎలుకల్ని, చిన్న జంతువుల్ని అన్ని చోట్లా ఉంచారు. ఆ భవనంలోని వాతావరణం చల్లగా అయ్యేటట్టు చేశారు. దాంతో అది మెల్లగా పాక్కుంటూ బయటకి వచ్చింది. దాన్ని పట్టుకుని తిరిగి ప్రదర్శన ప్రాంతంలో ఉంచారు. ఈ గందరగోళం వల్ల మర్నాటి నుంచీ దాన్ని చూడ్డానికి జనం విరగబడ్డారు. వార్త ప్రపంచమంతా తెలిసిపోయింది. అలా అది సెలబ్రిటీ అయిపోయింది.

దాని పేరు ప్రఖ్యాతులు గమనించిన జూ అధికారులు దానికి పేరు పెట్టాలంటూ ఆన్‌లైన్లో పోటీ పెట్టారు. ఏకంగా వేలాది మంది పాల్గొని మొత్తం 39,000 పేర్లు పంపారు. వాటిలో బాగున్న పేర్ల జాబితాను ఓటింగ్‌కి పెట్టారు. 59,000 మంది ఓట్లు వేశారు. చివరకి ఎక్కువ ఓట్లు వచ్చిన పేరు పెట్టారు. అదేంటో తెలుసా? మియా (MIA). అంటే 'మిస్సింగ్ ఇన్ యాక్షన్'కి సంక్షిప్త రూపమన్నమాట.

✪ ఆరడుగుల పొడవు పెరిగే ఈజిప్షియన్ కోబ్రా కాటేస్తే 15 నిముషాల్లో మనిషి చనిపోతాడు!



హాయ్! బుజ్జీ!!

ఏమిటీవి?

పదాల అమరికని బట్టి మనం తరుచూ వాడే పదబంధాల్ని కనుక్కోగలరా?

1
బా టు

2
నామా
నామా నామా
నామా నామా

అంకెల్ని తిరగేస్తే అక్షరాలు

కాలిక్యులేటర్‌లో కింది అంకెల్ని కొట్టండి. ఆపై దాన్ని తిరగేసి చూసి ఏ పదాలు వచ్చాయో చూడండి?

ఎ. 3573 బి. 7716
సి. 38076 డి. 06

ఈ హీరో ఎవరు?



సరదా కవిత

వేసాను జీన్స్
చేసాను డాన్స్
ఇచ్చారు నాకో ఛాన్స్
వెళ్లాను ఫ్రాన్స్
అక్కడ ఎందరో అయ్యారు
నాకు ఫాన్స్

- పి. అంకిత, హైద్రాబాద్

టంగ్ ట్విస్టర్స్

గబగబా అనండి చూద్దాం!

I Saw Susie Sitting in a shoe shine shop.

Where she sits she shines, and where she shines she sits.

దేశంలో...!

అతి పొడవైన ఆనకట్ట ఒరిస్సాలోని మహానదిపై ఉన్న హీరాకుండ్ డ్యాం. దీని పొడవు 24.4 కిలోమీటర్లు.

నవ్వుల జల్లులు!

టీచర్: ఏరా! హోటల్ స్పెల్లింగ్ రాయమంటే Hoel మాత్రమే రాశావు. T ఏమయిందిరా?

వెంగళప్ప: తాగేశాను సార్.

- **ఎస్. సాహితి,** కల్యాణపుర్లి

భార్య: ఏమండీ! నేను చచ్చిపోతే మీరేం చేస్తారు?

భర్త: చచ్చిపోతాను

భార్య: నేనంటే అంత ఇష్టమా?

భర్త: ఒక్కోసారి ఎక్కువ సంతోషాన్ని తట్టుకోలేం కదా!

- **ఎస్. కార్తీక్,** కాటారం

ఎవరు నేను?

నేను ఆంగ్ల భాషలో ఒక రంగును. 1,3,4 అక్షరాలు కలిపితే 'ధనుస్సు' అని, 2,3,4 అక్షరాలు కలిపితే 'వరుస' అని 3,4,5 అక్షరాలు కలిపితే 'సొంతం' అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- **ఎస్. నిషిత,** బెంగుళూరు

మండుటెండలో... చల్లచల్లగా!

ప్రతీ సంవత్సరం మా ఇంటికి కొద్ది దూరంలో ఒక చలివేంద్రం పెట్టేవారు. కానీ ఈసారి ఎందుకో ఏర్పాటుచేయలేదు. అప్పుడు నాకో ఆలోచన వచ్చింది. నేను రెండు పెద్ద కుండలు కొని తెచ్చాను. మా ఇంటి ముందున్న వేప చెట్టుకింద వాటిని పెట్టి నీళ్లు నింపుతున్నాను. ఎండన పోయే బాటసారులు ఆ నీళ్లను తాగుతుంటే నాకు సంతోషం కలుగుతోంది. నేను చేసిన ఈ మంచి పనికి మా అమ్మానాన్నతో పాటు కాలనీవాళ్లు కూడా నన్ను మెచ్చుకున్నారు.

బి. నాగసాయి, 9వ తరగతి, నెల్లూరు

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082;
hai@eenadu.net

బొమ్మల్లో సామెత!

బొమ్మలతో ముడిపడి ఉన్న తెలుగు సామెతల్ని కనుక్కోండి

1



2

వాహనాలలో రాష్ట్రం

దేవతల వాహనాల పేర్లను ఆంగ్లంలో రాసి, ఆకుపచ్చ రంగు గళ్లలోని అక్షరాలను కలిపి చదివితే ఒక రాష్ట్రం పేరు వస్తుంది.

1. సరస్వతీ దేవి
2. విష్ణుమూర్తి
3. కల్కి
4. వినాయకుడు
5. యమధర్మరాజు
6. కుమారస్వామి
7. పార్వతీదేవి
8. అగ్నిదేవుడు
9. మన్మథుడు
10. ఈశ్వరుడు

- **పి. కృష్ణ సూర్యకుమార్,** గుంటూరు

జవాబులు: వాహనాలలో రాష్ట్రం: 1. ఉత్తర్ ప్రదేశ్ 2. కేరళ 3. కర్ణాటక 4. తమిళనాడు 5. మహారాష్ట్ర 6. తెలంగాణ 7. అస్సాం 8. గోవా 9. పంజాబ్ 10. బీహార్ **మరుగు తీరు:** Brown **కిటికీలోంచి చూస్తారు:** రెండూ కూడా 18+19=37. **చెప్పుకోండి చూద్దాం:** 18 plus 19 is 36. 18 plus 19 are 36. రెండింటిలో మొదటిది సరైనది. **చిలిపి ప్రశ్న:** ఎవరూ తీసుకోలేని రెస్ట్? ఎలా? **పదసంపద:** Lay out = రూపు రేఖ, జ్వలనము = మంట, అగ్ని **పొడుపు కథలు:** 1. తెల్లని బంతి, చల్లని బంతి, ఎవరూ ఆడలేని అందాల బంతి? 2. ఎక్కడికెళ్లినా వెంటపడేది? **మెదడుకు మేత:** ELSE ౫. GILL ౬. GLOBE ౭. GO

మెదడుకు మేత!

మీ ద్రవ్యరాశి భూమి మీద ఎక్కువగా ఉంటుందా లేక చంద్రుడి మీద ఎక్కువగా ఉంటుందా?

పొడుపు కథలు!

1. తెల్లని బంతి, చల్లని బంతి, ఎవరూ ఆడలేని అందాల బంతి?
2. ఎక్కడికెళ్లినా వెంటపడేది?

చెప్పుకోండి చూద్దాం!

18 plus 19 is 36.
18 plus 19 are 36.
పైరెండింటిలో ఏది సరైనది?

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Lay out = రూపు రేఖ
- జ్వలనము = మంట, అగ్ని

చిలిపి ప్రశ్న

ఎవరూ తీసుకోలేని రెస్ట్?

- పి. దిలీప్‌కుమార్, బచ్చువానిపేట

టీ పాత్రపై కన్నమేల?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: టీ పోసే పాత్ర మూతిపై ఒక సన్నని రంధ్రం ఉంటుంది, ఎందుకని?

-పి. కృష్ణమోహన్, 10వ తరగతి, గుంతకల్లు

జవాబు: టీ పోసే పాత్రను టీపాట్ అంటారు. ఇందులో టీపొడిని వేసి దానిపై మరిగే నీటిని పోసి మూత పెడతారు. దీనిపై సన్నని రంధ్రం లేదనుకుందాం. లోపల పోసిన వేడి నీటి నుంచి వెలువడే నీటి ఆవిరి క్రమేణా చల్లారి ద్రవీభవించడంతో పాత్రలో కొంత శూన్య ప్రదేశం ఏర్పడుతుంది. దాంతో పాత్ర వెలుపల ఉన్న వాతావరణ పీడనం మూతపై వత్తిడి ఏర్పరచి కిందికి నొక్కిపెడుతుంది. అప్పుడు మూతను తీయడం కష్టమవుతుంది. అంతే కాకుండా దాన్ని వంచినప్పుడు అందులోని తేనీరు కప్పులోకి పడదు. అదే మూతపై సన్నని రంధ్రం ఉండడం వల్ల దాని ద్వారా పాత్ర వెలుపలి గాలి లోపలికి ప్రవేశించగలుగుతుంది. దాంతో లోపల శూన్య ప్రదేశం భర్తీ అయి పాత్ర వెలుపలి, లోపలి పీడనాల వ్యత్యాసం తగ్గిపోతుంది. మూత తెరవడం, పాత్ర నుంచి కప్పులోకి తేనీరు పోయడం సులువు అవుతుంది. ఏదైనా డబ్బా మూత గట్టిగా బిగుసుకుపోయినప్పుడు మూతపై సన్నని రంధ్రం చేయడానికి కూడా ఇదే కారణం.

-ప్రా॥ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

వయసు పెరగడం కాదు కావలసింది. వివేకం పెరగాలి.

- సర్వేపల్లి రాధాకృష్ణన్

క్విజ్

ముచ్చటగా మూడు!

1. జాతీయ బాలికా దినోత్సవం ఎప్పుడు?
2. ఒలింపిక్స్ క్రీడల్లో అత్యధిక పతకాలు సాధించిన క్రీడాకారుడెవరు?
3. జవహర్‌లాల్ నెహ్రూ సమాధి పేరేంటి?

గాలి ఊదిన బుడగలు కనిపిస్తే మీరంతా ఆడుకుంటారు. కానీ నేను మాత్రం కసుక్కున కొరికేసి పగలగొట్టేస్తా. 'ఇందులో ఏముంది గొప్ప?' అనుకోకండి. ఈ విద్యతోనే నేను గిన్నిస్ రికార్డు సాధించా మరి! ఎలాగంటే నేను కేవలం 44.49 సెకన్లలో 100 బుడగల్ని ఢామ్ఢామ్మని పేల్చేశా తెలుసా? నా పేరు చెప్పనేలేదు కదూ! అనాస్టాషియా. ఉండేది అమెరికాలో. డోరీ అనే ఆమె నన్ను పెంచుకుంటుంది. నేను మొదటిసారి 2005లో 100 బెలూన్లని 53.7 సెకన్లలో పగలగొట్టి తొలి రికార్డు సాధించా. ఆపై అంత కన్నా తక్కువ సమయంలో చేసి నా రికార్డు నేనే బద్దలు కొట్టుకున్నా. అన్నట్టు... నేను యాక్టింగ్, మోడలింగ్ కూడా చేస్తాను తెలుసా?

టైటానిక్ ఓడ... వందేళ్ల క్రితం మునిగిపోయింది... ఇప్పుడు బయటకొచ్చింది... అదెలా సాధ్యం?

టైటానిక్ చూసొద్దాం!

టైటానిక్ తెలుసుగా? ఆ అందమైన ఓడని నిజంగానే చూడాలని ఉందా? అయితే లండన్ బయల్దేరండి. అక్కడ 'టైటానిక్ ఎగ్జిబిషన్' జరుగుతోంది. సుమారు వందేళ్ల క్రితం మునిగిపోయి చరిత్రలో విషాద సంఘటనగా మిగిలిపోయిన ఆ ఓడ నమూనాను, అందులోని అనేక వస్తువులను ఇందులో చూడవచ్చు. సముద్రం అడుగున ఉన్న దానిలోంచి వెలికి తీసిన భాగాలు, అలంకరణ సామగ్రిని ఒక చోటకి చేర్చారు. అందులోని రకరకాల గదులు, డెక్‌లు, సొక ర్యాలు ఎలా ఉండేవో వాటన్నింటినీ రూపొందించారు.

టైటానిక్ ఓడ 1912 ఏప్రిల్ 10న 2,223 మందితో ఇంగ్లాండ్‌లోని సౌత్ ఆంప్టన్ నుంచి న్యూయార్క్ బయలు దేరింది. అట్లాంటిక్ సముద్రంలో అయిదు రోజుల ప్రయాణం తర్వాత ఐస్‌బర్గ్‌కు ఢీకొట్టి మునిగిపోయింది. ఈ ప్రమాదంలో 1517 మంది చనిపోయారు. అప్పట్లో మునిగి పోయిన దీన్ని 1985లో సముద్ర ఉపరితలానికి నాలుగుకిలోమీటర్ల లోతులో కనుగొన్నారు. కొన్నేళ్లకు ఆర్.ఎం.ఎస్. టైటానిక్ ఇంక్ కంపెనీ టైటానిక్ నుంచి వస్తువులు వెలికి తీసేందుకు హక్కులు పొందింది. దాదాపు 6000కి పైగా వస్తువులను బయటకు తెచ్చింది.

మీకు తెలుసా?

- టైటానిక్ ప్రపంచంలో పెద్దదైన ఎ-380 అనే విమానాలు మూడింటి పొడవు కలిసినంత ఉంటుంది.
- దీని నిర్మాణానికి 3000 మంది కార్మికులు రెండేళ్ల పాటు శ్రమించారు.
- తయారీలో 30 లక్షల రివిట్లు వాడారు.
- టైటానిక్ ఓడ నిర్మాణం కన్నా దాని మీద తీసిన హాలీవుడ్ సినిమాకే ఎక్కువ ఖర్చయింది.

పదసంపద!



రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Layer = పొర
- మౌళి = కిరీటము, సిగ



తాగలేని నీరు?

- జాన్ ఎబినెజర్, మెట్‌పల్లి

అంకెల్ని తిరగేస్తే అక్షరాలు



కాలిక్యులేటర్‌లో అంకెలను తిరగేసి బోలెడు ఆంగ్ల పదాల్ని సృష్టించవచ్చు. అలాంటివి ఇవిగో!

ఎ. 5306 బి. 376606 సి. 5376606 డి.376006

స్లోత్ ఒకసారి ఆహారం తింటే అది ఆరు రోజులకు జీర్ణమవుతుంది.



చెప్పుకోండి చూద్దాం

ఒక కోడిపుంజు ఎరుపు రంగు గుడ్డును, తెల్లరంగు గుడ్డును పెట్టింది. దాని పిల్లలు ఏ రంగులో ఉంటాయి?

మమామిమీ జంతువులు

'మ' గుణింతంలోని అక్షరాలతో వచ్చే జంతువుల పేర్లను రాయండి

1. కోతి	మ		6. జింక	మె	
2. పిల్లి	మా		7. మేక	మే	
3. శలభం	మి		8. గోరింక	మై	
4. చేప	మీ		9. కప్ప	మం	
5. ఎలుక	మూ				

– ఐ. తేజశ్రీ, కౌండిన్య, త్రిపురాంతకం

సాక్సులతో సరదా!

మెదడుకి మేత!

మీ దగ్గర ఒక పెట్టె వుంది. దాంట్లో పది జతల తెల్ల సాక్సులు, పది జతల నల్ల సాక్సులు వున్నాయి. మీరు కళ్ళు మూసుకుని పెట్టెలో చెయ్యి పెట్టి ఒకసారి ఒక సాక్సు మాత్రమే తీయాలని షరతు పెట్టామనుకోండి, ఒకే రంగు గల రెండు సాక్సులు తీయాలంటే ఎన్ని సార్లు ప్రయత్నించాలి?

టికెట్లు వాళ్లకు... చీవాట్లు నాకు

ఒకసారి ఏమయిందంటే..

వేసవి సెలవులు రాగానే మా అమ్మానాన్నలతో కలిసి ఊటీ వెళ్లాను. అక్కడి సరస్సులో బోటింగ్ ఉంది. 'మనమూ బోటెక్కుదాం నాన్నా' అంటే తీసుకెళ్లారు. నాన్న వెళ్లి టికెట్లు తీసుకొచ్చాక, అక్కడి వాళ్లు మాకు స్విమ్ సూట్ తొడిగారు. అది వేసుకోగానే నాకు చాలా భయమేసింది. వెంటనే బోటింగ్ వెళ్లొద్దని ఏడ్చాను. వాళ్లు టికెట్లు కూడా వాపసు తీసుకోలేదు. మా టికెట్లు వృథా చేయడ మెందుకని ఇంకొకరికి ఉచితంగా ఇచ్చేశాము. తర్వాత అమ్మానాన్నా డబ్బులు వృథా చేయించానని నాకు చీవాట్లు పెట్టారు.

- జాయిసీ, 2వ తరగతి, సిల్వర్ ఓక్ స్కూల్, బాచ్‌పల్లి

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

నవ్వుల జల్లులు!

కొడుకు: నాన్నా! ICICI అంటే ఏంటీ?

వెంగళప్ప: ఓస్! అది కూడా తెలీదంట్రా? నేను చూశా... నేను చూశా... నేను... అని అర్థం...!

తల్లి: ఇవాళ బడిలో ఏం నేర్చుకున్నావ్?

కొడుకు: రాయడం నేర్పించారు

తల్లి: రాసింది చదువు

కొడుకు: ఏమో! ఇంకా చదవడం నేర్పలేదు...!

- కె. రాజీవ్‌కుమార్, కోవెలకుంట్ల

సోము: నీ చెప్పుల జత ఒకటి ఎర్ర రంగులో, మరోటి పచ్చ రంగులో భలే వింతగా ఉందేంటి?

పప్పూ: అచ్చం ఇలాంటి వింత జతే మా ఇంట్లో మరోటి ఉంది...!

- కె. శ్రవణ్, మెట్‌పల్లి

కవలలేవీ?



- శ్రీనివాస్

పొడుపు కథలు

1. నాగస్వరానికి లొంగని త్రాచు, నిప్పంటించగానే తాడెత్తులేస్తుంది?
2. తీసే కొద్దీ పెరిగేది?



నేనెవరు?

నేను అయిదు అక్షరాల ఆంగ్ల దేశాన్ని. నాలో చివరి నాలుగు అక్షరాలకు నొప్పి అని, 2,4,5 అక్షరాలకు గుండుసూది అని, 1,4,5 అక్షరాలు కలిపితే పాపం అని, 2,3,5 అక్షరాలు కలిపితే పెనము అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- టి. రామకృష్ణ, పొందూరు

బొమ్మలో బొమ్మ!

జవాబులు: **చిక్కుముడి కథలు:** ముందుగా రెండువైపుల దారాన్ని ఒక్కసారి తిప్పండి. తరువాత ఒక ఉచ్చులోంచి మరొక ఉచ్చు గుండా దారాన్ని తీయండి. **మూడు ప్రశ్నలు:** 1. జనవరి 24 2. ఫైజాన్ ఖాన్(ఆస్ట్రేలియా) 3. శాంతి వనం **ఇంకెన్ని అర్థాలు:** ఎ. GOES బి. GOGGLE సి. GOGGLES డి. GOOGLE **పొడుపు కథలు:** కిటికీలోంచి కుక్క రెండు కాళ్లు **నేనెవరు:** Spain **పదసంపద:** 1. పుస్తకం 2. మాస్టారు 3. బడుగు 4. ఫిరంగి 5. మూతి 6. మూకం 7. మేకం 8. మైదా 9. మంచం **తప్పులు:** ఇంజక్షన్ **చాలా పెద్ద కథలు:** 1. పిచ్చుకలే 2. గొయ్య **కవలలేవీ:** a,c

హాయ్! బుజ్జీ!!

మూఢనమ్మకాలకు మూలం భయమే. భయాన్ని అధిగమించడం జ్ఞాన సముపార్జనకు తొలిమెట్టు.
- రస్సెల్

108కి ఫోన్ చేశా!

నేను చేసిన మంచిపని

ఓసారి నేనూ మా నాన్నా బైక్‌పై ఊరెళ్లి వస్తున్నాము. ఇంతలో మా ఎదరుగా ఒకతను స్కూటర్‌పై వస్తున్నాడు. ఆయన ప్రమాదవశాత్తూ బండి అదుపుతప్పి కిందపడిపోయాడు. అతని తల ఒక రాయికి గుద్దుకుంది. దాంతో రక్తం కారసాగింది. వెంటనే మేము బండి ఆపి అతని దగ్గరికెళ్లాము. నాన్న చేతిరుమాలును అతనికి తలకు కట్టేలోపే నేను సెల్ తీసి 108 కాల్ చేశాను. కొద్దిసేపట్లోనే అంబులెన్స్ వచ్చి అతన్ని తీసుకెళ్లింది. తర్వాత ఆసుపత్రిలో కనుక్కుంటే అతను కోలుకున్నాడని తెలిసింది.

- **కె. జాషువా,** 8వ తరగతి, మరికవలస

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం.
మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

ఎవరీ హీరోయిన్?

అర్థాలే వేరులే!

అటూ ఇటూ ఉన్న ఆంగ్ల పదాల అర్థాన్నిచ్చే ఒకే తెలుగు పదం గడుల్లో రాయండి.

1. Finger [ ][ ] Thousands
2. Shop [ ][ ] Beat
3. Six [ ][ ] Dry
4. Tamarind [ ][ ] Sorrow
5. Loan [ ][ ][ ] Instead
6. Food [ ][ ] Add
7. Leader [ ][ ] Loom
8. Leg [ ][ ] Burn

- **గుడిపూడి రాధికారాణి,** మచిలీపట్నం

కనిపెట్టండి?

మూడింటిలో వేరుగా ఉన్న ఒక్కటి ఏది?

బుల్లి కోతులం... భలే చోరులం!

జామపళ్లనో, కొబ్బరి చిప్పల్నో... పట్టుకెళ్లిపోయే కోతులు తెలుసు! సెల్‌ఫోన్లు, చలువ కళ్లజోళ్లు... దొంగిలించే చోర మర్కటాల గురించి విన్నారా!

ఓ పిల్లాడు స్టైల్‌గా నల్ల కళ్లద్దాలు పెట్టుకుని ఓ జంతు ప్రదర్శనశాలకి వెళ్లాడు. అక్కడ అటూ ఇటూ తిరుగుతుండగా ఉన్నట్టుండి ఎవరో అతడి కళ్లద్దాలను లాగేశారు. చూస్తే... ఓ బుల్లి కోతి! చెట్టు కొమ్మ మీంచి ఒంటి చేత్తో వేలాడుతూ మరో చేత్తో కళ్లజోడు లాగేసిన అది చకచకా చిటారు కొమ్మకి చేరిపోయింది. ఇలా జరిగింది అతడొక్కడికే కాదు. ఇలా చేసింది కూడా ఆ కోతి ఒకటే కాదు. అక్కడ దొంగ కోతుల మురాయే ఉంది. అందుకే అక్కడి జూలోని కొన్ని చెట్ల కొమ్మలపై కళ్లజోళ్లు వేలాడుతూ కనిపిస్తాయి.

ఈ చోర మర్కటాల చేతి వాటం ఎక్కడో తెలుసా? లండన్ జూలో. ఇంతకీ వీటితో అవేం చేస్తాయబ్బా! కళ్లజోళ్ల అద్దాలపై కనిపించే ప్రతిబింబాలంటే వాటికెంతో ఇష్టం. నున్నగా ఉండే అద్దాల ఉపరితలం బాగా నచ్చేసింది. ఆ జూలో బొలీవియన్ స్క్విరల్ జాతికి చెందిన బుల్లి కోతులు స్వేచ్ఛగా చెట్లపై తిరుగుతూ ఉంటాయి. అందుకే ఏ కొమ్మ మీంచో అదాటున దూకి గబుక్కున కళ్లజోడు పీకేసి చెట్టెక్కేస్తున్నాయి. జూ అధికారులకి తలనెప్పిగా మారాయి.

వాటి చేత ఈ అలవాటు మాన్పించడానికి జూ అధికారులు చేయని ప్రయత్నం లేదు. కొన్ని బొమ్మ కళ్లజోళ్లకి చేదుగా ఉండే యాపిల్ రసాన్ని పూతపూసి సందర్శకులకు ఇచ్చి నెత్తి మీద పెట్టుకోమంటున్నారు. ఈ కోతుల్లో కొన్నింటికైతే కొన్నాళ్లు సెల్‌ఫోన్ల రింగ్‌టోన్లు నచ్చాయిట. దాంతో అవి వాటిని లాక్కునేవి. నానా తంటాలు పడి వాటి చేత ఆ అలవాటు మానిపిస్తే ఇప్పుడు ఇలా చేస్తున్నాయి.

పొడుపు కథలు

1. చలన శక్తి గలదు జీవి కాదు, ఎగురుచు ఉండు పక్షి కాదు?
2. ఎన్ని కన్నులున్నా... రెండు కళ్లతో చూచేది?

ఎవరు నేను?

నేను అయిదక్షరాల ఆంగ్లపదాన్ని. ఎప్పుడూ గోడ మీద ఉంటాను. నాలో 2,3,4,5 అక్షరాలు కలిపితే తాళంకప్ప అని, 1,3,4,5 కలిపితే కోడి పుంజు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- **టి. లాలస,** శ్రీకాకుళం

ప్రపంచంలో...!

భూమ్మీద అత్యధిక ఉష్ణోగ్రత అల్ అజీజియా నగరంలో నమోదైంది. లిబియాలో ఉన్న ఈ నగరంలో 1922లో 57.8 సెంటీగ్రేడుల ఉష్ణోగ్రత వచ్చింది.



నవ్వుల జల్లులు!

టీచర్: నీళ్లలో రాయి మునుగుతుంది. కప్ప తేలుతుంది ఎందుకు?

రాజు: కప్పకి ఈత వచ్చు రాయికి రాదు కదా అందుకు

- **కె. పవన్,** ఉప్పరపల్లి

టీచర్: రవీ! ఎదుటివాళ్లకు ఆసక్తి లేకున్నా మాట్లాడేవాళ్లను ఏమనాలి?

రవి: టీచర్...!

- **బి. శ్రావ్య,** వంగపల్లి

అవి ఏవో?

ఇక్కడ ఇచ్చిన ఇంగ్లీషు పదాల్లో స్పెల్లింగ్ సరిగా ఉన్నవేమిటో గుర్తు పట్టగలరా? సందేహం వస్తే డిక్షనరీ చూడండి.

1. (a) allotted (b) alotted (c) alloted.
2. (a) alright (b) allright (c) all right.
3. (a) occurance (b) occrrance (c) occurrence.
4. (a) chagrined (b) chagrinned.
5. (a) inoculate (b) innoculate (c) inocculate.

జవాబులు: అర్థాలే వేరులే: 1. వేలు 2. కొట్టు 3. ఆరు 4. చింత 5. అప్పు 6. అన్నం 7. నాయకుడు 8. కాలు. **అవి ఏవో:** Clock తెలివైన పిల్లాడు ఎవరు: Tom ఎవరిది ఎక్కువ: ల.HE ఎవరు నేను: 1. ఎ.HELL 2. బి.HELLO 3. సి.HEEL **కనిపెట్టండి:** 1. ఎ 2. బి 3. సి 4. ఎ 5. బి. **ఎవరీ హీరోయిన్:** శ్రీలీల



ఫ్లీలు 30వేల సార్లు ఆగకుండా గెంతగలవు.

అంకెల్ని తిరగేస్తే అక్షరాలు

కాలిక్యులేటర్‌లో కింది అంకెల్ని కొట్టండి. ఆపై దాన్ని తిరగేసి చూసి ఏ పదాలు వచ్చాయో చూడండి?

ఎ.34 బి. 7734
సి. 07734 డి. 7334

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Lead = నాయకత్వం
- మోహరం = వ్యూహము

చిలిపి ప్రశ్న

ప్రజలు ఉండని మండలం?

-ఎస్. రాంనర్సయ్య, సిర్సనగండ్ల

చెప్పుకోండి చూద్దాం!

అదొక ఇంగ్లీషు పదం. ముందు నుంచి చదివితే చాలా బరువుగా ఉంటుంది. వెనుక నుంచి చదివితే మాత్రం ఏమీ ఉండదు. ఇంతకీ ఏమిటది?

టంగ్ ట్విస్టర్స్

* How can a clam cram in a clean cream can?
* Six Sick hicks nick six slick bricks with picks and sticks.
* I scream, you scream, we all scream for icecream!

సినిమాల్లో చక్రాల సంగతేంటి?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సినిమాల్లో బండి వేగంగా వెళ్లేప్పుడు చక్రాలు వెనక్కు తిరుగుతున్నట్లు కనిపిస్తాయి, ఎందుకు?

-**మణి,** వివేకానంద పబ్లిక్ స్కూలు, ఐలేశ్వరం

జవాబు: సినిమాల్లో జట్కాబళ్లు, ఎడ్లబళ్లు, కార్ల చక్రాలు వెనక్కి తిరుగుతున్నట్టు కనిపించడం దృష్టి భ్రమ (optical illusion)కి ఒక ఉదాహరణ. సినిమాల్లో దృశ్యాలన్నీ ఫిలిం రీలులో విడివిడి బొమ్మలుగా ఉంటాయనేది తెలిసిందే. వీటినే ఫ్రేములు అంటారు. ఒక సెకనులో 16 ఫ్రేముల కన్నా ఎక్కువగా తెరపై దృశ్యాలు పడేంత వేగంగా ఫిలింరీలు తిరిగేప్పుడు అవి ఒకదాని వెంట ఒకటిగా మారడాన్ని మనం గుర్తించలేము. ఎందుకంటే ఇది మన కంటికి ఉన్న పరిమితి. అందువల్లనే తెరపై పడే విడివిడి ఫ్రేములు కలిసిపోయి కళ్ల ముందు ఒకే దృశ్యంగా కనిపిస్తాయి. ఇప్పుడు సినిమాలో పరిగెడుతున్న జట్కాబండిని తీసారనుకుందాం. దాన్ని చిత్రీకరించే సమయంలో జట్కాబండి చక్రం తిరిగే వేగం కన్నా, ఆ దృశ్యాలున్న ఫిలిం రీలు వేగంగా తిరుగుతుంది. అంటే బండి చక్రంలో ఒక భాగం ముందుకు తిరిగేలోపే ఫిలిం రీలులో ఫ్రేము మారిపోతుందన్నమాట. అందువల్ల సినిమాలో మిగతా దృశ్యం సహజంగానే కనిపించినా, బండి చక్రం కేసి చూసినప్పుడు మాత్రం అది వెనక్కి తిరుగుతున్నట్టు అనిపిస్తుంది.

-**ప్రొ॥ఎ. రామచంద్రయ్య,** నిట్, వరంగల్; రాష్ట్రకమిటీ, జనవిజ్ఞానవేదిక

నీళ్లు చిమ్మితే ప్రపంచ రికార్డు!

నీటిని పైకి చిమ్మే ఫాంటెన్లు తెలుసుగా? వాటిలో ప్రపంచ రికార్డు పొందినవేవో తెలుసా?

రాజుగారి ఫాంటెన్!

ఓ రాజుగారు ప్రపంచంలోనే ఎత్తయిన ఫాంటెన్ నిర్మించారు. దాని పేరు కింగ్ ఫాడ్స్ ఫాంటెన్. ఆయన పేరు ఫాద్ కాబట్టి అదే పెట్టారు. సౌదీ అరేబియాలోని జెడ్డా నగరంలో ఉన్న ఇది నీటిని 1024 అడుగుల ఎత్తుకి చిమ్ముతుంది. పైగా గంటకి 375 కిలోమీటర్ల వేగంతో. అంటే ఇంచుమించు ఈఫెల్ టవరంత ఎత్తుకి నీళ్లు చిమ్ముతాయన్న మాట. ఇలా 1985 నుంచి నిరంతరాయంగా నీళ్లు చిమ్ముతూనే ఉంది. మరి ఇంత నీరెక్కడిది? దగ్గర్లో ఉన్న ఎర్ర సముద్రం నుంచి సొరంగాల ద్వారా నీళ్లు వచ్చే ఏర్పాటును చేశారు. ఇది రాత్రి పూట కనువిందు చేసేలా 500 రంగురంగుల బల్బుల్ని ఏర్పాటు చేశారు. దీన్ని నిర్మించడానికి మూడేళ్లు పట్టింది.

సంగీతం కూడా...

ప్రపంచంలోనే ఎత్తయిన భవనంగా పేరు తెచ్చుకున్న బూర్జ్‌ఖలీఫాకి పక్కనే అతి పెద్ద ఫాంటెన్ కూడా ఉంది. విస్తీర్ణ పరంగా ప్రపంచంలోనే పెద్దదిది. సుమారు 900 అడుగుల విస్తీర్ణంలో ఇది నీళ్లను చిమ్ముతూ ఉంటుంది. ఖర్చులో కూడా రికార్డు దీందే. నిర్మాణానికి ఏకంగా 21.8 కోట్ల డాలర్లు ఖర్చయ్యాయని అంచనా. ఇది సుమారు 22,000 గ్యాలన్ల నీటిని 900 అడుగుల ఎత్తుకు చిమ్ముతుంది. పెద్ద కొలనును తయారు చేసి అందులో దీనిని కట్టారు. పైగా ఎగసే నీరు సుమారు 1000 ఆకారాల్లో ఒంపులు తిరుగుతూ రావడం విశేషం. దీని చుట్టూ 6,600 రంగు బల్బుల్ని, 50 ప్రాజెక్టర్లని అమర్చారు. దీనికి మంచి పేరు సూచించేవారికి లక్ష దీనార్ల బహుమతి ప్రకటించారు. ఇంకా ఏ పేరూ ఖరారు కాలేదు. ఈ జల యంత్రాన్ని చూడటానికి ఏటా కోటి మంది దుబాయ్‌కి వస్తారట!

బూర్జ్ ఖలీఫా ఫాంటెయిన్

ఫన్‌డే! ఓపెన్!!

ఎగిరే గద్ద

గద్ద ఎగురుతుందని తెలుసు! మరి గద్ద బొమ్మ కూడా ఎగురుతుందని తెలుసా? ఇదిగో ఈ బొమ్మలో ఉన్న గద్దమ్మ ఎంచక్కా మీరు ఎటు ఎగరమంటే అటే వెళుతుంది. రిమోట్ కంట్రోల్ సాయంతో వంద అడుగుల ఎత్తు వరకు దీనిని ఎగరేయచ్చు. మూడున్నర గంటలు ఛార్జ్ చేస్తే ఎనిమిది నిముషాలు పాటు ఆగకుండా ఎగురుతుంది. తొమ్మిదన్నర అడుగుల పొడవుతో బొమ్మ కూడా పెద్దగానే ఉంటుంది. ధర 500 డాలర్లు.



కొత్త బొమ్మోచ్!

అప్పుల అప్పారావు గొప్ప!

మెదడుకి మేత!

అప్పారావు మూడు వస్తువులు కొనాలి. డబ్బులు సరిపోవు. కాబట్టి స్నేహితుడి షాపులోకి వెళ్ళి, 'టోపీ ఎంత? ' అని అడిగాడు. 'పది రూపాయలు' అన్నాడు స్నేహితుడు. అప్పుడు అప్పారావు సరదాగా 'నా జేబులో ఎంత డబ్బుందో అంత అప్పిస్తే ఆ టోపీ కొంటాను' అన్నాడు. స్నేహితుడు నవ్వుకుని అప్పిచ్చాడు. అప్పారావు టోపీ కొన్నాక, 'ఇప్పుడు నా జేబులో ఎంత డబ్బుందో అంత అప్పిస్తే పెన్ను కొంటాను' చెప్పగలరా?



-శ్రీనివాస్

జ: ఈ టోపీ కొనడానికి 5 రూ. ఖర్చు అయింది. మిగిలిన డబ్బులో 10 రూ. అప్పారావు తన స్నేహితుడికి అప్పిచ్చాడు. ఇప్పుడు అప్పారావు జేబులో 5 రూ. మిగిలాయి. 'టోపీ ఎంత?' అని అడిగితే 10 రూ. అప్పిస్తాడు కాబట్టి టోపీ ఉచితం. పెన్ను కొనడానికి 10 రూ. అప్పిస్తే సరిపోతుంది.

నవ్వుల జల్లులు

డాక్టర్: ఏంటీ నీ జబ్బు?

వెంగళప్ప: మనిషి కనిపించట్లేదు కానీ మాట వినిపిస్తుంది డాక్టర్

డాక్టర్: ఎప్పుడు ఇలా జరుగుతోంది?

వెంగళప్ప: ఫోన్‌లో మాట్లాడుతున్నప్పుడు!

- కె. పవన్, ఉప్పరపల్లి

ముచ్చటగా మూడు!

క్విజ్

1. మై బ్యూటిఫుల్ గేమ్ ఆఫ్ చెస్ ఎవరి ఆత్మకథ?
2. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎప్పుడు స్థాపించారు?
3. ప్రపంచంలో అత్యధికులు మాట్లాడే భాష ఏది?

ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్లపదాన్ని. నాలో 3,5,6,7 అక్షరాలు కలిపితే స్వస్థత అని, 1,5,6,7 అక్షరాలు కలిపితే స్వచ్ఛమైన అని, 1,7,4 అక్షరాలు కలిపితే పెంపుడు అని, 6,2,1,7 అక్షరాలు కలిపితే పండిన అని అర్థం. ఇంతకీ నేనెవరు?

- టి. లాలస, శ్రీకాకుళం

నిజాయితీ పరునికి ఆత్మవేదనకు మించిన అగ్ని పరీక్ష లేదు.



- గాంధీజీ

సినిమా స్ఫురించిందా?



బొమ్మలతో ముడిపడి ఉన్న తెలుగు సినిమాల పేర్లను కనుక్కోండి.

పొడుపు కథ!

పొట్టి అన్నతో పొడుగు తమ్ములు, పొట్టివాడు లేనిదే ఎవరూ పనికి లొంగరు. ఎవరా పొట్టివాడు?

ఏమిటివి?

ఆధారాలకు తగ్గ ఆంగ్ల పదాల్ని కనుక్కోండి.

1. గోరు			IL	6. చుట్ట			IL
2. తోక			IL	7. తప్పిపోవు			IL
3. చెరసాల			IL	8. ఉడకబెట్టు			IL
4. జామీను			IL	9. ముసుగు			IL
5. నేల			IL	10. రైలుబండి			IL

- ఆర్. కనకభాస్కర్రావు, అంగర

అన్నదాతా సుఖీభవ!

కథ

రామాపురంలో నివసించే రామానంద్‌కు ఓ మంచి గుణం ఉంది. ఆకలితో ఉన్న పేదవారి కడుపు నింపనిదే అతడు భోజనం చేసేవాడు కాదు. ఊరి ప్రజలంతా అతడిని గౌరవిస్తూ అన్నదాతగా పిలుస్తుండేవారు.

రామానంద్ పొరుగింటి పాపయ్య ఎంతో అసూయా పరుడు. అతడు తనలో, 'అన్నదాతగా పేరుతెచ్చుకున్న రామానంద్‌ని ఎలాగైనా దెబ్బతీసి బిచ్చగాడిని చేస్తాను' అనుకున్నాడు కసిగా.

ఎందరో బాటసారులు నిత్యం రామాపురం మీదుగా వెళుతుండేవారు. ఓ రోజు పాపయ్య కొందరు పేద బాటసారులను వెంటబెట్టుకుని రామానంద్ ఇంటికి తీసుకొచ్చి, 'మిత్రమా! పాపం వీళ్లు ఆకలిగా ఉన్నారు. వీరిని ఆదరిస్తావా? లేక పంపేస్తావా? ' అన్నాడు.

రామానంద్ నొచ్చుకుంటూ, 'ఎంతమాట! నా ఇంటికి ఆకలితో వచ్చినవారికి అన్నం పెట్టడం నా నియమం' అంటూ భోజన ఏర్పాట్లు చేశాడు. వారంతా తృప్తిగా తిని, 'అన్నదాతా సుఖీభవ' అని దీవించి వెళ్లారు. రామానంద్ పాపయ్యతో 'నాతో మంచి పని చేయించిన నీకు కృతజ్ఞతలు' అన్నాడు.

అప్పటి నుంచి పాపయ్య రోజూ కొందరు బాటసారులను రామానంద్ ఇంటికి తీసుకు రాసాగాడు. కొంత కాలానికి రామానంద్ ఆర్థికంగా దెబ్బతిన్నాడు. అప్పుల బారిన పడి సొంత ఇంటిని కూడా వదులుకోవలసిన రోజు వచ్చింది.

సరిగ్గా అదే రోజున పాపయ్య ఓ ముసలి బాటసారిని తీసుకొచ్చి, 'మిత్రమా! నువ్వు చూస్తే కట్టుబట్టలతో ఇళ్లు వదిలి వెళ్లిపోతున్నావు. మరి ఇతడి ఆకలి ఎలా తీర్చగలవు? ' అన్నాడు వెకిలిగా నవ్వుతూ.

రామానంద్ ఒక అరటి పండును సంచిలోంచి తీసి ఇచ్చి, 'అయ్యా! ఇంతకు మించి ఇవ్వలేకపోతున్నందుకు మన్నించండి' అన్నాడు వినయంగా. చుట్టుపక్కల వారు రామానంద్ పరిస్థితి చూసి కళ్లనీళ్లు పెట్టుకున్నారు.

ఆ ముసలి బాటసారి, 'ఇలా మన్నించమని కోరే అగత్యం నీకిక రాదులే' అన్నాడు. ఆ మాటలకు రామానంద్, పాపయ్య ఆశ్చర్యంగా చూస్తుండగా అతడు తన మారువేషాన్ని తీసివేసి, 'నేను కృష్ణాపురం జమీందారును. రామానంద్ దాతృత్వం గురించి విని స్వయంగా చూడాలని వచ్చాను. నిస్వార్థంగా సేవచేసే ఇలాంటి మంచి మనిషి కోసమే నేను వెతుకుతున్నాను. పిల్లలు లేని నేను నాకు వారసునిగా ఇతడిని దత్తత తీసుకుంటున్నాను' అంటూ ప్రకటించాడు. అక్కడి వారంతా ఆనందంతో చప్పట్లు కొట్టారు. పాపయ్య నోటమాట రాక శిలాప్రతిమలా నిలబడిపోయాడు.

-పుట్టగుంట సురేష్ కుమార్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Leading = అగ్ర, ప్రధాన
- మేషము = గొర్రె

చిలిపి ప్రశ్న

ఏనుగుకి ఎన్ని కొమ్ములుంటాయి?

- బి. రాజేశ్వర్, పాన్కల్

అంకెల్ని తిరగేస్తే అక్షరాలు!

కాలిక్యులేటర్‌లో కింది అంకెల్ని కొట్టండి. ఆపై దాన్ని తిరగేసి చూసి ఏ పదాలు వచ్చాయో చూడండి?

ఎ. 46134
బి. 54614
సి. 7714
డి. 514

మనం ఏడాదికి సుమారు కోటి సార్లు శ్వాసిస్తాము.

చెప్పుకోండి చూద్దాం!

నిత్యం సూర్యుడి ముందే తిరుగుతుంది. దాని నీడ మాత్రం మనకి కనిపించదు. ఏమిటది?

టంగ్ ట్విస్టర్స్

A big black bug bit a big black dog on his big black nose.

హాయ్! బుజ్జీ!

సహనం ఉన్నవారే విజయం సాధిస్తారు.
- మిల్

ముచ్చటగా మూడు! క్విజ్

1. ఇండియన్ క్యాన్సర్ రీసెర్చ్ సెంటర్ ఎక్కడుంది?
2. కలహరి ఎడారి ఏ ఖండంలో ఉంది?
3. ఆముక్తమాల్యద రచయిత ఎవరు?

చదువే ఆ చిన్నారి చూపు!

పదేళ్ల పాప... నాలుగు భాషలు నేర్చుకుంది! అప్పుడే 'ఔరా' అనకండి... ఆమె అంధురాలు! చదువింది బ్రెయిలీ లిపి ద్వారానే!! అందుకనే ఆ పాప... అంతర్జాతీయ గుర్తింపు సాధించింది!!

యూరోపియన్ యూనియన్ తెలుసుగా? 27 దేశాలు సభ్యులుగా ఉండే ఈ యూనియన్ సమావేశాలు బెల్జియంలో జరగనున్నాయి. ఆయా ప్రతినిధులతో పాటు ఓ పదేళ్ల పాప కూడా ప్రత్యేక ఆహ్వానంపై హాజరవుతోంది. ఎందుకో తెలుసా? వివిధ భాషల్లో చేసే ప్రసంగాలను అందరికీ అనువదించి చెప్పడానికి! ఈ అరుదైన గౌరవాన్ని, గుర్తింపును పొందిన పాపే అలెక్సియా.

బ్రిటన్‌కి చెందిన అలెక్సియా గురించి వింటే ఎవరికైనా కళ్లు చెమరుస్తాయి, కానీ ఆమె సాధించినది వింటే మాత్రం ఆ కళ్లే ఆశ్చర్యంతో పెద్దవవుతాయి. పాపం... రెండేళ్ల వయసులోనే ఆ చిన్నారి మెదడులో ట్యూమర్ ఉందని బయటపడింది. తల్లడిల్లిన తల్లిదండ్రులు ఎలాగోలా డబ్బు పోగుచేసుకుని వైద్యం చేయించారు. దాని వల్ల ఆమె బతికినా, కళ్లు రెండూ కనిపించడం మానేశాయి.

చదువు కోసం ఆమెకు బ్రెయిలీ లిపిని అలవాటు చేశారు. ఆపై ఆమే చేతి వేళ్లకొసలే కంటి చూపులయ్యాయి. తడుముకుంటూనే చదువుకుంటూ అలెక్సియా నాలుగు భాషలను నేర్చేసుకుంది. అనర్గళంగా మాట్లాడే నైపుణ్యం సాధించింది. ఇంతకీ ఏ భాషలు? ఇంగ్లిష్, స్పానిష్, ఫ్రెంచ్, జైనా. ప్రస్తుతం జర్మన్, అరబిక్, రష్యన్ భాషలు కూడా నేర్చుకుంటోంది. అమ్మకి ఫ్రెంచ్, స్పానిష్ రావడం, నాన్నకి ఇంగ్లిష్ రావడం వల్ల సహజంగానే ఇంట్లో ఆ భాషలతో ఏర్పడిన పరిచయం, ఆమె పట్టుదలతో బాగా అలవడ్డాయి.

కేంబ్రిడ్జిలో న్యూస్ కమ్యూనిటీ సంస్థ ఈ సంవత్సరం యంగ్ అచీవర్ అవార్డును అందించడంతో ఈమె పేరు బ్రిటన్ మొత్తం మారుమోగింది. యూరోపియన్ యూనియన్ సమావేశ నిర్వాహకులకు అలెక్సియా గురించి తెలిసి ఆమెను ఒక రోజు అనువాదకురాలిగా అవకాశం ఇచ్చారు.

ఏమిటివి?

పదాల అమరికను బట్టి మనం తరుచూ వాడే పదబంధాల్ని కనిపెట్టగలరా?

1. ఆలు
కంద

2. ఏనుగు

నవ్వుల జల్లులు!

డాక్టర్: కుక్క వెంటపడుతుంటే తప్పించుకోకుండా ఏం చేస్తున్నారు?

వెంగళప్ప: హాచ్ కుక్కేమో అనుకున్నా, కరిచాక తెలిసింది పిచ్చి కుక్క అని!

భిక్షగాడు: బాబూ! వంద ధర్మం చెయ్యండి. గుడ్డివాణ్ని

వెంగళప్ప: నీకు కళ్లు లేవని ఎలా నమ్మాలి?

భిక్షగాడు: అక్కడ చెట్టుకింద ముగ్గురు కూర్చుని ప్రసాదం తినడం మీరు చూస్తున్నారా? నాకు కనిపించడం లేదు బాబూ!

వెంగళప్ప: అయ్యోపాపం! ఇదిగో వంద...!



బోయింగ్ 767 విమానంలో 3,100,000 విడి భాగాలు ఉంటాయి.

పాతది దానం చేశా!

నేను చేసిన మంచిపని

నేను గతేడాది కొత్త సైకిల్ కొన్నాను. అప్పటికే నాకో పాత సైకిల్ ఉండేది. దాన్ని ఎవరికి అమ్మాలో తెలియలేదు. అప్పుడు నాకో ఆలోచన వచ్చింది. ఎవరైనా పేద విద్యార్థికి దానం చేయాలనిపించి, నాన్నకు చెప్పా. మా ఇంటికి కొద్ది దూరంలో ఒకతను రిక్షా తొక్కుతాడు. వాళ్లు చాలా పేద వాళ్లు. వాళ్లబ్బాయి రోజూ నడుచుకుంటూ బడికెళతాడు. నా పాత సైకిల్‌ని నాన్న అతనికి ఇవ్వమన్నాడు. నేను తీసుకెళ్లి ఇవ్వగానే ఆ బాబు ఎంతో సంతోషించాడు.

- బి. అభినవ్, 7వ తరగతి, హైదరాబాద్

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

పొడుపు కథలు

1. నిగనిగలాడే నిర్మల వస్తువు, ఘుమఘుమలాడే గుమ్మని వస్తువు, భుగభుగ మండే పరిమళ వస్తువు, నీటికి నానదు, గాలికి కరుగు, నిప్పుకు మండు?
2. నడిచిపోయే తెల్లరాతికి నాలుగు స్తంభాలు?

కాసేపు సరదాగా...!

అంకెల్ని తిరగేస్తే అక్షరాలు!

కాలిక్యులేటర్‌లో కింది అంకెల్ని కొట్టండి. ఆపై దాన్ని తిరగేసి చూసి ఏ పదాలు వచ్చాయో చూడండి?

ఎ. 00761
బి. 771
సి. 51
డి. 637

ఈ కన్ను దేనిదో?

టంగ్ ట్విస్టర్స్

* Singing sammy sung songs on sinking sand
* If you notice this notice, you will notice that this notice is not worth noticing.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Lease = కౌలు, బాడుగ
- మారుతము = గాలి

చిలిపి ప్రశ్న

నెలలు ఉండని సంవత్సరం?

- జె. శ్రీనివాస్, మిర్యాలగూడ

అంకెల పిరమిడ్

ఇక్కడ పిరమిడ్ ఆకారంలో ఉన్న గడులను చూశారు కదా. ఖాళీ గడుల్లో సరిపోయే సంఖ్యలను నింపాలి. పైన ఉండే ప్రతి సంఖ్య దాని కింద ఉండే రెండు అంకెల మొత్తానికి సమానమవుతుంది.

	208			
		101		
		60		13
17				2



కథ

పెళ్లి పెడాకులూ!

ముళ్లడొంకలో పుట్టి పెరిగిన కుందేలు బాబు మొదటి సారిగా కాలు బయట పెట్టాడు. 'కొంత దూరం నడిచి వెళ్లి, తిరిగొచ్చేస్తానమ్మా!' అన్నాడు గోముగా. 'భద్రం నాయనా! దూరంగా వెళ్లకు' అంది కుందేలమ్మ.

సరిగ్గా అదే క్షణంలో గుండ్లగుట్టలో ఉంటున్న తోడేలు పాప కూడా తొలిసారిగా గడప దాటి బయటికి వచ్చింది. 'ఆహా లోకం ఎంత చిత్రంగా ఉంది!' అని ఆశ్చర్యపోతూ ముందుకు నడిచింది. కనుమ దారిలో ఒకరికొకరు ఎదరురుపడి, ఇద్దరూ టక్కున ఆగిపోయారు. ఒకరినొకరు కన్నార్పకుండా చూసుకున్నారు. 'చందమామను మించిన అందగాడు!' అనుకుంది తోడేలుపాప. 'చక్కదనాల చుక్క!' అనుకున్నాడు కుందేలు బాబు. ఇద్దరూ మనసు విప్పి మాట్లాడుకున్నారు. 'ఈ క్షణం నుంచీ మనమిద్దరం ఆలు మగలం. ఆకాశమే ఇందుకు సాక్షి!' అని ప్రమాణాలు చేసుకున్నారు.

తోడేలు పాప వెంటనే తన మగణ్ని తన ఇంటికి తీసుకుపోయింది. తోడేలమ్మ తోడేలయ్య సంతోషించారు. అల్లుడికి విందు ఏర్పాటు చేశారు. కుళ్లిన పచ్చి మాంసం వడ్డించారు. అల్లుడికి డోకు వచ్చింది. 'ఇలాంటివి తినలేను. అలవాటు లేదు' అంటూ ముక్కు మూసుకున్నాడు. 'అలవాటు చేసుకోవాలి అల్లుడుగారూ!' అన్నారు అత్తమామలు అనునయంగా.

వరుడితో కలిసి మెట్టినింటికి వెళ్లొస్తానంది పెళ్లికూతురు. 'వెళ్లిరండి పొద్దు పొడవగానే తిరిగి వచ్చేయండి అల్లుడు గారూ! మా అండా దండా ఇక నువ్వేకదా!' అన్నారు తోడేలయ్య, తోడేలమ్మ.

మొగుడితో మెట్టినిల్లు చేరింది తోడేలు పాప. 'ఎవర్రా ఇది?' అంటూ జడుసుకున్నారు కుందేలయ్య, కుందేలమ్మ. 'మీ కోడలేనమ్మా' అన్నాడు కొడుకు.



తాను ఇంట్లో కాలు పెట్టగానే అత్తమామలు మర్యాదపూర్వకంగా లేచి నిలబడలేదని కొత్త కోడలు కోపగించుకుంది. 'ఆకలిగా ఉంది. ఏం తినాలి?' అని అరిచింది. దుంపలూ, కాయలూ తెచ్చి ముందర పెట్టింది కుందేలమ్మ. వాటిని వాసన చూసి, కాలితో తన్నేసింది తోడేలు పాప.

'ఈ గడ్డీగాదం నాకెందుకు? పచ్చి నెత్తురు, మాంసం తప్ప నేనేమీ ముట్టుకోను తెలుసా?' అంటూ గుర్రుమని కోరలు బయటపెట్టింది కోడలు. అత్తమామలు హడలిపోయారు. చెంగు చెంగున ముళ్ల పొదల్లోకి దూకి మాయమైపోయారు. కుందేలు బాబు కూడా అయిపు లేదు.

'ఛీఛీ! ఈ దిక్కుమాలిన కాపురం నాకొద్దు. మీకూ, మీ సంబంధానికీ రాంరాం!' అంటూ తోడేలు పాప విడాకులు చెప్పేసి, పుట్టింటికి పరుగుతీసింది. ఆపై వారమే ఓ మంచి కుందేలు పిల్లను చూసి కుందేలు బాబు పెళ్లి చేశారు తల్లిదండ్రులు. తోడేలు పాప ఓ మంచి తోడేలు వరుణ్ని చూసి మనువాడింది. అందరూ సుఖంగా ఉన్నారు.

- కలువకొలను సదానంద

జవాబులు: చదివిపెట్టే: ఇంటర్నెట్ ఇబ్బంది: 1. కంచు 2. ఉప్పు 3. ఈ కన్ను దేనిదో: 1. ఉంగరం 2. ఉతికిన 3. ఉప్పుకొండ పదసంపద: 1. ఇంటర్నెట్ కథలు: 1. ఉత్తరాంధ్ర 2. ఉత్తర కొరియా: 363, 155, 107, 54, 47, 41, 30, 30, 11 అంకెల పిరమిడ్: 2, 13, 60, 101, 208, 17 టంగ్ ట్విస్టర్స్: 1. IGLOO 2. ILL 3. IS 4. LEG

ఫన్‌డే! ఓపెన్!!

చేసిన పనిని విమర్శించే వాళ్లు చాలా మంది ఉంటారు. కానీ పని చేసే వాళ్లే తక్కువ.
- థియోడర్ రూజ్‌వెల్ట్

కాకుల గుంపును ఆంగ్లంలో Murder అంటారు.

కంప్యూటర్ బార్బీ!

ఇంత వరకు 124 రకాల బార్బీల్ని మనం చూశాం! ఇప్పుడు మరో కొత్త బార్బీ వచ్చేసింది. ఈమె ఒక కంప్యూటర్ ఇంజినీర్. చేతిలో గులాబి రంగు లాప్‌టాప్‌తో, చెవులకి హెడ్‌సెట్‌తో బిజీగా కనిపిస్తుంది. దీని ధర 12.99 డాలర్లు.

కొత్త బొమ్మొచ్!

భలే కుటుంబం!

పండక్కి ఓ కుటుంబం లోని సభ్యులందరూ బిలబిలమని కలుసుకున్నారు. వారిలో ఒక తాతయ్య, ఒక బామ్మ, ఇద్దరు తండ్రులు, ఇద్దరు అమ్మలు, నలుగురు పిల్లలు, ముగ్గురు మనవలు, ఒక సోదరుడు, ఇద్దరు సోదరీమణులు , ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళు, ఒక మావగారు, ఒక అత్తగారు, ఒక కోడలు వున్నారు. మొత్తం అంతా కలిపి ఎంతమందో చెప్పగలరా?

రాజ్యాన్ని పాలించని రేడు?
- కె. సంతోష్‌కుమార్, వప్పంగి

సెలవుల్లో... ప్రపంచానికి మేలు!

ఈ వేసవి సెలవుల్లో... 30 లక్షల మంది పిల్లలు... ఓ మంచి పని చేయనున్నారు! అదేంటో తెలుసుకుందామా?

పదమూడేళ్ల ఆంద్రూజార్జ్ ముంబయిలోని ఓ స్కూల్లో చదువుకుంటోంది. రోజూ చదువుకోవడం, ఆడుకోవడంతో పాటు ఓ మంచి పని కూడా చేస్తోంది. అదేంటో తెలుసా? చుట్టుపక్కల ఇళ్లకి వెళ్లి వాడేసిన కాగితాలు, పాత పుస్తకాలు, పేపర్లు సేకరిస్తోంది. ఇలా ఆంద్రూయే కాదుముంబయిలో ఆరు విద్యాసంస్థలకు చెందిన సుమారు పాతిక వేల మంది పిల్లలు చేస్తున్నారు. ఎందుకలా? ఓ మంచి పని కోసం! దాని వల్ల ప్రపంచానికే మేలు జరుగుతుంది!

రీసైక్లింగ్ అనే మాట వినే ఉంటారు. వాడేసిన వాటిని తిరిగి ఉపయోగపడేలా చేసే ప్రక్రియ. ఇలా పాత కాగితాలను కూడా చేస్తారు. ఇందువల్ల ప్రపంచానికి మేలు జరిగేదెలా? ఎలాగంటే ప్రపంచవ్యాప్తంగా కాగితం తయారీకి లక్షలాది చెట్లను నరికేస్తున్నారు. చెట్ల ఉపయోగాలే మిటో చదువుకునే ఉంటారు. అందువల్ల పాత కాగితాలను తిరిగి ఉపయోగపడేలా చేయడమంటే చెట్లను కాపాడినట్టే. చెట్టును కాపాడితే ప్రపంచానికి మేలు చేసినట్టే.

ఇదంతా ముంబయిలో జరిగే కార్యక్రమం అనుకోకండి. ఈ వేసవి సెలవుల్లో దేశవ్యాప్తంగా 50 నగరాల్లోని 3000 స్కూళ్లకు చెందిన 30 లక్షల మంది పిల్లలు ఈ మంచి పనిలో పాలు పంచుకోబోతున్నారు. వాడేసిన రెండున్నర కిలోల కాగితంతో 192 పేజీల కొత్త నోట్ పుస్తకం తయారవుతుంది. అలా వీళ్లంతా కలిసి సేకరించే పాత కాగితాలతో ఏకంగా పది లక్షల నోట్ పుస్తకాలు తయారు చేయాలనేది లక్ష్యం. వీటిని పేద విద్యార్థులకు పంచాలనేది ఉద్దేశం.



ఇంతకీ ఈ మంచి పనిని మొదలు పెట్టిందెవరు? I love my mother earth అనే ఒక స్వచ్ఛంద సంస్థ వాళ్లు. దీని ప్రతినిధులు పాఠశాలలకి వెళ్లి కాగితాల రీసైక్లింగ్ వల్ల వాతావరణంలో ఎంత కాలుష్యం తగ్గుతుందో వివరిస్తున్నారు. దీనికి Grand Babyan Recycling Project అని పేరు పెట్టారు.

మీకు తెలుసా?

- ఒక టన్ను కాగితాలను రీసైక్లింగ్ చేస్తే సుమారు 17 చెట్లను కాపాడినట్టే! అలాగే సుమారు 4000 కిలోవాట్ల విద్యుత్‌ని ఆదా చేయచ్చు. ఇది ఒక ఇంటి వారు ఏడాది పాటు వాడే కరెంటుతో సమానం. ఇంకా 4 బ్యారెల్స్ ఇంధనం, 60,000 గ్యాలన్ల నీరు మిగులుతాయి.
- ప్రపంచ వ్యాప్తంగా వాడే కాగితాల్లో సగాన్ని రీసైక్లింగ్ చేయగలిగినా 2 కోట్ల ఎకరాల్లోని చెట్లు బతుకుతాయి.
- రీసైక్లింగ్ వల్ల 74 శాతం గాలి కాలుష్యం, 34 శాతం నీటి కాలుష్యం తగ్గుతుంది.

తమాషా ఇంగ్లీష్!

ముందునుంచి వెనక్కి, వెనక నుంచి ముందుకు ఎలా చదివినా ఈ వాక్యాలు ఒకేలా ఉంటాయి. వీటిని ఇంగ్లీషులో Polindromes అంటారు.

1. A santa at nasa.
2. A santa dog lived as a devil god at nasa.
3. Borrow or rob?

ఈ నాయిక ఎవరు?



దడదడ

ఆధారాలను బట్టి 'డ'తో అంతమయ్యే పదాల తొలి అక్షరాల్ని పక్కనున్న పట్టిక లోని మొదటి గడుల్లో రాయండి.

1. మగకాదు 2. మాల 3. సూర్యుడు ఇచ్చేది 4. ఆట 5. ఒక వాహనం 6. ఛాయ 7. ఒక కూరగాయ 8. మరో కూరగాయ 9. ఒక శరీర భాగం 10. మరో శరీర భాగం 11. పువ్వు కింద ఉండేది 12. మర్రిచెట్టుకి వేలాడేది 13. ఆసరా 14. ఇంటిలో భాగం 15. వేణి 16. ఆనవాలు 17. కర్ర 18. ఆవుపిల్ల 19. -- ముదిరితే ఊసరవెల్లి 20. భవనం 21. గారె 22. చివర 23. ఇది విరగడైంది 24. ఒక పాతనాణెం 25. మరో పాతనాణెం 26. గొబ్బెమ్మలు తయారయేది 27. ఆయాసం 28. తెగులు 29. రాయి 30. --కల 31. రూపు 32. పేట

- గుడిపూడి రాధికారాణి, మచిలీపట్నం

1 డ	2 డ	3 డ	4 డ	5 డ	6 డ	7 డ	8 డ
9 డ	10 డ	11 డ	12 డ	13 డ	14 డ	15 డ	16 డ
17 డ	18 డ	19 డ	20 డ	21 డ	22 డ	23 డ	24 డ
25 డ	26 డ	27 డ	28 డ	29 డ	30 డ	31 డ	32 డ

ఒకసారి ఏమయిందంటే.. మంచి చేయబోతే...!

ఓసారి నాన్న నేను కలిసి షాపింగ్‌కు వెళ్లాం. తిరిగొచ్చేసరికి బాగా సాయంత్రం అయిపోయింది. దారి మధ్యలో ఒక వ్యక్తి బండి మీద నుంచి పడిపోయి ఉన్నాడు. అతన్ని ఎవరూ పట్టించుకోలేదు. మేము వెళ్లి చూసి, 108కి ఫోన్ చేశాం. ఇంతలో కొందరు అక్కడ గుమిగూడారు. మా సెల్‌ఫోన్ లైట్‌లో క్షతగాత్రున్ని చూస్తున్నాం. ఇంతలో ఒక వ్యక్తి నా చేతిలో ఉన్న సెల్‌ఫోన్‌ను తీసుకుని గాయపడిన వ్యక్తిని గుర్తిస్తున్నట్టు నటిస్తూ ఫోన్ పట్టుకుని పారిపోయాడు. వెతికినా దొరకలేదు. ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ చేశాడు. మంచి చేయబోతే చెడు ఎదురయ్యిందే అనుకున్నాం.

- సిహెచ్. అనూప్, గోపాల్‌పూర్, కరీంనగర్ జిల్లా

అంకెల్ని తిరగేస్తే అక్షరాలు!

కాలిక్యులేటర్‌లో కింది అంకెల్ని కొట్టండి. ఆపై దాన్ని తిరగేసి చూసి ఏ పదాలు వచ్చాయో చూడండి?

ఎ. 5537637 బి. 5637
సి. 037 డి. 5537

వాటి వల్ల హాని ఉండదా?

ప్రశ్న: మంచి నీరు, మురుగు నీరు సరఫరాలకు ఉపయోగించే ప్లాస్టిక్ గొట్టాలు నిత్యం తడిగా ఉండడం వల్ల పటిష్టతను కోల్పోయి, కాలుష్యం ఏర్పడదా?

-ఎన్. సాయి రవిచంద్ర, హైదరాబాద్

దక్షిణ జర్మనీలో ఉండే రెగీనాకు గుర్రపు స్వారీ అంటే ఇష్టం. అందుకే అమ్మానాన్నల దగ్గరకి వెళ్లి తనకో గుర్రం కొనమని అడిగింది. 'అమ్మో... ఆవులను పోషించుకుని బతికే మనకు గుర్రాన్ని కొనే స్తోమత లేదు' అన్నారు వాళ్లు. అప్పుడు రెగీనా ఏంచేసిందో తెలుసా? వాళ్ల కొట్టంలో ఉండే ఒక ఆవు దూడను తీసుకుని దానికి లూనా అని పేరుపెట్టింది. 'నువ్వేనా గుర్రం, నేనే నీ రౌతు' అని దాన్ని రోజూ బయటకు తీసుకెళ్లి పరుగెత్తించేది. గుర్రాన్ని ఎలా పోషించాలో, ఏం ఆహారం పెట్టాలో అన్నీ నిపుణుల దగ్గర తెలుసుకుంది. అలా రోజూ గంటల తరబడి శిక్షణనిచ్చింది. రెండేళ్లొచ్చేసరికి ఆ ఆవుకు అన్ని విద్యలూ వచ్చేశాయి. వెళ్లు... ఆగు... పరుగెత్తు... దూకు... అంటూ రెగీనా ఏం చెబితే లూనా ఆ పని చేయడం నేర్చుకుంది. పరిగెత్తడంలో, ఎత్తులు దూకడంలో గుర్రానికి సరిసాటి అయ్యింది. ఇంకేముంది? ఒక రోజు రెగీనా ఆ ఆవుపై ఎక్కి కళ్లెం చేతిలో పట్టుకుని స్వారీ మొదలెట్టింది. గుర్రానికి తీసిపోనట్టుగా ఆవు పరిగెత్తడంతో రెగీనా చిన్ననాటి కోరిక తీరింది.

ఆవు గుర్రం విన్యాసాలన్నీ చేస్తుండడంతో ఇదొక వింతయి పోయింది. చుట్టుపక్కల జనం వచ్చి చూడసాగారు. దాంతో పత్రికల్లో వార్తలు, టీవీల్లో ప్రసారాలు... అబ్బో మొత్తానికి రెగీనా, ఆమె ఆవుగారు కూడా హీరోలైపోయారు.

అంకెలు అక్షరాలు

కాలిక్యులేటర్‌లో కింది అంకెల్ని కొట్టండి. ఆపై దాన్ని తిరగేసి చూసి ఏ పదాలు వచ్చాయో చూడండి?

ఎ. 57738
బి. 57718
సి. 31608

టంగ్ ట్విస్టర్స్

Swan swam over the sea.
swim, swan, swim!
swan swam back again.
well swum swan!

ఎవరు నేను?

నేను ఆరక్షరాల ఆంగ్లపదాన్ని. నాలో 6,5,3,4 అక్షరాలకు అద్దె అని, 3,2,4 అక్షరాలకు వక్క అని, 4,5,3 అక్షరాలకు పది అని అర్థం. ఇంతకీ నేనెవరిని?


గీజా పిరమిడ్ నిర్మాణానికి సుమారు 25లక్షల రాళ్లను వాడినట్టు అంచనా.

పదంలో పదం

ఆధారాలకు తగ్గ ఆంగ్ల పదాల్ని గళ్లలో రాసి, పక్కనున్న అక్షరంతో కలిపి చదివితే ఒక కొత్త పదం వస్తుంది.

1. శక్తిగల S
2. నూరు S
3. చల్లని S
4. ఆలస్యం S
5. బృందం S
6. చంపు S
7. జాగ్రత్త S
8. మొక్కజొన్న S
9. నరకం S
10. వేటాడు S
11. ఉద్యానవనం S
12. మాత్ర S
13. ఓడరేవు S
14. ప్రార్థించు S
15. సోమరి S

- యం. ధరిత్రి, కర్నూలు

ఈ హీరో ఎవరు?



ఎంత?

30 ని 1/2 పెట్టి భాగించి పది కలిపితే ఎంత వస్తుంది?

నేను చేసిన మంచిపని

పుట్టిన రోజున పుస్తకాలు!

నా బర్త్‌డే రోజున మా ఊళ్లోని అనాథాశ్రమానికి వెళ్లాను. అక్కడి పిల్లలకు స్వీట్లు పంచిపెట్టాను. ఈ సందర్భంగా ఏదైనా మంచి పని చేయాలనిపించింది. అక్కడున్న పిల్లలకు నోటు పుస్తకాలు ఇద్దామని నాన్నకి చెప్పా. దానికి ఆయన సరేనన్నారు. వాళ్లకి ఎన్ని పుస్తకాలు అవసరమవుతాయో తెలుసుకుని ఆ రోజు సాయంత్రం కొనిచ్చాను. అక్కడున్న పిల్లలు చాలా సంతోషించారు. ఈ మంచి పనికి అందరూ నన్ను మెచ్చుకున్నారు.

- పి. స్వప్న ప్రదీప్తి, 8వ తరగతి, చిత్తూరు

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

అవి ఏవో?

ఇక్కడ ఇచ్చిన ఇంగ్లీషు పదాల్లో స్పెల్లింగ్ సరిగా ఉన్నవేమిటో గుర్తు పట్టగలరా? సందేహం వస్తే డిక్షనరీ చూడండి.

1. (a) insistant (b) insistent.
2. (a) predictible (b) predictable.
3. (a) superintendant (b) superintendent.
4. (a) perseverance (b) perserverance
5. (a) inadvertant (b) inadvertent.

జవాబులు: పదంలో పదం:
1. Able 2. Cent 3. Cold 4. Late 5. Crew 6. Kill 7. Care 8. Corn 9. Hell 10. Hunt 11. Park 12. Pill 13. Port 14. Pray 15. Idle
అవునవునా: Hunter అంకె: 70.
చదువుకోండి: ఇచ్చిన ఇంగ్లీషు పదాలు అవునవునా: ఆ.BELLS బి. BILLS సి. BOGIE జవాబులు: 1.b 2.b 3.b 4.a 5.b

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Lime = నిమ్మపండు, సున్నం
- చురకత్తి = చిన్నకత్తి

చిలిపి ప్రశ్న

పిల్లలకు నచ్చే దానం?
-జి. హాలీమ సాదియా

దేశంలో...

అతిపెద్ద మసీదు ఢిల్లీలోని జామా మసీదు. ఇది 70 ఎకరాల విస్తీర్ణంలో ఉంది.

నందుడూ వాడి బంధువులూ

కథ

ఊరిని ముంచెత్తిన వరదల్లో పన్నెండేళ్ల నందుడు తల్లి దండ్రుల్ని పోగొట్టుకున్నాడు. ఉన్న కొద్దిపాటి ఆస్తి సర్వ నాశనమైంది. చూలి ఆవు ఒక్కటి మాత్రం మిగిలింది. వాడు ఆవును తోలుకుని చాలాదూరం నడిచి అమ్మమ్మగారిల్లు చేరుకున్నాడు. ముసలి వాళ్లు వాణ్ణి పట్టుకుని వలవలా ఏడ్చారు. 'దిగులు పడకురా తండ్రీ! నీకు మేమున్నాము' అంటూ ఓదార్చారు. ఆ ఊరి బడిలో చేరాడు నందుడు. కొన్నాళ్లకే వాడి ఆవు ఓ కోడెదూడను ఈనింది. పాలివ్వడం మొదలుపెట్టింది. వాళ్ల బతుకు కొంత గాడిన పడింది. 'కోడె దూడ కాకుండా పేయదూడ పుట్టి ఉంటే బాగుండేది. పాడికి లోటుండేది కాదు' అంటూ ముసలామె అప్పుడప్పుడూ నోరు చప్పరిస్తుండేది.

కోడెదూడ చెంగు చెంగున గంతులు వేస్తూ కాలం గడుపుతోంది. బండ్లు లాగుతున్న జోడెడ్లను, దుక్కిదున్నుతున్న కొడెద్దుల్ని చూసి, 'అమ్మా! నేనెప్పుడే అలాంటి పనులు చేసేది? ' అని గోముగా తల్లిని అడుగుతుండేది. 'కొన్నాళ్లు ఆగరా బుజ్జాయీ! ఈసారి నీకో తమ్ముణ్ని ఇస్తాను. వాడితో జతకలిసి ఘనకార్యాలు సాధింతువుగానీ!' అంటూ ఉండేది తల్లి.

అన్నట్లుగానే, అది మరో కోడెదూడకు జన్మనిచ్చింది. 'ఛీ! మళ్లీ కోడెదూడేనా? ' అని విసుక్కుంది అమ్మమ్మ. రోజూ మంచి మేత పెట్టి ఆరెండు గిత్తల్ని బలంగా పెంచాడు తాతయ్య. అవి పెరిగి పెద్దవైనాయి. మంచి ధరకు వాటిని కొంటామని చాలామంది ముందుకొచ్చారు. కానీ, తాతయ్య వాటిని అమ్మనన్నాడు. సంక్రాంతి పండేల్లో వాటిని పట్టేవాళ్లే లేకపోయారు.

పాల అమ్మకంతో ఆదాచేసిన డబ్బుతో తాతయ్య మనవడికోసం కొంత పొలం కొన్నాడు. ఊళ్లో నందుడి చదువు పూర్తయింది. 'పట్నానికి పోయి చదువుకుంటావా నాయనా? ' అన్నాడు తాతయ్య. 'చాల్లే తాతా! ఒంట్లో బలం ఉంది. జీవితంలో బలపడాలి కదా? పొలంలో కాలెడతాను' అంటూ నందుడు మడక భుజానికెత్తుకున్నాడు. కాడెద్దుల పగ్గాలు చేతబట్టుకుని పొలానికి నడిచాడు. జోడుగిత్తలు తల్లివైపు గర్వంగా చూస్తూ మందుకు కదిలాయి. తన బిడ్డల్ని చూసి మురిసిపోయింది ఆ ఇంటి పాడియావు.

నందుడు ఇప్పుడు అనాథకాదు. అమ్మమ్మ, తాతయ్య, అమ్మలాంటి ఆవు, తమ్ముళ్లలాంటి జోడు గిత్తలు ఇందరున్నారు కదా ప్రాణ బంధువులు!

- కలువకొలను సదానంద

అదృష్టాలను, దురదృష్టాలను మనమే సృష్టించుకొని విధి అంటాము.

- బెంజమిన్ డిజ్రయేల్

ముచ్చటగా మూడు! క్విజ్

1. దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు పొందిన మొదటి తెలుగు నటుడు?
2. లిబియా కరెన్సీ ఏమిటి?
3. ప్రపంచకప్ హాకీ పోటీలకు మన దేశం ఎన్నిసార్లు ఆతిథ్యమిచ్చింది?

హాయ్! బుజ్జీ!!

కవలలేవి?



అంకెల పిరమిడ్

ఇక్కడ పిరమిడ్ ఆకారంలో ఉన్న గడులను చూశారు కదా. ఖాళీ గడుల్లో సరిపోయే సంఖ్యలను నింపాలి. పైన ఉండే ప్రతి సంఖ్య దాని కింద ఉండే రెండు అంకెల మొత్తానికి సమానమవుతుంది.



33 వేల జలచరాలున్న అక్వేరియం!

పెద్ద షాపింగ్ మాల్‌లో... వేలాడే అక్వేరియం! బుల్లి చేపలేవో ఉంటాయనుకోకండి... పెద్ద షార్క్‌లు కూడా! మొత్తం 33 వేల జలచరాలు... ప్రపంచంలోనే అతి పెద్దది!

జలచరాలను ప్రదర్శించే పెద్ద పెద్ద అక్వేరియాలు చాలా దేశాల్లో ఉన్నాయి. కానీ ప్రపంచ రికార్డు సాధించిన భారీ అక్వేరియం ఒకటుందని తెలుసా? దుబాయ్‌లో అతి ఎత్తయిన భవనం బూర్జు ఖలీఫాలో ఉన్న దుబాయ్ మాల్‌లో ఉందిది. 'ప్రపంచంలోనే అతి పెద్ద వేలాడే అక్వేరియం'గా ఇది రికార్డు పొందింది. ఈ భారీ అక్వేరియం ట్యాంక్‌ను 167 అడుగుల పొడవు, 66 అడుగుల లోతు, 36 అడుగుల ఎత్తుతో రూపొందించారు. ఇందులో ఎంత నీరు ఉంటుందో తెలుసా? ఏకంగా కోటి లీటర్లు!

దీన్ని బయటి నుంచి చూడ్డమే కాదు, సరదాగా ఉంటే ఆక్సిజన్ సిలెండర్లు కట్టుకుని ఇందులోకి దూకేసి స్కూబా డైవింగ్ కూడా చేయవచ్చు. అంతేనా? పడవల్లో షికార్లు కూడా చేయొచ్చు. ఈ పడవల అడుగు భాగాన్ని గాజుతో చేయడం వల్ల కాళ్ల కింద జలచరాలు కనిపిస్తూ ఎంత బాగుంటుందో! దీన్ని చూడ్డానికి 270 అడుగుల గాజు సొరంగాన్ని కూడా ఏర్పాటు చేశారు. అందులోకి వెళితే కళ్ల ముందే షార్క్‌లు కూడా ఈదుతూ ఉంటాయి. దీంట్లో మొత్తం 400 షార్క్‌లతో కలిపి 140 జాతులకు చెందిన 33,000 జలచరాలు ఉన్నాయి.

ఈ అక్వేరియం పై సూర్య కిరణాలు నేరుగా ప్రసరించేలా ఏర్పాట్లు చేశారు. పిల్లలకు విజ్ఞానాన్ని కలిగించడానికి ఇక్కడ ఓషన్ స్కూల్ కూడా ఉంది. దీంట్లో జలచరాలకు సంబంధించి అన్ని విషయాలూ తెలుసుకోవచ్చు.



పట్టిక నింపండి!

ఇచ్చిన ఆధారాలకు తగ్గ ఆంగ్ల పదాల్ని పట్టికలో రాయండి.

1. అభిప్రాయం	O						
2. సైనికుడు		O					
3. కడుపు			O				
4. ఒక నెల				O			
5. చరిత్ర					O		
6. హరివిల్లు						O	
7. పొగాకు							O

- ఆర్. కనకభాస్కర్రావు, అంగర

కొడితే... ఊరుకుంటుందా?

ఒకసారి ఏమయిందంటే..

ఒకసారి ఎప్పటిలాగే స్నేహితునితో కలిసి ఇంటికి వస్తున్నా. దారిలో మాకు ఒక్క కుక్క ఎదురైంది. మేము తిన్నగా ఉండకుండా దానిని రాయితో కొట్టాము. అది ఊరుకుంటుందా? వెంటపడింది. ఇద్దరం పరిగెట్టడం మొదలుపెట్టాం. అది మా వెనకే పరిగెడుతోంది. భయంతో ఓ ఇంట్లోకి దూరి తలుపులే వేసుకున్నాం. ఆ ఇంటాయన 'ఏం జరిగింది? ఎవరు మీరు?' అని అడిగితే, జరిగిందంతా చెప్పాం. ఆయన నవ్వుకుంటూ ఓ దుడ్డుకర్ర చేత్తో పట్టుకుని తలుపు తీశాడు. అప్పటికి కుక్క వాకిట్లోనే ఉంది. కర్రతో బెదిరించేసరికి అక్కడ్నించి జారుకుంది. మేము 'హమ్మయ్య' అని ఊపిరి పీల్చుకుని ఇంటికి వెళ్లిపోయాం. మళ్లీ ఎప్పుడూ కుక్కల్ని రాళ్లతో కొట్టలేదు.

- బి. రాకేష్ శర్మ, అవతరగతి, మహబూబ్‌నగర్

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

నవ్వుల జల్లులు!

టీచర్: రామూ! ఒక చెరువులో మూడు వందల చేపలు ఉన్నాయి. అందులో 50 చనిపోయాయి. ఇంకా చెరువులో ఎన్ని చేపలు ఉంటాయిరా?

రాము: మూడు వందలు టీచర్!

టీచర్: అదెలా? 50 చచ్చిపోయాయిగా?

రాము: అవి కూడా చెరువులోనే ఉన్నాయిగా టీచర్!

- ప్రభు, సాంబీపని

ఈ కన్ను దేనిదో?

అరచేతిలో వెంట్రుకలు లేవేం?

ప్రశ్న: అరచేతిలో వెంట్రుకలు ఎందుకు మొలవవు?

- జి. హరీష్, పెన్నమహాబిలం

జవాబు: చర్మంలో ప్రధానంగా మూడు పొరలుంటాయి. పై పొర ఎపిడెర్మిస్. ఉల్లిపొరలాగా ఏకకణ ఆచ్ఛాదన (mono cellular layer)గా ఇది పనిచేస్తుంది. దాని కింద ఉన్న ప్రధాన పొర డెర్మిస్. ఇందులో చర్మానికి సంబంధించిన రక్త కేశనాళికలు, స్వేదగ్రంథులు (sweat glands), చర్మాన్ని మెత్తగా, మెరిసేలా ఉంటే తైలాన్ని స్రవించే తైల గ్రంథులు (sebacious glands), ఉంటాయి. వీటితో పాటు చర్మాన్ని రక్షించడానికి, స్పర్శ జ్ఞానాన్ని పెంచడానికి ఉపయోగపడే వెంట్రుకల్ని ఉత్పత్తి చేసి వాటిని బలీయంగా ఉంచే కేశ గ్రంథులు (hair follicles) కూడా డెర్మిస్‌లో ఉంటాయి. అయితే అరచేతిలో ఎపిడెర్మిస్ మందంగా ఉండడం వల్ల, మెలనిన్ రేణువులు లేనందువల్ల తెల్లగా ఉంటుంది. అరచేతిలోని డెర్మిస్‌లో కేశగ్రంథులు ఉండవు. కొద్ది సంఖ్యలో ఉన్నా అవి అభివృద్ధి చెంది లేవు. కాబట్టి పైన ఉన్న మందమైన ఎపిడెర్మిస్‌ను చీల్చుకుని పైకి వచ్చేలా చేసేంత బలమున్న వెంట్రుకల్ని ఈ గ్రంథులు తయారు చేయలేవు.

ఎందుకు ఏమిటి ఎలా

-ప్రొ॥ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; రాష్ట్రకమిటీ, జనవిజ్ఞానవేదిక

వ్యతిరేక సినిమాలు

ఇక్కడి పదాలకు సినిమా పేర్లతో ఉన్న వ్యతిరేక పదాలు రాయగలరా?

1. అమావాస్య
2. యువరాణి
3. అబద్ధం
4. దేవుడు
5. ప్రారంభం
6. వీడ్కోలు
7. దురదృష్టం
8. నీవు

- వి. వనిత, వరంగల్

జవాబులు: ఇళ్లిరుక్క పిల్లలూరు: 1. తెల్లరిల్లు 2. యుద్ధరాణి 3. సత్యం 4. దుష్యంత 5. అంతం 6. అక్కడికి 7. అదృష్టం 8. నిన్ను 3 క్లిక్ పిల్లలు: 1. Opinion 2. Soldier 3. Stomach 4. October 5. History 6. Rainbow 7. Tobacco రంగులు పిల్లలూరు: ఎ. BIGGISH బి. BLESSES సి. BOGIE మిగిలిన మూడు: ఇంగ్లీషులో పలికితే 2. బిజయిస్ అయిన పదాలు 3. రంగు (1982, 2010) ఇంగ్లీషులో: ఈ కథ సినిమా పేర్లు: 1.2 రంగుల పిల్లలు రాజకుమారుడు, 39, 46, 13, 20 రాజు గారు, 181, 66, 66, 33, Mountain

సరదాగా కాసేపు!

అంకెలు - అక్షరాలు!

కాలిక్యులేటర్‌లో కింది అంకెల్ని కొట్టండి. ఆపై దాన్ని తిరగేసి చూసి ఏ పదాలు వచ్చాయో చూడండి?

ఎ. 4516618

బి. 5355378 సి. 31608

ఎవరు నేను?

నేను ఎనిమిదక్షరాల ఆంగ్ల పదాన్ని. నా చివరి రెండక్షరాలకు లోపల అని, 2,3,5 అక్షరాలకు బయట అని, 6,1,2,3,4,5 అక్షరాలకు మొత్తము అని, 4,3,5 అక్షరాలకు గింజ అని వస్తుంది. ఇంతకీ నేనెవరిని?

- సీతిని హర్ష, పాతగాజువాక

చిలిపి ప్రశ్న

కొమ్ములు లేని ఏనుగును ఏమంటారు?

- బి. రాజేశ్వర్, పాన్కల్

నా ఆటోగ్రాఫ్!



పవన్‌కళ్యాణ్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Libra = తులారాశి
- చొరబడు = ప్రవేశించు

తమాషా ఇంగ్లీష్!

ఎటు నుంచి ఎటు చదివినా ఒకేలా ఉండే palindromes ఇవిగో.

* Cigar? toss it in a can.it is so tragic.
* Delia saw i was ailed.
* Denim axes examined.
* Animals loots foliated detail of stool lamina.
* Decaf and DNA faced.

హాయ్! బుజ్జీ!!

టంగ్ ట్విస్టర్స్

* Picky people pick peter pan peanut butter.
* peter pan peanut is the peanut picky people pick.
* The seashells she sells are seashells she is sure.

ప్రపంచంలో...

అతిపెద్ద ఆడిటోరియం అమెరికాలోని ఉటాలో ఉన్న ఎల్.డి.ఎస్. కాన్వరెన్స్ సెంటర్. దీంట్లో 21వేల మంది ప్రేక్షకులు కూర్చోగలరు.

బిడ్డ భవిష్యత్తు తల్లి చేతుల్లోనే ఉంటుంది.

- నెపోలియన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Maize = మొక్కజొన్న
- అక్షయం = నాశనము లేనిది

చిలిపి ప్రశ్న



మనుషులుండని ఇల్లు?

- మహ్మద్ జెయినోద్దీన్, ఉమ్మెడ

తమాషా ఇంగ్లీష్!

ఎటు నుంచి ఎటు చదివినా ఒకేలా ఉండే palindromes ఇవిగో.

✦ Anne, i vote more cars race rome to vienna.

✦Daedalus: nine, peninsula: dead.

✦ Dennis and edna sinned.

ఎవరు నేను?

నేను ఆరక్షరాల ఆంగ్లపదాన్ని. నేను లేకుండా ఏ జీవి బతకలేదు. నా 3,4,2,5,6 అక్షరాలకు భూమి అని, 3,4,5 అక్షరాలకు తిను అని, 6,4,5 అక్షరాలకు టోపి అని, 1,3,5 అక్షరాలకు పందెం అని, 2,4,5 అక్షరాలకు ఎలుక అని, 2,4,5,3 అక్షరాకలు వెల అని అర్థం. ఇంతకూ నేనెవరిని?

- తాన్న రీతి, ఉద్దవోలు

అంకెలు - అక్షరాలు

కాలిక్యులేటర్‌లో అంకెలను తిరగేసి బోలెడు ఆంగ్ల పదాల్ని సృష్టించవచ్చు. అలాంటివి ఇవిగో!

ఎ. 57334 బి. 4614

సి. 604 డి. 337

నా ఆటోగ్రాఫ్

అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా

పొడుపు కథ

గుండ్రంగా ఉంటుంది కానీ గులకరాయి కాదు, నురగ వస్తుంది కాని సబ్బు కాదు?

పన్నెండేళ్ల అమ్మాయి... ఈతలో అదరగొడుతోంది... అంతర్జాతీయ స్థాయిలో...దూసుకుపోతోంది!

మొసళ్ల సరస్సులో ఈతల రాణి!

పిల్లలెవరైనా మొసలి ఆనవడ దూరంలో కనిపిస్తేనే భయపడతారు. కానీ ఒకమ్మాయి మొసళ్ల మధ్య ధైర్యంగా ఈదేసింది. ముంబయికి చెందిన స్వప్నాలి యాదవ్‌దే ఈ ఘనత. ఈ మధ్య ఆస్ట్రేలియా కునునుర్రాలోని కింబర్లీ సరస్సులో జరిపిన ఈతల పోటీలో 'ఔరా' అనిపించింది. ఇందులో ఎన్ని మొసళ్లు ఉన్నాయో తెలుసా? ఏకంగా 35,000! అందులో 20 కిలోమీటర్ల లక్ష్యాన్ని 7 గంటల, 7 నిముషాల, 24 సెకన్లలో పూర్తిచేసి స్వప్నాలి మొదటి స్థానంలో నిలిచింది. ప్రపంచంలోనే ఈ పోటీలో నెగ్గిన వారిలో అతిపిన్న వయస్కురాలిగా, మొదటి భారతీయ స్విమ్మర్‌గా రికార్డు సాధించింది. అందుకే 'చిన్నారి జలకన్య', 'మొసళ్ల రాణి' అనే బిరుదులు ఇచ్చేశారు.

అంధేరీలో ఏడో తరగతి చదువుతున్న స్వప్నాలి ఆరేళ్ల వయసులో తొలిసారిగా ఈతకొలనులో దిగింది. ఆపై ఈతే ఆమె ధ్యాసగా మారింది. రోజూ గంటల తరబడి ఈతకొట్టేది. అలుపెరుగకుండా ఈదడాన్ని గమనించిన తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఆపై పోటీలకు హాజరవుతూ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరించింది. గతేడాది అమెరికాలో జరిగిన పోటీలో నెగ్గింది. 2007లో గ్రీస్ సముద్రంలో 30 కిలోమీటర్ల దూరానికి జరిగిన ఓపెన్ వరల్డ్ స్విమ్మింగ్ మారథాన్‌లో అతి చిన్న స్విమ్మర్‌గా రికార్డు సృష్టించింది. బెర్ముడాలో అట్లాంటిక్ మహా సముద్రంలో జరిగిన 10 కిలోమీటర్ల పోటీలో స్వర్ణ పతకం సాధించింది. బెర్ముడా గవర్నర్ ఆమెకు 'డాల్ఫిన్ల రాణి' బిరుదిచ్చి సత్కరించారు కూడా. ఈతలోనే కాదు సైక్లింగ్, పరుగులో కూడా ప్రతిభావంతురాలే. మహారాష్ట్రలో ట్రియథ్లాన్, ఆక్వాథాన్‌లో గోల్డ్ మెడల్స్ సాధించింది. ఆక్వాథాన్‌లో 200 మీటర్ల ఈత, 2 కి.మీ. పరుగు ఉంటుంది. ట్రియథ్లాన్‌లో 200మీటర్ల ఈత, 4కి.మీ. సైక్లింగ్, 2 కి.మీ. పరుగుల్లో గెలవాలి. స్వప్నాలి రెండు సార్లు లిమ్కాబుక్ రికార్డుల్లోకి ఎక్కింది. పోగో టీవీ అమేజింగ్ కిడ్ అవార్డుతోపాటు ఎన్నో పురస్కారాలు పొందింది. ఇంగ్లిష్ ఛానల్ ఈదడం, ఒలింపిక్స్ క్రీడల్లో స్వర్ణ పతకం సాధించడమే ఈ జలకన్య లక్ష్యమట.

ఒకే ఒక్కటి!

కింది శరీర భాగాల మధ్యలోకి ఒకే ఒక అక్షరం చేర్చి కొత్త పదాలు సృష్టించండి

1. తల
2. శిరం
3. కాలు
4. వేలు
5. కరం
6. శిరం
7. నరం
8. ఉరం
9. కరం
10. శిరం
11. ఉరం

-గుడిపూడి రాధికారాణి, మచిలీపట్నం

వలయంలో బుడగ!

బెలూన్లతో ఇద్దరు ఆడుకునే ఆటుంది తెలుసా? కావలసిందల్లా నాలుగు బెలూన్లే. ఒక్కొక్కరూ రెండు బుడగలు తీసుకోవాలి. ఒకటి పెద్దగా మరోటి కాస్త చిన్నగా ఊదుకోవాలి. వాటిని పట్టుకొని పక్కపక్కన నిల్చోవాలి. కొద్ది దూరంలో ఒక వలయం గీసుకోవాలి. రెడీ వన్, టూ, త్రీ అనుకుని చిన్న బెలూన్‌ను పైకి ఎగరేయాలి. అది నెమ్మదిగా కిందకి పడేలోపుగా మరో చేత్తో పట్టుకుని ఉన్న బుడగతో దాన్ని కొడుతూ వలయంలో పడేలా చేయాలి. ఎగరేసిన బెలూన్ నేల మీద పడేలోగానే ఇలా చేయాలన్నమాట. ఎవరిది పడితే వారికో మార్కు.

ఆటపట్టుదాం...రా!



ఎన్ని పదాలో?

తెలుగు ఆధారాలతో ఇంగ్లీషు పదాలు నింపండి.

1. చెట్టు	T			E
2. కాలము	T			E
3. కథ	T			E
4. నిజం	T			E
5. గొట్టము	T			E
6. రాగము	T			E
7. అల	T			E
8. స్వరము	T			E
9. మచ్చికచేయు	T			E

-రాగం కనకభాస్కర్రావు, అంగర

సమోసాలతోపాటు సాయం!

నేను చేసిన మంచిపని!

ఒకసారి మా కుటుంబమంతా కలిసి రైల్లో ఒంగోలు వెళుతున్నాము. మధ్యలో సమోసాలొస్తే కొని తింటున్నాము. ఇంతలో ఒక అబ్బాయి వచ్చాడు. అతను వికలాంగుడు. 'బాగా ఆకలిగా ఉందక్కా' అని గోముగా అడిగాడు. నాకు అతన్ని చూసి జాలేసింది. నా చేతిలో ఉన్న సమోసాలిచ్చి, నాన్నను అడిగి అన్నం కొనుక్కొని తినమని డబ్బులు కూడా ఇచ్చాను. అది చూసి మా ఎదురుసీట్లో కూర్చున్న వారు నన్నెంతో మెచ్చుకున్నారు.

- యం. జ్ఞానప్రసూన, 9వ తరగతి, బాపట్ల

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

పద చిత్రం!

పక్కనున్న బొమ్మలు, గడుల్లోని అక్షరాల ఆధారంగా పట్టికను పూరించగలరా?



పు		క		✸
	✸		✸	
✸	✸	ము		ము
✸	ఈ	✸		✸
			ము	✸

- బి. వినీలాశ్రీ, వారాసిగూడ

జవాబులు: **ఒక్క అక్షరం:** 1. తలం 2. శిరం 3. కాలం 4. వేలం 5. కరం 6. శిరం 7. నరం 8. ఉరం 9. కరం 10. శిరం 11. ఉరం **పదచిత్రం:** 1. Tree 2. Time 3. Tale 4. True 5. Tube 6. Tune 7. Tide 8. Tone 9. Tame **పొడుపు కథ:** బుడగలు-క్షణాలు **ఎన్ని పదాలో:** HEELS 2. HIGH 3. HOG 4. LEE **వలయంలో బుడగ:** కుర్రవాడు, ఈత, ముక్కు, ఇరుకు, ఎరుపు, ఈరు **దారి కనుక్కోండి:** Breath

హాయ్! బుజ్జీ!!



చెడ్డవారికి సహాయం చేస్తే, మంచి వారికి కీడు చేసినట్టే.
- ప్లేటో

అంకెల పిరమిడ్

ఇక్కడ పిరమిడ్ ఆకారంలో ఉన్న గడులను చూశారు కదా. ఖాళీ గడుల్లో సరిపోయే సంఖ్యలను నింపాలి. పైన ఉండే ప్రతి సంఖ్య దాని కింద ఉండే రెండు అంకెల మొత్తానికి సమానమవుతుంది.



క్విజ్ ముచ్చటగా మూడు!

1. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఎన్టీఆర్ జాతీయ పురస్కారానికి నగదు బహుమతి ఎంత?
2. ఫుట్‌బాల్ ప్రపంచ కప్ పోటీలు ఎన్నేళ్లకోసారి జరుగుతాయి?
3. ఆయుర్వేద పితామహునిగా ఎవరిని పిలుస్తారు?

అంకెలు - అక్షరాలు!

కాలిక్యులేటర్‌లో కింది అంకెల్ని కొట్టండి. ఆపై దాన్ని తిరగేసి చూసి ఏ పదాలు వచ్చాయో చూడండి.

ఎ. 538076 బి. 535507 సి. 5607

ఐరోపా ఖండంలో ఎడారులు లేవు.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Lower = కింది, నిమ్న
- భానుడు = సూర్యుడు

పొడుపు కథ!

అన్నదమ్ములు పన్నెండుగురు, అద్దం లోపల ఉంటారు. అప్పుల వాళ్ల మాదిరి ఇద్దరు ఎప్పుడూ తిరుగుతూ ఉంటారు?

- శ్రీచందన, కుప్పం

బొమ్మల్లో సినిమా!

బొమ్మలని చూడగానే స్ఫురించే సినిమాలు చెప్పగలరా

జవాబులు: 1. GLOBES 2. LOSSES 3. LOGS

జవాబులు: 1. Rate మరియు Dirt 2. ఇరుకైన 3. ఇంగ్లీషు మీడియం 4. ధర్మయుద్ధం 5. ఇంగ్లీషు 6. ఇరుకు 7. Restaurant 8. ఇంగ్లీషు 9. Dirt 10. Rate మరియు Dirt 11. Post, 12. Tale

జవాబులు: 1. Wear 3. Ball 5. Tent 6. Deep 7. Sour 9. Door 11. Post 12. Tale

జవాబులు: 1. ఇంగ్లీషు 2. ఇరుకు 3. ఇరుకు 4. ఇంగ్లీషు 5. ఇంగ్లీషు 6. 302, 320, 207, 109, 86, 56, 98, 69, 0

ఆ దుస్తుల్లో ఎన్ని మార్పులో!

ఆ స్యూట్ తయారై... 50 ఏళ్లయింది! అప్పటికీ, ఇప్పటికీ... ఎన్ని తేడాలో. ఆ స్యూట్ సంగతులేంటో చూద్దాం!

తొలి స్పేస్‌స్యూట్

చలికాలం బయటికి వెళ్లాలంటే ఏం వేసుకుంటారు? ప్యాంటు, షర్ట్ తొడుక్కున్నాక స్వెట్టర్, మఫ్లర్, టోపీ, గ్లవ్స్, బూట్లు అన్నీ వేసుకుంటారు కదా! ఇక్కడే ఇన్ని జాగ్రత్తలు తీసుకుంటే, మరి అంతరిక్షంలోకి వెళ్లాలంటేనో? చాలా కట్టుదిట్టమైన దుస్తులు వేసుకోవాలి. అలా వెళ్లే వ్యోమగాములు వేసుకునే దుస్తుల్నే స్పేస్ స్యూట్ అంటారని తెలుసుగా? తొలిసారిగా మనిషి ఈ స్యూట్ తొడుక్కుని 50 ఏళ్లు అయింది. అప్పటి తొలి స్యూట్‌కి, ఇప్పటికి, రాబోయే వాటికి ఎన్నెన్ని తేడాలు ఉన్నాయో ఓసారి చూద్దామా!

చలికాలంలో బయటికి వెళ్లడానికి, అంతరిక్షంలోకి వెళ్లడానికి చాలా తేడా ఉంది. చొక్కా వేసుకోకుండా ఆరుబయటకి వెళ్లవచ్చు కానీ, స్పేస్‌స్యూట్ వేసుకోకుండా అంతరిక్షంలోకి అడుగుపెట్టలేం. అలా వెళ్లామో క్షణాల్లో మరణం ఖాయం. అందుకే దానికంత ప్రాముఖ్యత. తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లిన వ్యక్తి యూరీ గగారిన్ అని తెలుసుగా? ఈయన 1961లో రోదసిలోకి వెళ్లినప్పుడు వేసుకున్నదే తొలి స్పేస్ స్యూట్. అప్పటికీ, ఇప్పటికీ అదెన్నో రూపాలు మార్చుకుంది. మరింత ఆధునికంగా తయారై వ్యోమగాములకు సౌకర్యాలు కలిగిస్తోంది.

అసలు అంతరిక్షంలోకే కాదు భూమ్మీద దాదాపు 19 కిలోమీటర్లకు పైబడిన వాతావరణంలోకి వెళ్లాలన్నా ప్రత్యేక దుస్తులు ఉండాల్సిందే. అంత ఎత్తులో ఎగిరే జెట్ విమానాల పైలట్లు కూడా ఇలాంటివి ధరిస్తారు. ప్రెజర్ స్యూట్లు అనే వీటిని 1930లోనే రూపొందించారు. సోవియట్ యూనియన్ వ్యోమగాముల కోసం స్పేస్‌స్యూట్‌లను తయారు చేసింది. భూమ్మీద ఉండే వాతావరణ పీడనాన్ని, ఆక్సిజన్‌ను ఇవి అందిస్తాయి. వ్యోమగామి వదిలే కార్బన్‌డయాక్సైడును పీల్చుకుంటాయి. కదలికలకు అనుగుణంగా ఉంటాయి. ఒకే విధమైన ఉష్ణోగ్రతను కలిగి ఉంటాయి. అందుకే వీటిలో దాదాపు 10కి పైగా పొరలు ఉంటాయి. మొత్తానికి ఈ స్యూట్‌లో సుమారు 18,000 విడి భాగాలు ఉంటాయంటే నమ్మగలరా? రోదసిలో గంటకు 27 వేల కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే సూక్ష్మకణాలు వచ్చి ఢీకొన్నా చిల్లు పడకుండా తట్టుకునేలా రూపొందిస్తారు.

ఇక భవిష్యత్తులో ఇవి మరింత ఆధునికంగా తయారు కానున్నాయి. 'బయోస్యూట్' అనే ఇవి, స్పైడర్‌మ్యాన్ దుస్తుల్లాగా, వ్యోమగాముల శరీరానికి అంటిపెట్టుకుని ఉండేంత పలుచగా ఉంటూనే పూర్తి రక్షణను కల్పించనున్నాయి. అయితే ఇవి తయారవడానికి మరో పదేళ్లు పట్టవచ్చు.

భవిష్యత్తులో...

అక్షరాలా బొమ్మ!



-శ్రీనివాస్

ఈ హీరోయిన్ ఎవరు?



ఎవరు నేను?

నేను పది అక్షరాల ఆంగ్లపదాన్ని. నా మొదటి 4 అక్షరాలకు విశ్రాంతి అని, చివరి 3 అక్షరాలకు చీమ అని, 5,6,9,10 అక్షరాలకు అత్త అని అర్థం. ఇంతకీ నేనెవరు?

- బొడ్డు మహేందర్, చెన్నూరు

చెప్పింది వినకుంటే...!

ఒకసారి ఏమయిందంటే..

మేమొసారి కర్నాటకలోని శృంగేరి వెళ్లాము. అక్కడ నదిలో పెద్దపెద్ద చేపలున్నాయి. నేనూ తమ్ముడూ వాటిని చూద్దామని మెట్లు దిగి నది దగ్గరికి వెళ్లసాగాము. జారిపడతామని అమ్మానాన్నా పైనుంచి చెబుతున్నా వినలేదు. చివరి మెట్టు వరకూ వెళ్లి చేపల్ని చూశాము. కొద్దిసేపయ్యాక పైకెళ్లాలనే తొందరలో అక్కడున్న పాకుడుబండపై కాలుపెట్టాను. ఇంకేముంది? జర్రున జారి పడ్డాను. కానీ దెబ్బలు తగలకుండా చేతులు కింద పెట్టాను. తర్వాత చీవాట్లు తప్పలేదు.

- టి. దివ్యజ్యోత్స్న, మారేడుపల్లి, సికింద్రాబాద్

మాటలతో ఆట!

ఆధారాలకు తగ్గ ఆంగ్ల పదాల్ని రాసి పట్టికను పూర్తిచేయండి.

ఆధారాలు: అడ్డం: 1. ధరించు 3. బంతి 5. గుడారం 6. లోతు 7. పులుపు 9. తలుపు 11. తపాలా 12. చిన్నకథ

నిలువు: 1. పడమర 2. విశ్రాంతి 3. పక్షి 4. గెంతు 7. ఆగుము 8. వేరు 9. మురికి 10. ధర

- టి. రామకృష్ణ, శ్రీకాకుళం

1			2	✻	3			4
	✻	✻		✻		✻	✻	
	✻	✻		✻		✻	✻	
5				✻	6			
✻	✻	✻	✻	✻	✻	✻	✻	✻
7			8	✻	9			10
	✻	✻		✻		✻	✻	
	✻	✻		✻		✻	✻	
11				✻	12			

చిప్పి ప్రశ్న

గీయలేని గీత?

- శ్రీశైలం, పెద్దచెల్లెడ

సూర్యుడు బరువు తగ్గుతాడా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: కాలం గడిచే కొద్దీ సూర్యుడి బరువు తగ్గుతుందా?

-కె. స్వప్న, 9వ తరగతి, మహబూబ్‌నగర్

జవాబు: సూర్యునిలో ప్రతి సెకనుకు 700 మిలియన్ టన్నుల హైడ్రోజన్ రూపాంతరం చెంది హీలియంగా మారుతుంటుంది. ఫలితంగా కాలం గడిచే కొద్దీ సూర్యుని ద్రవ్యరాశి (mass) తగ్గి తేలికవుతాడు. సూర్యుని అంతరాల్లో జరిగే కేంద్రక సంయోగ చర్య (nuclear fusion) ద్వారా నాలుగు హైడ్రోజన్ పరమాణువులు ఒక హీలియం పరమాణువుగా మారుతుంటాయి. ఈ ఒక్క హీలియం పరమాణువు ద్రవ్యరాశి, నాలుగు హైడ్రోజన్ పరమాణువుల ద్రవ్యరాశి కన్నా తక్కువ. అంటే హైడ్రోజన్ పరమాణువులు కోల్పోయే ద్రవ్యరాశి శక్తిగా మారుతోందన్నమాట.

ఇలా ద్రవ్యం, శక్తిగా మారడాన్ని ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ రూపొందించిన $E=mc^2$ సమీకరణం ద్వారా లెక్కకట్టవచ్చు. ఇక్కడ m కోల్పోయిన ద్రవ్యరాశి అయితే, c శూన్యంలో కాంతి వేగం. ఆ విధంగా ప్రతి సెకనుకు సూర్యుడు ఐదు మిలియన్ టన్నుల బరువు తగ్గిపోతున్నాడు. ఇది మనకు పెద్ద పరిమాణంగా అనిపించినా, సూర్యుని జీవిత కాలంతో పోలిస్తే ఇది దాని ద్రవ్యరాశిలో 0.01 శాతం మాత్రమే!

-ప్రొ॥ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

బుజ్జి ఇల్లు!

ఇంట్లో ప్రత్యేకంగా మీ కోసం ఆడుకోవడానికి మరో ఇల్లు ఉంటే బాగుంటుందిగా! అలాంటి ఇల్లే ఈ కాటేజ్ ప్లేహౌస్. ఇది నిజమైన ఇల్లులాగే ఉంటుంది. ద్వారం, కిటికీలు, వాటికి కర్టెన్లు, లోపల బొమ్మ ఫోను, స్టా, కిచకిచ మనే పక్షులు... అబ్బో ఇలా బోలెడు ఉంటాయి. పదేళ్లలోపు పిల్లలు ఇందులో ఉండచ్చు. పెద్దవాళ్లు వెళ్లాలంటే వంగి దూరాల్సిందే. ఈ ప్లేహౌస్‌ని పూర్తిగా ప్లాస్టిక్‌తో తయారు చేశారు. చుట్టూ అందమైన బొమ్మలున్న గోడలతో ఆకర్షణీయంగా తయారు చేశారు. ధర 250 డాలర్లు.

కొత్త బొమ్మొచ్!

హాయ్! బుజ్జీ!!

దేశంలో..!



ఎత్తయిన స్తంభం ఢిల్లీలోని కుతుబ్‌మీనార్. ఎత్తు 88.4 మీటర్లు.

ముందుచూపు లేనివాళ్లకు ఓటమి తప్పదు.

-థియోడర్ రూజ్వెల్ట్

చదరంగంలో చతురుడే!

64 గళ్ల ఆటలో... 3 ఏళ్ల నుంచే చురుకు... అందుకే మరి... అంతర్జాతీయ స్థాయికి ఎదిగాడు!

చదరంగంలో అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడమే గొప్ప. అందులోనూ పదిహేనేళ్ల కుర్రాడంటే మరీ గొప్ప. అదే సాధించాడు విజయవాడకు చెందిన గొట్టిపాటి విజయ సాయికృష్ణ. విజయవాడ గౌతమ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో పదో తరగతి పూర్తిచేసుకున్న ఈ 15 ఏళ్ల కుర్రాడి ఖాతాలో ఎన్నో జాతీయ, అంతర్జాతీయ విజయాలు ఉన్నాయి. తాజాగా చెన్నయ్‌లో జరిగిన జాతీయ అండర్-15 చెస్ ఛాంపియన్‌షిప్‌లో బాలుర విభాగంలో విజేతగా నిలిచాడు.

మూడో తరగతి నుంచే ఆటలో శిక్షణ తీసుకుంటున్నాడు. ఎనిమిదేళ్ల వయసులోనే సింగపూర్‌లో ఏషియన్ యూత్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించాడు. బడికి వెళుతూనే రోజూ రెండు గంటలు ఆట సాధన చేస్తాడు. సెలవు రోజుల్లో 8 గంటల పాటు ఆడతాడు. చదువులో కూడా చురుకే. పోటీలకు వెళ్లడం వల్ల సగం రోజులే పాఠశాలకు హాజరైనా, మార్కులు మాత్రం 90 శాతంపైనే వస్తాయి. గ్రాండ్‌మాస్టర్ టైటిల్ సాధించాలన్నదే ఇతని లక్ష్యమట.

- తాచినేని శ్రీనివాసరావు, న్యూస్‌టుడే, విజయవాడ

ఇవీ విజయాలు

- 2010లో రెండు ఇంటర్నేషనల్ మాస్టర్ నార్మ్స్ కైవసం. న్యూఢిల్లీ కామన్వెల్త్ చదరంగ ఛాంపియన్‌షిప్ అండర్-14 విభాగంలో రజతం. భువనేశ్వర్ ఎస్‌సీఎస్ అంతర్జాతీయ పోటీలో విజయం.
- 2009 టర్కీలో ప్రపంచ యూత్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం. అదే ఏడాది న్యూఢిల్లీలో ఆసియా యూత్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం.
- 2006 ఇరాన్‌లో ఏషియన్ యూత్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం. అదే ఏడాది జార్జియాలో ప్రపంచ యూత్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం. ముంబైలో కామన్వెల్త్ ఛాంపియన్‌షిప్‌లో రజతం.

పదాల కోట!

తెలుగు ఆధారాలతో ఇంగ్లీషు పదాలు రాయండి.

1. ఎలుక R _ T
2. విశ్రాంతి R _ _ T
3. కుడి R _ _ _ T
4. కుందేలు R _ _ _ _ T
5. గౌరవం R _ _ _ _ _ T
6. సైన్యవిభాగం R _ _ _ _ _ _ T
7. వివరించు R _ _ _ _ _ _ _ T
8. భోజనగృహం R _ _ _ _ _ _ _ T

- తాన్న రవి, ఉద్దపోలు

టంగ్ ట్విస్టర్స్

- Shy shelly says she shall sew sheets.
- Twelve twins twirled twelve twigs.
- Nine nice night nurses nursing nicely.

ఎవరు నేను?

నేను ఆంగ్లంలో 8 అక్షరాల పదాన్ని. నాలో 1,3,5 అక్షరాలు కలిపితే టోపి అని, 4,3,5 కలిపితే పటం అని, 5,3,6,8 కలిపితే నొప్పి అని, 3,6,4 కలిపితే లక్ష్యం అని, 5,6,8 కలిపితే గుండుసూది అని, 1,2,3,6,8 కలిపితే గొలుసు అని అర్థం. ఇంతకీ నేనేవరిని?

- శ్రీచందన, కుప్పం

అంకెలు - అక్షరాలు

కాలిక్యులేటర్‌లో అంకెలను తిరగేసి బోలెడు ఆంగ్ల పదాల్ని సృష్టించవచ్చు. అలాంటివి ఇవిగో!

ఎ. 5335 బి. 77345
సి. 36315

నా ఆటోగ్రాఫ్

లతా మంగేష్కర్
ప్రముఖ గాయని



దారి కనుక్కోండి!

నవ్వుల జల్లులు!

తండ్రి: పిల్లల్ని పెండచం ఎలా అనే పుస్తకం నువ్వు చదువుతున్నావేంట్రా?

కొడుకు: మీరు నన్ను సరిగా పెంచుతున్నారో లేదో తెలుసుకుందామని!

- ఎన్. సోమశేఖర్, పనసపాడు

జవాబులు: దారి కనుక్కోండి: 1. ఉత్తరం 2. దక్షిణం. నవ్వుల జల్లులు: 1. Rat 2. Rest 3. Right 4. Rabbit 5. Respect 6. Regiment 7. Represent 8. Restaurent ఇంగ్లీషు-తెలుగు: 1. SEES 2. SHELL 3. SIEGE 4. Champion

కరెంటు తీగ తెగిపడి...!

నేను చేసిన మంచిపని!

ఒకసారి నేను బడి నుంచి వస్తుంటే బాగా గాలివీచింది. ఆ హోరుగాలికి తోవలో కరెంటు తీగ తెగి రోడ్డుపై పడిపోయింది. అదృష్టవశాత్తూ అక్కడెవ్వరూ లేరు. అది గమనించి నేను వెంటనే అక్కడున్న ఒక అంకుల్‌కు చెప్పాను. ఆయన అక్కడ నిల్చుని, తీగ దగ్గరికి వాహనాలను రానీయకుండా ఆపారు. విషయం తెలుసుకుని కొద్దిసేపటికి కరెంటు వాళ్లొచ్చి ట్రాన్స్‌ఫార్మర్ బంద్‌చేసి విద్యుత్ సరఫరా నిలిపేసి కరెంటు తీగను అక్కడి నుంచి తీసేశారు. తర్వాత అక్కడున్న వారు నన్నెంతో మెచ్చుకున్నారు.

- టి. విష్ణు, 6వ తరగతి, కెనడీస్కూల్, సికింద్రాబాద్

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

పద చిత్రం!

ఇచ్చిన బొమ్మలు, గడుల్లోని అక్షరాల ఆధారంగా పట్టికను పూరించగలరా?

కా			కా	
■		■		■
	వ		■	
	■	■		డ
ము			■	

బి. కమలాకర్, దుద్దెడ

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Luxury = విలాసం, భోగం
- చవులు = రుచులు

ఏమిటివి?

పదాల అమరికను బట్టి మనం తరుచూ వాడే పదబంధాల్ని కనిపెట్టగలరా?

1. న గ్రోవి
2. లున్నుతె

జై కాలభైరవీ!

ఓ ముచ్చట్లైన ఇల్లు. అచ్చయ్య, అచ్చమ్మ అందులో హాయిగా ఉంటున్నారు. ఆ ఇంటి పడమటి గోడ కున్న గూటిలో ఓ చిన్న ప్రతిమ ఉంది. అది కాలభైరవి ప్రతిమ. కాలభైరవి వాళ్ల ఇలవేలుపు. అచ్చమ్మకు ఓ కొడుకు పుట్టాడు. వాడికి బుచ్చిబాబు అని పేరు పెట్టారు.

బుచ్చిబాబు పెరిగి పెద్దవాడయ్యాడు. బుచ్చమ్మ అనే పిల్లను తెచ్చి పెళ్లి చేశారు. కొత్త కోడలు ఇంట్లో కాలు మోపింది. ఆమెకు ముసలి వాళ్లు నచ్చలేదు. 'ఛీఛీ! ఇదేం ఇల్లు? ఇద్దరికి సరిపోయే ఈ ఇంట్లో నలుగురుండటం ఎలా కుదురుతుంది? ' అంటూ సణుక్కుంది.

'సర్దుకుంటే ఈ ఇల్లు ఎందరికైనా సరిపోతుందమ్మా! ఏదైనా కొరతనిపిస్తే మన ఇలవేలుపును ప్రార్థించుకో!' అంది అచ్చమ్మ.

బుచ్చమ్మ పడమటిగూటికేసి చూసి 'కాలభైరవీ!' అంది.

'బాలామణీ! ఏమి నీ కోరిక? ' అంది ఇలవేలుపు.

'ఇక నుంచి ఈ ఇంటి కోడలి మాటే వినాలి నువ్వు' అంది బుచ్చమ్మ.

'ఓ... అలాగే!' అంది కాలభైరవి.

'అయితే వెంటనే ఈ ముసలి వాళ్లని ఇంట్లోంచి బయటికి గెంటెయ్!' అంది బుచ్చమ్మ. కాలభైరవి అచ్చమ్మను, అచ్చయ్యను వీధిలోకి గెంటేసి, భళ్లున తలుపు మూసేసి మాయమైపోయింది.

కాల చక్రం గిర్రున తిరుగుతుంటే బుచ్చమ్మకు రత్నబాబు అనే కొడుకు పుట్టాడు. పెద్దయ్యాక వాడికి రత్నపాపను తెచ్చి పెళ్లి చేశారు. రత్నపాప ఇంట్లో కాలుపెట్టిన మరుక్షణం 'జై కాలభైరవీ!' అంది. 'బాలామణీ! ఏమి నీ కోరిక? ' అంటూ ప్రత్యక్షమైంది కాలభైరవి.

'ఈ రెండు ముసలి కట్టెల్నీ బయటికి నెట్టేయ్!' అంది కొత్తకోడలు. బుచ్చమ్మను, బుచ్చిబాబును వీధిలోకి గెంటేసి, భళ్లున తలుపు మూసింది ఇలవేలుపు.

- కలువకొలను సదానంద

చార్లెస్ డార్విన్ 39 ఏళ్ల పాటు వానపాముల గురించి అధ్యయనం చేశారు.

ఈ నవ్వు ఎవరిదో?

హాయ్! బుజ్జీ!!

అవసరం లేని వస్తువులు కొనేవాడికి అవసరమున్న వాటిని అమ్మాల్సి వస్తుంది.
- మాటియో ఆలేమన్

క్విజ్ ముచ్చటగా మూడు!

1. ఆంధ్ర కవితా పితామహుడు అని ఎవరిని పిలుస్తారు?
2. గాంధీ అంతర్జాతీయ శాంతి బహుమతికి ఇచ్చే నగదు పారితోషికం ఎంత?
3. సుందర్‌బన్స్ జాతీయ పార్కు ఏ రాష్ట్రంలో ఉంది?

ఆవు నెమరు వేసేటప్పుడు రోజుకి సుమారు 40,000 సార్లు దవడలను కదుపుతుంది.

తమాషా ఇంగ్లీష్!

ఎటు నుంచి ఎటు చదివినా ఒకేలా ఉండే palindromes ఇవిగో.

❊Are we not drawn onward to new era?

❊ Degas, are we not drawn onward, no? in union, drawn onward to new eras aged?

అంకెలు - అక్షరాలు

కాలిక్యులేటర్‌లో అంకెలను తిరగేసి బోలెడు ఆంగ్ల పదాల్ని సృష్టించవచ్చు. అలాంటివి ఇవిగో!

53215 5002

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Linguistic = భాషా సంబంధి
- చైతన్యము = ప్రాణము, తెలివి

చిలిపి ప్రశ్న

పండు కాని కాయ?

- జి. సాయిప్రతాప్

ఎవరు నేను?

నేను ఏడు అక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 3,6,7 అక్షరాలు కలిపితే మరియు అని, 5,6, అక్షరాలు కలిపితే మీద అని, 2,6 అక్షరాలు కలిపితే లోపల అని వస్తుంది? ఇంతకీ నేనెవరిని?

– వి. రామకృష్ణ, న్యాల్‌కల్

ఈ హీరో ఎవరు?



చదువుల కలలో జాతీయ రత్నాలు!

పది పన్నెండేళ్ల పిల్లలు... కెమేరా ముందుకు వచ్చారు... చక్కగా నటించారు... అంతేకాదు, ఉత్తమ బాలనటులుగా జాతీయ అవార్డులు కూడా అందుకున్నారు. మరి వారెవరో, వారి సినిమాలేంటో తెలుసుకోవద్దూ!

అన్నదమ్ముల కథ

ఇద్దరు అన్నదమ్ములు చాలా పేదవారు. రోజు గడవడం కోసం అవస్థలు పడతారు. తమనే కాకుండా అమ్మని కూడా పోషించాలి. వీరికో కోరిక ఉంది. అదేంటో తెలుసా? బాగా చదువుకుని పెద్ద ఉద్యోగాలు చేయాలని. ఇది మహారాష్ట్ర పిల్లల సినిమా 'ఛాంపియన్స్' కథ. ఇందులో అన్నదమ్ములుగా నటించిన శంతను రంగ్‌నేకర్, మచ్ఛింద్ర గడ్కర్‌లు ఉత్తమ బాలనటులుగా ఎంపికయ్యారు. నగరానికి వచ్చి బతకలేక పాట్లు పడే సన్నివేశాల్లో చాలా సహజంగా నటించి మన్ననలు పొందారు.

తీరిన కల: హర్ష్ మాయర్

పుట్టి పెరిగింది మురికివాడలో. కానీ దృష్టంతా సినిమాల పైనే. చూడాలని కాదు, నటించాలని! అతడి కల ఇప్పుడు నిజం కావడమే కాదు, వచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని జాతీయ స్థాయిలో శెభాష్ అనిపించుకున్నాడు. అతడే పన్నెండేళ్ల హర్ష్ మాయర్. న్యూఢిల్లీలోని దక్షిణపురి మురికివాడలో హర్ష్ కుటుంబం నివసిస్తోంది. నాన్నది చిన్న వ్యాపారం. ఆరేళ్ల వయసులోనే హర్ష్, నాన్న దగ్గరకి వెళ్లి 'సినిమాల్లో నటిస్తా' అన్నాడు. అయితే ముందు డ్యాన్సులు అవీ నేర్చుకో అన్నాడు నాన్న. అప్పటి నుంచి టీవీ రియాల్టీ షోలకి, డాన్స్ పోటీలకి హాజరై గుర్తింపు తెచ్చుకున్నాడు. చివరికి 'ఐ యామ్ ఎ కలాం' హిందీ సినిమాలో పాత్ర దక్కింది. ఇందులో చదువుకోవాలని తపించే పిల్లాడిగా బాగా నటించాడు. ఇందులో హర్ష్ పేరు ఛోటూ. చాలా పేదవాడు. దాబాలో పనిచేస్తుంటాడు. అబ్దుల్ కలాంలా గొప్ప వ్యక్తిని కావాలని కల. దాబాకి ఒకరోజు గొప్పింటి పిల్లాడు వస్తాడు. ఇద్దరూ స్నేహితులైపోతారు. ఆ పిల్లాడు పుస్తకాలు తెచ్చి ఛోటూకి ఇస్తుంటాడు. ఛోటూ చదువుకున్నాడా, తర్వాత ఏం చేశాడనేదే కథ. ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ లాస్ ఏంజిల్స్‌లో ఈ సినిమా ఆడియన్స్ ఛాయిస్ అవార్డు కూడా గెలుచుకుంది. ప్రిన్స్ విలియం ప్రత్యేకంగా ఈ సినిమాని అడిగి మరీ చూశారు.

చదువు కోసం...

ఒక గ్రామంలో బాజాలు వాయించే వారి కుటుంబంలో పుడతాడు ఓ పిల్లాడు. వాళ్ల నాన్న ఆ ఊళ్లో జరిగే కార్యక్రమాలకి బ్యాండు వాయిస్తుంటాడు. తన లాగే తన కొడుకుని చేయమంటాడు. కానీ ఆ పిల్లాడికి చదువుకోవాలని కోరిక. నాన్న ఒప్పుకోడు. అమ్మ మాత్రం కొడుకుని చదివించాలనే నిర్ణయించుకుంటుంది. చివరికి ఆ పిల్లాడు ఏమయ్యాడు? ఈ కథతో వచ్చిన మరాఠీ చిత్రం 'బాబూ బ్యాండ్ బాజా'. ఇందులో మహారాష్ట్రకు చెందిన వివేక్ చబుకశ్వర్ నటించాడు. నటనతో మెప్పించి అవార్డు సాధించాడు.

సినిమాలతో పదాలు!

ఖాళీల్లో సినిమా పేర్లు నింపి జాతీయాలను పూర్తి చేయగలరా?

1. [ ][ ] విడుపు
2. [ ][ ] భోగం
3. [ ][ ] మీద సాము
4. కడిగిన [ ][ ]
5. కొంగు [ ][ ][ ]
6. నల [ ][ ] పాకం
7. [ ][ ] రథం
8. [ ][ ] గాలం

- టేకి రామకృష్ణ, పొందూరు

కవలలేవీ?

-శ్రీనివాస్

అంకెల పిరమిడ్

ఇక్కడ పిరమిడ్ ఆకారంలో ఉన్న గడులను చూశారు కదా. ఖాళీ గడుల్లో సరిపోయే సంఖ్యలను నింపాలి. పైన ఉండే ప్రతి సంఖ్య దాని కింద ఉండే రెండు అంకె మొత్తానికి సమానమవుతుంది.



బొమ్మల్లో సినిమా!

బొమ్మలతో ముడిపడి ఉన్న తెలుగు సినిమాల పేర్లను కనుక్కోండి!



సమాధానం: సినిమారంగుల్లో చదువు: 1. ఆట 2. బంధం 3. కళ్లు 4. కుళ్లు 5. బంగారం 6. భక్తి 7. ఇష్టం 8. ఆడు

సినిమాలు: 1. ఆప్తుడు 2. కిట్టీ 3. కళ్లు చెదరాలి 4. రంగులరాట్నం 5. బంగారు పాప 6. ఇంటి దొంగ 7. అల్లరి బుల్లోడు 8. ఆడుతూ పాడుతూ

అంగుళాలు-అక్షరాలు: ఎ. SIZES బి. ZOOS

ఒకసారి ఏమయిందంటే.. నాన్న చారవతో బడిబాట!

మా అపార్ట్‌మెంట్‌లో ఉండే వాచ్‌మెన్ వాళ్ల పాప ఒకటో తరగతి చదువుతూ మధ్యలోనే బడి మానేసింది. ఆ పాపకు ఒక తమ్ముడున్నాడు. అతన్ని ఎత్తుకోవడానికి వాళ్ల అమ్మ స్కూలు మాన్పించింది. ఈ సంగతి మా నాన్నకు చెప్పా. నాన్న వాచ్‌మెన్‌తో మాట్లాడి వాళ్ల పాపను మళ్లీ మా బడిలో చేర్పించి, కొంత డబ్బు సాయం చేశారు. నాకు చాలా సంతోషం కలిగింది. ఇప్పుడు ఇద్దరం కలిసి రోజూ బడికి వెళుతున్నాము. మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ అయ్యాం.

- టి. జాహ్నవి, 3వ తరగతి, శ్రీసాయి విద్యాలయా, హైద్రాబాద్

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్ బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

చింటూగాడి బొమ్మ కథ!

మెదడుకు మేత



చింటూగాడికి వాళ్ళ నాన్న రంగు పెన్సిళ్లు కొని, ఒక మంచి దృశ్యాన్ని ఇచ్చి ఆ బొమ్మకు రంగులు వేయమన్నాడు. మన చింటూగాడు మహా చిలిపిలెండి. వాడిష్టం వచ్చిన రంగుల్ని వేశాడు. వాడు వేసిన ప్రకారం ఆ బొమ్మ ఇలా తయారైంది. అందులో మంచు ఎర్రగా ఉంది. గడ్డి నల్లగా ఉంది. ఆకాశం బ్రౌన్‌గా ఉంది. రక్తం తెల్లగా ఉంది. మసి ఆకుపచ్చగా ఉంది. ఇలా బొమ్మ వేసి వాడు వాళ్ళ నాన్నకు చూపించి 'ఇప్పుడు మట్టికి ఏ రంగు వేయను? ' అని అడిగాడు. వాళ్ళ నాన్న ఆ బొమ్మను చూసి, వాడు వేసిన రంగుల్లో కూడా ఒక వరస ఉందని కనిపెట్టాడు. మరి చింటూ సృష్టించిన ప్రపంచంలో మట్టికి ఏ రంగు వేయాలో చెప్పగలరా?

జ: మట్టికి నీలం రంగు వేయాలి. చింటూ బొమ్మలో మంచు ఆకాశం ఆకుపచ్చ రంగు వేయాలి. మసి ఎర్రగా ఉండాలి. రక్తం నల్లగా ఉండాలి. గడ్డి తెల్లగా ఉండాలి.



సూక్ష్మజీవుల సంగతేంటి?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: హాని కలిగించే బ్యాక్టీరియా, వైరస్ ఒకరి నుంచి మరొకరికి సంక్రమిస్తాయి కదా! మేలు చేసేవి కూడా ఇలా సంక్రమిస్తాయా?

- బి. ప్రణీత్ రెడ్డి, గుత్తి (అనంతపురం)

జవాబు: హాని కలిగిస్తున్నామా, మేలు చేస్తున్నామా అనే విషయం ఆయా సూక్ష్మజీవులకు తెలీదు. వాటి మానాన అవి జీవిస్తుంటాయి. ఇక ఒకరి నుంచి ఒకరికి సంక్రమించడం అనేది వాటి జీవన విధానంలో ఒక భాగమే. సాధారణంగా మనం ప్రమాదాన్నే గుర్తిస్తాము కానీ మేలును కాదు. పెరుగు తింటున్నప్పుడల్లా మనం ఈస్ట్ బ్యాక్టీరియాను తలుచుకోము. ఏ దగ్గో, జ్వరమో వస్తే అందుకు కారకమైన సూక్ష్మజీవుల గురించి ఆరా తీస్తాము. మొత్తానికి హానిచేసేవైనా, మేలు చేసేవైనా అవి ఒకరి నుంచి ఒకరికి చేరుతూనే ఉంటాయి.

-ప్రొ॥ ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; రాష్ట్రకమిటీ, జనవిజ్ఞానవేదిక

హాయ్! ఓజీ!!

ఎత్తయిన వంతెన ఫ్రాన్స్‌లోని మిలావ్. ఎత్తు 100 అడుగులు, పొడవు 2.46 కి.మీ

ప్రపంచంలో!

నోరు మెదపని చీమకంటే మంచి బోధకుడు ప్రపంచంలో లేడు.
- బెంజమిన్ ఫ్రాంక్లిన్

నా ఆటోగ్రాఫ్

క్రికెటర్ ధోని

టంగ్ ట్విస్టర్స్

Come, come,
Stay calm, stay calm,
No need for alaram
It only hums,
It doesnot harm.

ఎవరు నేను?

నేను 6 అక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 4,5 అక్షరాలకు మీద అని, 1,4,5,6 అక్షరాలకు పాట అని, 5,4 అక్షరాలకు కాదు, 6,4 కలిపితే వెళ్లు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- **డి. సాయిప్రసాద్,** పాతగాజువాక

పొడుపు కథలు

1. ముళ్ల రాక్షసికి మూడు వేల పగడాలు
2. మామా మామా అంటే దగ్గరికి వస్తాడు, తాతా తాతా అంటే దూరంగా పోతాడు

చిన్నారి తెచ్చిన చైతన్యం!

పేదింటి అమ్మాయి కథ... అందరికీ నచ్చింది... ఉత్తమ బాలల చిత్రంగా... జాతీయ అవార్డు గెలిచింది... ఆ సినిమా కబుర్లు తెలుసుకుందామా!

చిన్న పిల్లలెవరైనా సరే, ఆటపాటలతో కాలక్షేపం చేస్తారు. కానీ ఒకమ్మాయి మాత్రం తన చుట్టూ పరిసరాలను, పరిస్థితులను కూడా మార్చగలిగింది. ఆ అమ్మాయి కథతో తీసిన కన్నడ సినిమా 'హెజ్జెగలు' ఉత్తమ బాలల చిత్రంగా జాతీయ అవార్డు అందుకుంది.

పట్టుమని పదేళ్లయినా లేని చైత్ర చాలా చురుకైన అమ్మాయి. పెద్ద కళ్లు. ఆ కళ్లలో వెలుగు. అన్నింటినీ ఆసక్తిగా గమనిస్తూ ఉంటుంది. నిశితంగా పరిశీలిస్తూ ఉంటుంది. వాళ్లది పాపం చాలా పేద కుటుంబం. చైత్రకి చదువంటే చాలా ఇష్టం. అందుకనే పట్టుపట్టి బడిలో చేరుతుంది. బడికెళ్లే దారిలో కనిపించే దృశ్యాలన్నీ ఆ చిన్ని బుర్రలో ఎన్నో సందేహాలు రేకెత్తిస్తూ ఉంటాయి. వీటికి తోడు ఇంట్లో పరిస్థితులు కూడా అంతంత మాత్రమే. నాన్నేమో ఏదీ పట్టించుకోడు. బాధ్యత లేకుండా బలాదూర్ తిరుగుతుంటాడు. పూట గడవడం కూడా కష్టంగానే ఉంటుంది. అందరిలా ఆడుతూ పాడుతూ గడిపేస్తే చైత్ర గురించి చెప్పనే అక్కర్లేదు. ఇటు ఇంట్లో, అటు ఊళ్లో పరిస్థితుల్లో మార్పు తేడానికి తన వంతు ప్రయత్నం చేస్తుంది. ఆమె అమాయకమైన ప్రశ్నలు, చేతలకు మరికొందరు తోడవుతారు.

చిన్న పిల్ల దృష్టికోణం లోంచి కథను చక్కగా నడిపిస్తాడు దర్శకుడు పి.ఆర్. రామ్‌దాస్ నాయుడు. ఇందులో చైత్ర పాత్రలో బేబీ ప్రకృతి ప్రసాద్ నటన అందరినీ ఆకట్టుకుంటుంది. బసంత్‌కుమార్ పాటిల్ ఈ సినిమాని నిర్మించారు.

'హెజ్జెగలు' సినిమా ఇంతకు ముందే లక్నోలో జరిగిన అంతర్జాతీయ బాలల చలన చిత్రోత్సవాల్లో కూడా ఉత్తమ ద్వితీయ చిత్రంగా ఎంపికై లక్ష రూపాయల నగదు బహుమతి గెలుచుకుంది. ఇందులో 27 దేశాల నుంచి మొత్తం 160 చిత్రాలు పోటీపడ్డాయి.

నిజాయితీకి మెప్పు!

నేను చేసిన మంచిపని!

ఓసారి మా నానమ్మ పది రూపాయలు ఇచ్చి మూడు గుడ్లు తెమ్మంది. మూడు గుడ్లు తొమ్మిదిరూపాయలు. కొట్టాయనకి పది రూపాయలు ఇచ్చాను. ఆయన మూడు గుడ్లు ఇచ్చి ఒక నాణెం నా చేతిలో పెట్టాడు. అది రూపాయే అనుకుని చూడకుండా వచ్చేశాను. దారి మధ్యలో చూసుకుంటే అది రూపాయి కాదు అయిదు రూపాయలు. వెంటనే కొట్టు దగ్గరికి వెళ్లి విషయం చెప్పి అయిదు రూపాయలు ఇచ్చి రూపాయి తీసుకున్నాను. ఆ కొట్టతను నా నిజాయితీకి ఎంతో మెచ్చుకున్నాడు.

- **సీహెచ్ జయేంద్ర,** కవతరగతి, అంబుగాం

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

నవ్వుల జల్లులు!

కొడుకు: నాన్నా! నాకో తబలా కొనివ్వవా?
తండ్రి: వద్దురా, ఎప్పటిపడితే అప్పుడు వాయిస్తూ విసిగిస్తావు.
కొడుకు: లేదు నాన్నా, అస్తమానూ వాయించను. మీరు పడుకున్న తరువాత వాయిస్తా!
- **ఎన్. శ్రీనివాసు,** కాకినాడ

రోగి: డాక్టర్ గారూ! మా పక్కింటి వాళ్లు ఫ్రిజ్ కొన్నారండి.
డాక్టర్: అయితే నన్నేం ఏం చేయమంటారు?
రోగి: మీరే కదా కడుపు మంటగా ఉంటే రమ్మని చెప్పారు!
- **పి. వంశీకృష్ణ,** పనసపాడు

పదాల తమాషా!

ప్రతి వాక్యంలోని ఖాళీల్లో ఒకే పదం సరిపోతుంది. మరి కనుక్కోగలరా?

1. మా ☐☐ య్య ☐☐ మాట తప్పడు.
2. చెరకు ☐☐ తెమ్మంటే అంత ర ☐☐ ఎందుకు?
3. గ్లాసులోని ☐☐ నేల ☐☐ అయ్యాయి.
4. ☐☐ రీష్ ఆనందం ☐☐ రాన్ని అంటింది.
5. అతని నెల రా ☐☐ లక్షకు పై ☐☐ ఉంటుంది.
6. వే ☐☐ పద్యాలు ☐☐ ము నేర్చుకుందామా?

- **టేకి రామకృష్ణ,** పొందూరు

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Link canals = పిల్ల కాలువలు
- చెర = కారాగారము

చిత్రప్రశ్న

శరీరంలో ఉండని కీలు?

- **కస్సా శివ స్రవంతి,** మహబూబ్‌నగర్

చెప్పుకోండి చూద్దాం!

Weekలో రెండుసార్లు వచ్చి, Yearలో ఒకసారే వచ్చేది ఏమిటి?

7 తేడాలు కనుక్కోండి



-శ్రీనివాస్

ఈ కళ్లు దేనివి?

గంతలు కట్టు... బంతిని కొట్టు!

రెండు క్రికెట్ బంతులు, ఒక బల్లా ఉంటే కొందరు పిల్లలు ఈ ఆట ఆడుకోవచ్చు. ఓ బల్లపై ఒక బంతిని పెట్టాలి. ఆడే పిల్లాడు బల్లకి కొంత దూరంలో రెండో బంతితో నిల్చుంటాడు. బల్లపై బంతి ఎక్కడుందో చూసుకోగానే అతడి కళ్లకి మిగతా వాళ్లు గంతలు కడతారు. అప్పుడు అతడు ఆ బల్లపై ఉండే బంతికి తగిలేలా తన చేతిలోని బంతిని విసరాలి. అలా అలా అయిదుసార్లు ప్రయత్నించవచ్చు. ఇలా అందరూ ఒకరితర్వాత ఒకరు చేసి బంతికి తగిలినప్పుడలా ఒకో మార్కు పొందుతారు. ఎవరికి ఎక్కువ మార్కులొస్తే వాళ్లేగా విజేత?



ఈ హీరో ఎవరు?



పద చిత్రం!

పక్కనున్న బొమ్మలు, గడుల్లోని అక్షరాల ఆధారంగా పట్టికను పూరించగలరా?



వి			కు	
	✸	✸		✸
హం		✸	✸	పా
✸		✸	✸	
	ట			✸

జవాబులు: ఎడమనుంచి: Strong మరియు **తమాషా:** 1. తెగ 2. గడ 3. మాట 4. తరు 5. బుగ 6. మరు **మాటలు కథలు:** 1. చేప 2. మరణం **పొడుపుకథలు:** 1. తేనె 2. మరణం **E చిత్రం:** కుక్క **ఈ చిత్రం ఎవరు:** పిల్లి **పదసంపద:** రహదారులు, బహుమతులు, రాయి, పిల్లి, మామిడి, పిల్లి, మామిడి, పిల్లి, మామిడి, పిల్లి, మామిడి, పిల్లి, మామిడి, పిల్లి, మామిడి **7 తేడాలు కనుక్కోండి:** తెల్లగా, మామిడి పండు, పిల్లి, పిల్లి, పిల్లి, పిల్లి, పిల్లి, పిల్లి, పిల్లి, పిల్లి, పిల్లి, పిల్లి, పిల్లి, పిల్లి, పిల్లి, పిల్లి **ఈ కళ్లు దేనివి?** ఉడుత

హాయ్! ఓజీ!!

ముచ్చటగా మూడు! క్విజ్

1. ఒలింపిక్స్‌లో వ్యక్తిగత పతకం సాధించిన మొదటి భారతీయురాలు?
2. రెండు ఆస్కార్‌లు పొందిన తొలి భారతీయుడు?
3. మన జాతీయ జలచరం ఏది?

చీకట్లోనే నక్షత్రాలు కనబడతాయి. అలాగే విచారంలోనే సత్యాలు గోచరిస్తాయి.

- హోవిస్

నత్తగుల్లలకి నోటిలో సుమారు 25,000 పళ్లు ఉంటాయి.



Eవేంటి?

తెలుగు ఆధారాలతో ఇంగ్లీషు పదాలు కనుక్కోండి.

1. రాణి			EE	
2. బుగ్గ			EE	
3. గొర్రె			EE	
4. ఆకుపచ్చ			EE	
5. ఊడ్చు			EE	
6. తియ్యని			EE	
7. సంతోషం			EE	
8. వేగం			EE	
9. ఓ భాష			EE	

- రాగం కనకభాస్కర్రావు, అంగర

అక్కచెల్లెళ్ల గడ్డు ప్రశ్న!

ఓ కుర్రాడు ఒక పాపని 'నీకెంతమంది అక్క చెల్లెళ్ళు?' అనడిగాడు. దానికా పాప ఒక చిక్కు లెక్క చెప్పింది. 'మేం ఆరుగురు అక్కచెల్లెళ్ళం. ఒక్కొక్కరికీ నాలుగేళ్ళ తేడా ఉంది. మా చిట్టి చెల్లాయి వయసు కన్నా మా పెద్దక్క వయసు మూడు రెట్లు. ఇప్పుడు మా అందరి వయసులు ఎంతో చెప్పు చూద్దాం' అంది. ఆ కుర్రాడు బిక్క మొహం వేశాడు. మీరలా వేయకుండా చెప్పగలరేమో ప్రయత్నించండి.

మెదడుకు మేత!

జ: ఇంటర్వ్యూకి వెళ్ళిన 10 మంది అమ్మాయిలు. వాళ్ళ వయసులు 18, 14, 10, 22, 26, 30.

ఏమిటివి?

పదాల అమరికను బట్టి మనం తరుచూ వాడే పద బంధాల్ని కనిపెట్టగలరా?

1

2

నవ్వుల జల్లులు!

టీచర్: నాలుక తడిగా ఎందుకు ఉంటుంది?

వెంగళప్ప: నిప్పులాంటి నిజాలు మాట్లాడేటప్పుడు కాలకుండా ఉండటానికి!

టీచర్: మేఘాలు, మేఘాలు రాసుకున్నప్పుడు ఉరుములు వస్తాయి?

వెంగళప్ప: మరి వాటికి రాసుకోవడానికి బలపాలు ఎక్కడి నుంచి వస్తాయి?

- జి. అదేల తబస్సుమ్, పులివెందుల

అంతరిక్ష యాత్రలో... అలసిపోయానర్రా!

పందొమ్మిదేళ్లు... 25 ప్రయాణాలు... అన్నీ అంతరిక్షానికే... అదే ఎండీవర్ వ్యోమనౌక... తన కథేంటో తనే చెబుతోంది!

హలో... హలో, స్పష్టంగా వినిపిస్తోందా? నేను అంతరిక్షం నుంచి మాట్లాడుతున్నాను. ఎండీవర్ అనే నేనెవరో చెప్పాలా? ఫొటో చూసి పోల్చుకున్నారా? 350 కిలోమీటర్ల దూరంలో ఉన్నాను. ఎండీవర్‌ని! అంటే అంతరిక్ష నౌకనన్నమాట. నాసా వాళ్లయితే నన్ను స్పేస్ షటిల్స్ అంటారు. భూమికి, రోదసికి మధ్య తిరుగుతూ ఉంటాను. రాకెట్‌లాగా పైకి దూసుకుపోయి, విమానంలాగా భూమికి దిగిపోగలను. ఇంతకీ ఎంతకాలం నేను రోదసిలోకి వచ్చానో తెలుసా? నేనిక రిటైరైపోతున్నా. మొన్న నేను భూమి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న దృశ్యాలను టీవీలో చూసే ఉంటారుగా? అదే నా ఆఖరి ప్రయాణం. ప్రస్తుతం నేను భూమి నుంచి 350 కిలోమీటర్ల దూరంలో ఉన్నాను. అందులో ముఖ్యమైన పరిశోధనాగారాన్ని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం, దగ్గర ఉన్నాను. నన్ను కాలి కరాన్ని పట్టుకుని తిరిగి వచ్చేస్తా. ఈ ఆటలో నేను ప్రయాణాలు చేయక్కర్లేదు. నన్ను కాలి పోర్నియా సైన్స్ సెంటర్ మ్యూజియంలో ఉంచుతారు. అక్కడికి వచ్చే సందర్శకుల ముందు గర్వంగా నిలబడతా తెలుసా? నిజానికి నాకెంత సంబరంగా ఉందో! నేను తొలిసారిగా 1992 మేలో రోదసిలోకి దూసుకుపోయా. అప్పట్నుంచి ఇప్పటి వరకూ 25 సార్లు అటూ ఇటూ ప్రయాణించా. ఎన్నెన్ని సేవలు మనుషుల్లో సామగ్రిని కూడా రవాణా చేశా. అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించడానికి ఎంతో తెలుసా? అసలు అంతరిక్షంలో ఉండే హబుల్ టెలిస్కోప్‌ద్వారానే పంపించారు. అలాగే అంతరిక్షంలో పాడైపోయినప్పుడు మరమ్మతులు చేయడానికి వ్యోమగాముల్ని నేనే తీసుకువెళ్లా మరి! సుమారు రెండు బిలియన్ డాలర్లకు మించిన ఖర్చుతో రూపొందించిన నా గురించి బోలెడు విశేషాలు ఉన్నాయి. నాకు పేరు పెట్టింది అమెరికా మీలాంటి చిన్నారులే. అప్పట్లో ఫొటో మొత్తం మీద స్కూలు పిల్లలందర్నీ పోటీ పెట్టి పేరు సూచించమన్నారు. ఎవరికి చాలా మంది సూచించిన పేరే నాకు పెట్టారు. తెలుసా? జేమ్స్‌టుక్ గుర్తుగానే నాకు నావికుడు 1768లో అనే గొప్ప పేరు పెట్టారు. ఆ ప్రయాణం ఓడ తొలి ప్రయాణం వల్లనే సూర్యుణ్ణి, చంద్రుణ్ణి, గ్రేట్ బ్యారియర్ రీఫ్ ప్రదేశాల అంతరిక్ష నౌకనన్నమాట. ఓడలో, నేను ఎండీవర్ అని పేరు పెట్టారు. ఇక నేను రిటైరైపోయినా నన్ను కదూ! ఇక ఉంటానేం మరి!!

తమాషా ఇంగ్లీష్!

ఎటు నుంచి ఎటు చదివినా ఒకేలా ఉండే palindromes ఇవిగో.

* desserts, i stressed!
* devil never even lived.
* did mom pop? mom did.

ఎవరు నేను?

నేను ఆరక్షరాల పక్షిని, నాలో 1,5,6 కలిపితే కుండ అని, 3,2,6 కలిపితే ఎలుక అని 6,5,1 కలిపితే పైన అని, 2,3,6 కలిపితే కళ అని వస్తుంది. ఇంతకీ నేనెవరని?

- సీతిని సాయివినయ్, పాతగాజువాక

ఆశాభోంస్లే ప్రముఖ గాయని

నా ఆటోగ్రాఫ్

చిలిపి ప్రశ్న

మండే ముందు ఏమొస్తుంది?

– బి. రాగదీపిక, పార్వతీపురం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Loophole = లొసుగు
- చెంగావి = అందమైన ఎరుపు రంగు

హీరోలెవరు?

కింది బొమ్మలో ఇద్దరి హీరోల ముఖాలు కలిసి ఉన్నాయి. వారెవరో కనుక్కోండి.

గుమ్మంలో గొలుసు!

ఒకసారి ఏమయిందంటే..



ఒకసారి నేను మా స్నేహితురాలి ఇంటికి వెళ్లాను. అప్పుడు వాళ్లు ఇంట్లో లేరు. గుమ్మంలో ఒక బంగారు గొలుసు కనిపించింది. దానిని తీసుకుని ఇంటికి వచ్చేశాను. రెండు రోజుల తరువాత నా స్నేహితురాలు స్కూలుకి వచ్చింది. సరిగ్గా మాట్లాడకుండా నిరుత్సాహంగా కనిపించింది. ఏమి జరిగింది అని అడిగితే 'నా మెడలోని బంగారు గొలుసు కనిపించడం లేదు, అమ్మానాన్నా తిడుతున్నారు' అని చెప్పింది. స్కూలు అయిపోయిన తరువాత మా ఇంటికెళ్లి నాకు దొరికిన గొలుసుని తీసుకెళ్లి ఆమెకి చూపించి, మీ గుమ్మం ముందే దొరికిందని చెప్పాను. పోయిన వస్తువు దొరికినందుకు వాళ్లమ్మ నాన్నా చాలా సంతోషించారు.

- కె. సుస్మిత, 7వతరగతి, జగిత్యాల

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

జవాబులు: Eవంటి?: 1. Queen 2. Cheek 3. Sheep 4. Green 5. Sweep 6. Sweet 7. Cheer 8. Speed 9. Greek

ఏమిటివి: 1. తేనెనూనె 2. తుమ్మెద

2. ఒకేబుట్ట 3. ఇద్దరిలో ఒకరు: బంగారు, రెండు బంగారు: Parrot

1. అమ్మానాన్నలు 2. అమ్మవారి ముక్కు

కోస్తే రంగు మారనేల?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: ఆపిల్ పండును ముక్కలుగా కోసిన కాసేపటికి వాటి రంగు బ్రౌన్‌గా మారుతుంది. ఎందుకు?

-కె. వెంకోబరావు, 10వ తరగతి, కావలి (నెల్లూరు)

జవాబు: ఆపిల్ పండులో 'టానిక్ యాసిడ్' అనే రసాయనిక ద్రవం ఉంటుంది. మనం ఆపిల్ పండును ముక్కలుగా కోసినప్పుడు ఆ భాగాలకు గాలి తగులుతుంది కదా? అప్పుడు వాటిలోని టానిక్ యాసిడ్‌కి, గాలిలోని ఆక్సిజన్‌కి మధ్య రసాయనిక చర్య జరుగుతుంది. ఫలితంగా పాలీఫినాల్స్ (poly phenols) అనే పదార్థం ఏర్పడుతుంది. ఆక్సీకరణం (Oxidation) అనే ఈ చర్య వల్ల ఏర్పడే పాలీఫినాల్స్ బ్రౌన్ రంగులో ఉంటాయి. అందువల్లే ఆపిల్ ముక్కలు ఆ రంగులోకి మారతాయి. అలా రంగు మారకుండా ఉండాలంటే కోసిన భాగంపై నిమ్మరసం చల్లాలి. ఇందులో ఉండే సిట్రిక్ యాసిడ్ ఆపిల్ పండులో ఉండే టానిక్ యాసిడ్‌పై పొరలాగా ఏర్పడి ఆక్సీకరణం జరగకుండా అడ్డుకుంటుంది.

-ప్రొ॥ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

హాయ్! ఓజోన్!!

ఆవశ్యకతే అన్ని ఆవిష్కారాలకు మూలం.
-బెంజమిన్ ఫ్రాంక్లిన్



ప్రపంచంలో!
పొడవైన గుహ అమెరికాలో ఉన్న మమ్మూత్. పొడవు 560 కిలోమీటర్లు.

టంగ్ ట్విస్టర్స్!

* The blue blue bird blinks.
* Fat Frogs flying past fast.
* The boot black bought the black boot back.

నా ఆటోగ్రాఫ్

రాణి ముఖర్జీ
హీరోయిన్

పొడుపు కథలు

1. ఇంటి మధ్యలో పొట్టివాణ్ని నిలబెడితే ఇంటి నిండా వాడి నీడే?
2. పుట్టడం పొడవుగా, పెరగడం పొట్టిగా?

అంకెల పిరమిడ్

ఇక్కడ పిరమిడ్ ఆకారంలో ఉన్న గడులను చూశారు కదా. ఖాళీ గడుల్లో సరిపోయే సంఖ్యలను నింపాలి. పైన ఉండే ప్రతి సంఖ్య దాని కింద ఉండే రెండు అంకె మొత్తానికి సమానమవుతుంది.

- ప్రమోద వేమూరి, హైద్రాబాద్



ఒక ఇల్లు...
ఒక మహిళ...
యాభై పులులు,
సింహాలు...
నమ్మలేకపోతున్నారా?
అయితే చదవండి!

సింహాలు... పులులు... ఆమె ముందు పిల్లులు!

మనం పులినో, సింహాన్నో చూడాలనుకుంటే జంతు ప్రదర్శనశాలకెళ్లి అల్లంత దూరం నుంచి చూస్తాం. అవి బోనుల్లోనో, ఎన్‌క్లోజర్స్‌లోనో ఉన్నా బెదురుబెదురుగా వెళ్తాం. కానీ ఒకామె ఏకంగా యాభై పులులు, సింహాలతో కలిసి జీవిస్తోంది. వాటికి ఎన్నో సపర్యలు చేస్తోంది. అవి ఆమె దగ్గర పెంపుడు కుక్కల్లా ఉంటాయి. ఇంతకీ ఎక్కడో తెలుసా? జర్మనీలో. ఆమె పేరు రెజీనా హాఫ్‌మన్. ఈ యాభై మూడేళ్ల మహిళకు అవంటే ఎంత ఇష్టమో. వాటి బాగోగులు చూసుకుంటూ బతికేస్తోంది. క్రూర మృగాలతో ధైర్యంగా జీవిస్తున్న ఈమెను 'సింహాల రాణి' అని పిలుస్తారు.

ఇవి ఆమె దగ్గరకి ఎలా వచ్చాయి? ఇవన్నీ జర్మనీలో ఉన్న ఓ జంతు ప్రదర్శన శాలకు చెందినవే. అక్కడ ఉండే కొన్ని పులులు, సింహాలు చనిపోయినప్పుడు వాటి పిల్లల్ని చూసి రెజీనాకి జాలేసింది. జూ అధికారులతో మాట్లాడి వాటిని ఇంటికి తెచ్చుకుంది. అలాగే కొన్ని తమకు పుట్టిన పిల్లల్ని ఎందుకనో పట్టించుకోవడం మానేస్తాయి. అలాంటి సందర్భాల్లో కూడా ఆ పిల్లల్ని రెజీనా తెచ్చుకుంది. ఇలా ఒకటి రెండు కూనలతో మొదలైన సంఖ్య క్రమేణా పెరిగిపోయింది. వాటికి పాలు పట్టడం, మాంసం పెట్టడం, స్నానం చేయించడం, ఆడించడం ఇలా ఆమెకు వాటితోనే లోకం. అనారోగ్యంగా ఉంటే వాటిని ఆసుపత్రికి తీసుకెళ్లి బాగయ్యాక తెచ్చుకుంటుంది. అవి బాగా బలిష్టంగా, ఏపుగా ఎదిగాక జూ అధికారులకి అప్పగిస్తుంది.

'క్రూర మృగాలతో ఉండటానికి నాకేం భయంగా ఉండదు. అవి చిన్నప్పుడు పిల్లి పిల్లల్లాగే ఉంటాయి. మచ్చికైతే అవి చూపించే ప్రేమని మరిచిపోలేం' అంటుంది రెజీనా సంతోషంగా. వీటికి రోజూ పాలు కాకుండా కనీసం ఆరు కిలోల మాంసం వంతున అవసరమవుతుంది. వాటి పోషణకు నెలకు సుమారు లక్ష రూపాయలు ఖర్చవుతున్నా అదేమీ ఆమెకు పట్టదు. ఎందుకంటే వాటిని ప్రేమిస్తోంది మరి!

ఏమిటిది?

అమెరికాలో ఏడాదికి 17టన్నుల బంగారాన్ని కేవలం పెళ్లి ఉంగరాల కోసమే వినియోగిస్తున్నారు.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Literacy = అక్షరాస్యత
- చెంగలువ = ఎర్ర కలువ

చిలిపి ప్రశ్న

ముక్కుకి రాసుకోలేని విక్స్?
- ఎ. శ్రీలక్ష్మి, లింగాపురం

అక్కడి వాళ్లతో ఆనందంగా...!

నా పుట్టిన రోజునాడు ఏదైనా మంచి పనిచేయాలనుకున్నా. అప్పుడు నాకో ఆలోచన వచ్చింది. అదేంటంటే... మా ఇంటికి కొద్ది దూరంలో ఒక మురికవాడ ఉంది. అక్కడ చాలా పేదపిల్లలు కనిపిస్తారు. నాన్నా నేనూ కలిసి స్వీట్ బాక్స్‌తో పాటు కొన్ని తినుబండారాలు తీసికెళ్లి అక్కడి పిల్లలకు పంచి పెట్టాము. వాటిని తిని ఆ పిల్లలెంతో సంతోషించారు. ప్రతీసారీ నా పుట్టినరోజును ఇలాగే చేయాలనుకున్నాను.

- టి. సుష్మ, 2వ తరగతి, కె.పి.హెచ్.బి. హైదరాబాద్

నవ్వుల జల్లులు!

టీచర్: నేను నీకు రెండు కుక్కలిచ్చాను. మళ్లీ రెండిచ్చాను. ఇపుడు మొత్తం ఎన్ని కుక్కలు నీ దగ్గర ఉన్నట్టు?

టింకు: 5 కుక్కలు

టీచర్: అదెలా?

టింకు: ముందే మా ఇంట్లో ఒకటుంది గనుక...!

- కె. సరిత, ఇల్లంతకుంట

ముందేంటి?

తెలుగు పదాలకు తగ్గ ఆంగ్ల పదాల్ని రాయండి.

1. బాతు			CK
2. గడియారం			CK
3. తాళము			CK
4. నలుపు			CK
5. రాయి			CK
6. కర్ర			CK
7. వెనుక			CK
8. పరిశీలన			CK
9. మెడ			CK
10. ఇటుక			CK

- యం. సురేఖ, సి.మోహన, శ్రీకాళహస్తి

జవాబులు: చుంగుంగుంగ?: 1. Duck 2. Clock 3. Lock 4. Black 5. Rock 6. Stick 7. Back 8. Check 9. Neck 10. Brick ఉంగర బంగారం: 362, 150, 197, 76, 89, 31, 45, 44 చాలుచిలుకథాలు: 1. ఐదు 2. ఆరడుగుల్లో బుజ్జిగాడు: ఆరు ఉంగరాలేళ్లే: పిచ్చుక



ఆరు రుచులు, అరవై ఉగాదులు

కథ

ఊరి ముంగిట పోలేరమ్మ గుడి ఉంది. రాత్రి ఊళ్లోని ఆడపడుచులు వచ్చి గుడి శుభ్రం చేసి ముగ్గులు పెట్టి, మామిడి, వేప తోరణాలు కట్టి వెళ్లారు.

గుడి ముందరున్న రాతి తిన్నెమీద ఆరేళ్ల లింగడు పడుకున్నాడు. వాడెవడో ఎవరికీ తెలియదు. మాటలు రావు. ఎవరైనా ఏదైనా పెడితే తింటాడు. ఎక్కడ కునుకొస్తే అక్కడ నిద్రపోతాడు.

తెల్లవారుతుంటే లేచి కూర్చున్నాడు లింగడు. గుడి ముందర కొబ్బరి చిప్ప కనిపించింది. వెళ్లి దాన్ని తీసుకోబోతుంటే, 'ఒరే లింగా!' అంటూ ఓ తియ్యని పిలుపు వినిపించింది. గుడి లోపలి నుంచి పచ్చి పసుపు కొమ్ములా ఉన్న ఒక స్త్రీ బయటికి వచ్చి వాడి పక్కన కూర్చుంది. 'ఎవరు నువ్వు'? అని కళ్లతోనే ప్రశ్నించాడు వాడు.

ఆమె వాడి తల నిమురుతూ 'నేనేరా! నీ అమ్మని! పోలేరమ్మను!' అంది. 'ఇవాళ స్నానం చేసి కాలరూపిణికి నైవేద్యం పెట్టి, ముందుగా ఉగాది పచ్చడి తిన్న తర్వాత గానీ, మరేదీ తినకూడదు'

ఉగాది పచ్చడి అంటే ఏమిటో వాడికి అర్థం కాలేదు. ఆమె వివరించింది. 'రుచులు ఆరు. తీపి చాలు, చేదు పారేస్తానంటే కుదరదు. అన్నిటినీ కలగలుపుకుంటేనే జీవితం పరిపూర్ణం. కష్టాలకు సిద్ధపడినప్పుడే సుఖాలూ దరిజేరతాయి. ఉగాది పచ్చడి చెప్పే పాఠం ఇదే!'

పోలేరమ్మ చెప్పినవన్నీ చెయ్యటానికి లింగడు కదిలాడు. చెరువులో తలస్నానం చేశాడు. వేప చివుళ్లు, మామిడి పిందెలు కోసుకున్నాడు. చింత చెట్టు రెండు చింతకాయల్ని రాల్చింది. రెండు మిరపకాయలు ఏరుకున్నాడు. చెరుకు గానుగ వద్ద అడిగితే, కొత్త బెల్లం ఇచ్చారు. గుడిసెలోని ముసలమ్మ నాలుగు ఉప్పురాళ్లు ఇచ్చింది. అన్నిటినీ తీసుకుపోయి పోలేరమ్మకు ఇచ్చాడు లింగడు.

పోలేరమ్మ వాటిని మూకుడులో వేసి కలగలిపింది. తాను కొంత పచ్చడి నోట్లో వేసుకుంది. 'ఇందా! తిను!' అని మూకుడును వాడి చేతిలో పెట్టింది.

పోలేరమ్మ ఎంగిలి చేసి ఇచ్చిన ప్రసాదం తింటున్న లింగడు నోరు విప్పాడు. గుడికి వచ్చి వెళ్తున్న వాళ్లను చూసి పేరు పేరునా పిలిచి పలకరించసాగాడు. జనమంతా ఆశ్చర్యపోయారు.

పోలేరమ్మ తల్లి అనుగ్రహంతో లింగమూర్తి ఇప్పుడు ఆ ఊరి బడిలో రెండో తరగతి చదువుతున్నాడు.

వాడి భోజన వసతులు ఊరిపెద్దలే చూసుకుంటున్నారు. అరవై తెలుగు సంవత్సరాల పేర్లూ గడగడా ఒప్పజెబుతాడు.

- కలువకొలను సదానంద

అగ్ని పర్వతాలు బద్దలైనప్పుడు బూడిద 50 కి.మీ. ఎత్తుకు కూడా ఎగిసిపడుతుంది!

బావి ఎండిపోయే దాకా నీటి విలువ తెలీదు.

- థామస్ ఫుల్లర్

పిల్లలూ! ఓపెన్!!

ముచ్చటగా మూడు! క్విజ్

1. మన జాతీయ క్రీడ ఏది?
2. పదకవితా పితామహుడు ఎవరి బిరుదు?
3. ఐక్యరాజ్య సమితిలో శాశ్వత సభ్య దేశాలు ఎన్ని?

చివరి రెండూ అవే!

ఆధారాల సాయంతో ఆంగ్ల పదాల్ని కనుక్కోండి.

1. అపాయం [ ] [ ] SK
2. ముసుగు [ ] [ ] SK
3. పొట్టు [ ] [ ] SK
4. దంతం [ ] [ ] SK
5. పీపా [ ] [ ] SK
6. చురుకైన [ ] [ ] [ ] SK
7. రొట్టె [ ] [ ] SK

- ఆరుద్ర శ్రీవిద్య, ముల్కలపల్లి

నాలుగేళ్ల పాప...
ఇంటర్నెట్ ప్రపంచంలో...
సంచలనం సృష్టించింది...
ఇంతకీ ఏం చేసింది?

నాలుగేళ్ల పాపంట... భలే బ్లాగంట!

ఎల్‌కేజీ చదివే పిల్లలకి కంప్యూటర్ మౌస్ కదపడమే సరిగా రాదు. కానీ నాలుగేళ్ల ఓ పాప ఇంటర్నెట్లో బ్లాగు నడుపుతోందంటే నమ్మగలమా? పైగా దానికి అవార్డు అందుకుందంటే ఆశ్చర్యపోకుండా ఉండగలమా? ఇదే సాధించింది ఉత్తర ప్రదేశ్‌కి చెందిన అక్షిత. ఈ చిన్నారి ప్రతి రోజూ తాను చేసిన పనులన్నీ బ్లాగ్‌లో రాస్తుంది. ఈ బ్లాగ్‌ని 140 మంది అనుసరిస్తున్నారు కూడా. ఈమధ్యనే బెస్ట్ బేబీ బ్లాగర్ 2011 అవార్డును కూడా అందుకుంది. ఉత్తరప్రదేశ్‌లో ఉండే హిందీ సాహిత్య నికేతన్ పరిక ల్పన సంస్థ హిందీలో బ్లాగులు నడుపు తున్న వాళ్లకి అవార్డులను ప్రకటిం చింది. సుమారు 30,000 బ్లాగుల్లో 51 బ్లాగుల్ని ఎంపిక చేశారు. వారిలో అక్షిత బ్లాగు కూడా ఒకటి.

అక్షిత అమ్మానాన్నలకి బ్లాగులు ఉన్నాయి. వారు అందులోకి ఫోటోలు అప్‌లోడ్ చేయడం, రాయడం అన్నీ గమనించేది. అమ్మ వివరంగా చెప్పింది. తనకూ ఒకటి కావాలని పట్టుబట్టింది. సరదాగా ఒక బ్లాగు క్రియేట్ చేసి ఇచ్చారు. అక్షిత ముద్దు పేరు పాఖీ. 'పాఖీ కి దునియా' అని బ్లాగుకి పేరు పెట్టారు. దాన్ని ఎలా తెరవాలో, అందులోకి ఫొటోలను ఎలా అప్‌డేట్ చేయాలో అక్షిత నేర్చుకుంది. ఇక ఆపై తాను వేసిన బొమ్మల్ని, చూసిన ప్రదేశాల ఫోటోల్ని అప్‌లోడ్ చేయడం ప్రారంభించింది. అక్షితది ఉత్తరప్రదేశ్ అయినా, నాన్న ఉద్యోగరీత్యా అండమాన్‌లో ఉంటోంది.

ఈ చిన్నారి బ్లాగు దీన్ దయాళ్ శర్మ అనే రాజస్థానీ రచయితకు బాగా నచ్చేసింది. అందుకే తన పుస్తకానికి ముఖచిత్రంగా అక్షిత ఫోటోని ఎంపిక చేసుకున్నాడు. ఈ చిన్నారి బ్లాగుచూడాలనిపిస్తే

www.pakhi-akshita.blogspot.com లోకి వెళ్లండి.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Maiden = కన్య
- అతివ = స్త్రీ

చిలిపి ప్రశ్న

భయపెట్టే పాలు?

- బి. రాగదీపిక, పార్వతీపురం

తమాషా ఇంగ్లీష్!

ఎటు నుంచి ఎటు చదివినా ఒకేలా ఉండే palindromes ఇవిగో.

- Do not bob to nod.
- Do nine men interpret? nine men. i nod.
- Do offer ref food.

ఎవరీ హీరో

నా ఆటోగ్రాఫ్

హీరోయిన్ శిల్పాశెట్టి

మర్రిచెట్టు తొర్రలో పార్టీ!

అనగనగగా ఒక అడవిలోని చెట్టు మీద కొన్ని కీట కాలు, కొన్ని సాలీళ్ళు కలిసి జీవి స్తుండేవి. ఒక రోజు వాటిలో ఒక దాని పుట్టినరోజు రావ డంతో అన్నీ కలిసి చెట్టు తొర్రలో పార్టీ పెట్టుకున్నాయి. తర్వాత కీటకాలు, సాలీళ్లు కలిసి డాన్సు చేశాయి. ఈ సందడికి ఒక కాకికి మెల కువ వచ్చి తొర్రకున్న కన్నం లోంచి తొంగి చూస్తే దానికి మొత్తం 48 కాళ్ళు డాన్స్ చేస్తూ కనిపించాయి. తొర్రలో అసలు ఎన్ని కీటకాలు, ఎన్ని సాలీళ్ళు ఉన్నాయా అని ఆలోచించింది కానీ తెలియలేదు. 'ఆ ఎందుకీ కాకిలెక్కలు లెస్తూ' అనుకుని ఆవులించి హాయిగా నిద్రపోయింది. కీటకాలకు ఆరేసి కాళ్లు, సాలీళ్ళకు ఎనిమిదేసి కాళ్ళు ఉంటాయని మీకు తెలుసు కాబట్టి మొత్తం తొర్రలో ఏవి ఎన్నేసి ఉన్నాయో ఆవలించకుండా ఆలోచించి చెప్పండి చూద్దాం.

మెదడుకి మేత!

జ: మొత్తం 48 కీటకాలు, మూడు కీటకాలు, ఆరేసి కాళ్లు ఉన్నాయి. ఈ లెక్కన మొత్తం 48 కాళ్లు ఉంటాయి.

పొడుపు కథ

ప్రయాణం చేస్తుంది, పట్నం పోతుంది, పల్లెకు పోతుంది, నీటిలో వేస్తే ప్రాణం పోతుంది?

నవ్వుల జల్లులు!

చరిత్ర పాఠం చెబుతూ...

టీచర్: మన దేశంలో 1947లో ఏమయ్యిందో చెప్పు బబ్లూ?

బబ్లూ: మనకు స్వాతంత్ర్యం వచ్చింది టీచర్...

టీచర్: వెరీగుడ్. మరి 1957లో ఏమైంది?

బబ్లూ: మనకు స్వాతంత్ర్యం వచ్చి పదేళ్లు అయ్యింది...!

రామరాజు: డాక్టర్‌గారూ! మీరిచ్చిన మందులు మంచి పనిచేశాయి

డాక్టర్: అలాగా! ఎన్ని రోజులు వేసుకున్నావు?

రామరాజు: వేసుకుంది నేను కాదు డాక్టర్, మా మావయ్య. ఇప్పుడు ఆస్తంతా నాదే...!

- సి. ఉదయ్, మిర్యాలగూడ

గ్లాసు, చెంచాతో కాలక్షేపం!

ఇద్దరు పిల్లలుండి ఏమీ తోచకపోతే కాసేపు ఈ ఆట ఆడుకోవచ్చు కావాల్సింది ఒకే పరిమాణంలో ఉండే నాలుగు గ్లాసులు, రెండు చెంచాలు. మొదట రెండు గ్లాసుల నిండా నీళ్లు నింపాలి. తర్వాత ఇద్దరూ చెరో నిండు గ్లాసును, ఖాళీ గ్లాసును, ఒక చెంచాను తీసుకుంటారు. రెడీ... వన్... టూ... త్రీ... అనుకుని ఇద్దరు చకచకా చెంచాతో నిండు గ్లాసులోని నీళ్లని ఖాళీ గ్లాసులోకి పోయడం మొదలుపెట్టాలి. ఒక్క చుక్క కింద పడినా ఓడిపోయినట్టే. ఎవరు ముందుగా నింపుతారో వాళ్లే గెల్చినట్టు.

ఆటాడుకుందాం...రా!

ఏమిటిది?



చెప్పుకోండి చూద్దాం?

ఒకే తల్లికి క్షణం తేడాతో పుట్టిన ఇద్దరు అక్కచెల్లెళ్లు ఉద్యోగం కోసం ఒక ఇంటర్వ్యూకి వెళ్లారు. 'మీరు ట్విన్సా?' అని వాళ్ల బాస్ అడిగితే కాదు అని చెప్పారు. వాళ్లు చెప్పింది నిజమే. ఇదెలా సాధ్యం?

నేనెవరు?

నేను అయిదక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలోనే తాళము, కోడిపుంజు ఉన్నాయి. ఇంతకీ నేనెవరిని?

- తాన్న రీతి, ఉద్దవోలు

దారే దీ



ఆడ దోమలకు రక్తదాహమేల?

ప్రశ్న: ఆడదోమలు మనిషి రక్తాన్ని, మగ దోమలు చెట్ల రసాన్ని తాగుతా యని విన్నాను. ఆహారం విషయంలో ఈ తేడాలెందుకు?

-ఎస్. సాయి వినయ్, విశాఖపట్నం

జవాబు: ఆహారం విషయంలో ఆడదోమలు, మగదోమలు రెండింటికీ పోషక విలువలను ఇచ్చేవి పళ్ల రసాలు, చెట్ల రసాలు, పుష్పాల మకరందాలే. కానీ ఆడదోమ గ్రుడ్లు ఏర్పడ్డానికి కావలసిన ప్రత్యేక ప్రొటీను, క్షీరదాల (mammals) ఎర్ర రక్త కణాల్లోనే ఉంటుంది. అందువల్ల సంతాన ప్రాప్తి స్థాయికి వచ్చాక మాత్రమే ఆడదోమలకు క్షీరదాల రక్తదాహం ఏర్పడుతుంది. అంటే కేవలం ప్రత్యుత్పత్తి అవసరాలకే ఆడదోమ మనిషి రక్తాన్ని ఆశిస్తుంది. మిగిలిన క్షీరదాలు అందుబాటులో లేకపోవడం, వాటి చర్మం మందంగా, రోమాలతో కూడి ఉండడం వల్ల దోమలు ఎక్కువగా మనిషి రక్తానికి అలవాటు పడ్డాయి. మన చర్మం నుంచి విడుదలయ్యే ప్రత్యేక వాసనలు, కార్బన్ డయాక్సైడును గుర్తిస్తూ అవి మనిషి ఉనికిని కనిపెడతాయి. అలాగే రక్తం పీల్చి కడుపు ఉబ్బినప్పుడు ఆ వత్తిడిలోనే ఆడదోమ గుడ్లను బయటకి పెట్టగలుగుతుంది.

-ప్రొ॥ఎ. రామచంద్రయ్య, నిట్, వరంగల్; రాష్ట్రకమిటీ, జనవిజ్ఞానవేదిక

జవాబులు

చరిత్ర పాఠం: 1. Risk 2. Mask 3. Husk 4. Tusk 5. Cask 6. Brisk 7. Rusk **నవ్వుల జల్లు:** 1. క్లాక్ 2. **చెప్పుకోండి చూద్దాం:** ఇద్దరు ఒకే తల్లికి పుట్టిన కవలలు కదా! **నేనెవరు:** Clock

మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

ఒకసారి ఏమయిందంటే..

వచ్చిన దారినే కిందికి!

ఒకసారి వేసవి సెలవులకి మా కుటుంబమంతా కలిసి తిరుపతి వెళ్లాము. కొండపైకి కాలినడకన బయలుదేరాము. కొంతదూరం నడిచిన తరువాత కొందరు కుర్రాళ్లు కలిసి వెళ్లడం చూశాను. వాళ్లని పరిచయం చేసుకున్నాను. ఆ కుర్రాళ్లతో కలిసి వెళతానని అమ్మానాన్నని అడిగితే సరే అన్నారు. అబ్బాయిలతో పాటు వేగంగా చాలా దూరం వెళ్లిపోయాను. అక్కడికి వెళ్లిన తరువాత వాళ్లు 'నువ్వు మీ అమ్మ నాన్నతోనే రా'అని చెప్పి వదిలి వెళ్లిపోయారు. నాకు ఏం చేయాలో తోచలేదు. కాయిన్ బాక్స్‌తో ఫోన్ చేస్తే నాన్న నంబర్ కలవలేదు. మళ్లీ వచ్చిన దారినే జాగ్రత్తగా కిందకి వెళితే అమ్మవాళ్లు ఎదురయ్యారు. జరిగింది చెపితే బాగా తిట్టి ఇంకెప్పుడు అలా వెళ్లొద్దని చెప్పారు.

- ఎ. సూర్యప్రకాశ్, ఇవతరగతి, మచిలీపట్నం

హాయ్! బుజ్జీ!!

ప్రయత్నించని వారే విఫలం చెందుతారు.

- థామస్ బెయిలీ ఆల్డ్రిచ్

ప్రపంచంలో...

అతిపెద్ద చర్చి రోమ్‌లో ఉన్న సెయింట్ పీటర్స్ బాసిలిసియా.

కుంగ్‌ఫూ చేసే పాండా గుర్తుందా? యానిమేషన్ సినిమాలో తెగ ఫైటింగ్‌లు చేసిన ఆ పాండా కొత్త అవతారం ఎత్తింది. అదేంటో చూడాలంటే 'కుంఫూ పాండా-2' వచ్చే వరకూ ఆగాల్సిందే! ఆగలేకపోతే చదివేయండి మరి!

కుంగ్‌ఫూ పాండా హూ...హా!

అసలే లావు. ఆపై బద్ధకం. అలాంటి పాండా కుంగ్‌ఫూ నేర్చుకోవడం ఏమిటి? అదే విచిత్రమనుకుంటే ఆ పాండాని హీరోగా పెట్టి తీసిన హాలీవుడ్ యానిమేషన్ సినిమా 'కుంగ్‌ఫూ పాండా' కాసుల వర్షం కురిపించడం మరీ చిత్రం. కదలడానికే కష్టపడే అదే పాండాతో ఇప్పుడు మరో సినిమా తీస్తున్నారు. మొదటి సినిమాలో ఇది కుంగ్‌ఫూ నేర్చుకోడానికి పడే పాట్లతో తెగ నవ్వించింది కదా? కొత్త సినిమాలో ఇదే మాస్టర్. పాపం దీనికి ఇందులోనూ కష్టాలు తప్పలేదు. ప్రమాదకరమైన కొత్త విలన్‌ని ఎదుర్కోబోతోంది.

మొదటి సినిమాను తీయడానికి 13 కోట్ల డాలర్లు ఖర్చయితే, అది వసూలు చేసింది 63 కోట్ల డాలర్లకు పైమాటే. 2008లో విడుదలై ఎక్కువ వసూలు చేసిన సినిమాలలో మొదటి స్థానంలో నిలిచింది. అందులో ఫ్యూరియస్ ఫైవ్‌గా పరిచయమైన కోతి, కొంగ, పులి, గొల్ల భామ, పాములు ఇందులో కూడా ఉన్నాయి. వీటితో కలిసి మన పాండా మాస్టర్ నగరాన్ని కాపాడుతూ ఉంటాడు. కాలం ప్రశాంతంగా సాగిపోతే సినిమాలెలా వస్తాయి? అందుకే ఇందులో షెన్ అనే నెమలి రాజు తన తోడేళ్ల సైన్యంతో చైనా మీదకి దండెత్తి వస్తుంది. దాని దగ్గర శక్తులున్న ఆయుధం కూడా ఉంటుంది. పాండా చూస్తూ ఊరుకుంటుందా? పోరాటానికి సిద్ధమవుతుంది. అన్నట్టు ఇందులో పాండాగారి పూర్వజన్మ రహస్యం కూడా బయటపడుతుందిట.

ఆధునిక సాంకేతికతతో అద్భుతమైన యానిమేషన్‌తో ఈ సినిమాను రూపొందించడానికి మూడేళ్ల కాలం పట్టింది. పాండా పేరుతో వీడియో గేమ్‌ను కూడా విడుదల చేశారు. నిక్‌లోడియన్ ఛానెల్ వాళ్లు ఇదే పేరుతో కార్టూన్ సీరియల్‌ను నిర్మిస్తున్నారు.

పదాల్లో సూక్తి

తెలుగు ఆధారాలతో ఇంగ్లీషు పదాలు రాసి, రంగు గడుల్లోని అక్షరాలను వరుసగా చదివితే మంచి మాట వస్తుంది.

1. గుడిసె
2. మంచు
3. చీమ
4. చట్టం
5. గబ్బిలం
6. టోపీ
7. సిరా
8. సూర్యుడు
9. ఆవు
10. గుడ్డు
11. చాప
12. పాత
13. పిల్లి
14. గడ్డి

–సీతిని హర్ష, పాతగాజువాక

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Magistrate = న్యాయాధికారి
- చండ = తీవ్రమైన

7 తేడాలు కనుక్కోండి



- శ్రీనివాస్

చిలిపి ప్రశ్న

తినలేని చెరకు?

– బి. రాగదీపిక, పార్వతీపురం

అవి ఏవో?

ఇక్కడ ఇచ్చిన ఇంగ్లీషు పదాల్లో స్పెల్లింగ్ సరిగా ఉన్నవేమిటో గుర్తు పట్టగలరా? సందేహం వస్తే డిక్షనరీ చూడండి.

1. (a) Argument (b) Arguement.
2. (a) Irresistible (b) Irresistable
3. (a) Indispensible (b) Indispensable
4. (a) Sacrilegious (b) Sacraligious.
5. (a) Disappoint (b) Dissapoint.

బ్యాగు బస్సులో... మనిషి బయట!

నేను చేసిన మంచిపని!

ఓకసారి హైదరాబాద్ నుంచి మా ఊరెళ్లడానికి బస్సెక్కాం. ఇంకా బస్సు బయలుదేరలేదు. మా పక్కసీట్లో కూర్చున్న అంకుల్ నీళ్లబాటిల్ తెచ్చుకుంటానని, ఆయన బ్యాగును చూడమని నాకు చెప్పి దిగివెళ్లాడు. కొద్దిసేపటికే బస్సు స్టార్ట్ అయ్యింది. కానీ ఇంకా ఆ అంకుల్ రాలేదు. ఈ విషయం మా నాన్నకు చెబితే డ్రైవర్‌తో చెప్పి బస్సును ఆపారు. నేను దిగి బస్టాండ్‌లో చూశాను. ఒక దుకాణం దగ్గర ఆ అంకుల్ కనిపించగానే పరుగెత్తుకెళ్లి పిలిచాను. బస్సెక్కాక ఆయన నన్నెంతో మెచ్చుకున్నాడు.

- **కె. పూజిత,** 7వ తరగతి, అచ్చంపేట

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

నా ఆటోగ్రాఫ్

అబ్దుల్ కలాం

సరదాగా కాసేపు...!

ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 4,3,6,5,6, అక్షరాలకు వరుస క్రమం అని, 1,3,7 అక్షరాలకు కాని అని, 2,3,5 అక్షరాలకు బయట అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- ఎస్‌కే. శర్ఫుద్దీన్, గజ్వేల్

టంగ్ ట్విస్టర్స్

* A proper cup of cofee from a proper copper coffee pot.
* Seven slick slimey snakes slowly sliding southward
* Selfish shellfish.

ఈ హీరో ఎవరు?

బొమ్మల్లో సినిమా!

బొమ్మలతో ముడిపడి ఉన్న తెలుగు సినిమాల పేర్లను కనుక్కోండి.!



లడ్డూల సీసా బద్దలైంది ఎలా?

చిన్నా, బన్నీ, మున్నీల అమ్మా, నాన్నా నిద్ర పోతున్నారు. మధ్యలో వంటింట్లో పెద్ద చప్పుడైంది. నాన్న లేచి చూసేసరికి లడ్డూల సీసా పగిలిపోయి ఉంది. పిల్లలు ముగ్గురూ వంటింటి బయట కనిపించారు. 'ఎవరు చేశారా ఈ పని?' అని గద్దించాడు నాన్న. 'నేను కాదు' అన్నాడు చిన్నా. 'మున్నీ చేసింది' అన్నాడు బన్నీ. 'బన్నీ అబద్ధమాడుతున్నాడు' అంది మున్నీ. ఈ పిల్లలు చెప్పిన మాటల్లో ఒకరు చెప్పిందే నిజం. మిగతా వాళ్ళు చెప్పింది అబద్ధం. మరయితే లడ్డూల సీసాను పగలగొట్టింది ఎవరు?

చుక్కలు కలపండి

మెదడుకు మేత!



జవాబులు: ఇంగ్లీషు పదాలు: Health is wealth 1. Hut 2. Ice 3. Ant 4. Law 5. Bat 6. Hat 7. Ink 8. Sun 9. Cow 10. Egg 11. Mat 12. Old 13. Cat 14. Hay అదేం? Bouquet ఎలిమెంట్స్: మంచిదారు 7 తేడాలు కనుక్కోండి: రెక్కలు ఉండాలి, చెట్టుకొమ్మ, రెండు బల్బులు, కిటికీ ఉంటాయి, చొక్కా బాబు, చొక్కా బాబు కాళ్ళు మరియు రెండు బల్బులు బయటకు వస్తాయి. బొమ్మల్లో సినిమా: 1. ఎం 2. ఎం 3. జి 4. ఎం. 5. ఎ ఈ ఎలిమెంట్ అదేదు: మరకలేకుండా చేయడానికి 1. మరకల గోడలు 2. క్లీన్ రంగులు 786

క్ష: కొత్తగా మారబోతోంది ఇప్పుడు మనుషులకు ఒకటే రుజం ఇప్పుడు మనిషి మరబోతున్నాడు. ఇప్పుడు ఇప్పుడు కొత్తగా ఒక కొత్త జన్మ మరబోతోంది. ఇప్పుడు ఇప్పుడు మనుషులంతా ఇప్పుడు మనుషులుకాదు. ఇప్పుడు ఇప్పుడు ఇప్పుడు ఇప్పుడు ఇప్పుడు ఇప్పుడు ఇప్పుడు ఇప్పుడు ఇప్పుడు.

హాయ్! బుజ్జీ!!

అంతరిక్షం క్విజ్

మనదేశంలో అంతరిక్ష సంస్థల గురించి మీకు ఎంత తెలుసో పరీక్షించుకోండి.

1. భారత అంతరిక్ష పరిశోధన పితామహుడు ఎవరు?
2. ISRO పూర్తి రూపం ఏమిటి?
3. మన దేశం ప్రయోగించిన మొదటి ఉపగ్రహం?
4. ఇస్రో ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?
5. అంతరిక్షంలో అడుగుపెట్టిన తొలి భారతీయ మహిళ ఎవరు?

చిలిపి ప్రశ్న

కనిపించని కారం?

- ఆర్. సంగంనాయుడు, జరజాపుపేట

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Malise = దుర్బుద్ధి
- అపర్ణ = పార్వతి

తమాషా ఇంగ్లీష్!

ఎటు నుంచి ఎటు చదివినా ఒకేలా ఉండే palindromes ఇవిగో.

* did hannah see bees? hannah did.
* did i cite operas are poetic? i did.
* did i draw della too tall, edward? i did.

బ్రిటన్‌లోని ఓ కుక్క... పర్యావరణాన్ని కాపాడుతోంది... పది మందికీ ఆదర్శంగా నిలుస్తోంది... గిన్నిస్ రికార్డు కూడా సాధించింది!

భౌ...భౌ సేవ వావ్!

"హలో! బాగున్నారా? ఏంటీ? ప్లాస్టిక్ బాటిల్ నోటితో కరుచుకుని మాట్లాడుతోంది ఈ కుక్క?' అనుకుంటున్నారా? పర్యావరణాన్ని కాపాడమని చెప్పడానికి ఇలా వచ్చాను. 'ఆఫ్టాల్ కుక్క మాకు నీతులు చెప్పడమేంటి?' అని అనుకోకండి. నేను పర్యావరణాన్ని రక్షిస్తున్నాను కాబట్టే మీకూ చెబుతున్నాను. ఎలాగో తెలుసా? వాడి పడేసిన ప్లాస్టిక్ బాటిళ్లను తీసుకొచ్చి ఒక డబ్బాలో వేస్తాను. దాన్ని మా యజమాని రీసైక్లింగ్‌కు పంపుతారు. దీనిపై నాకు గిన్నిస్ రికార్డు కూడా వచ్చింది. నా పేరు టబ్బీ. ఉండేది బ్రిటన్ దగ్గరున్న టార్బియాన్‌లో. మరి నాకీ మంచి అలవాటు ఎలా వచ్చిందో తెలుసా? మా యజమాని సంద్రాగిల్మోర్ గారి నుంచి. ఆయన పర్యావరణ పరిరక్షణ కోసం ఎన్నో కార్యక్రమాలు చేస్తుంటారు. ఆయనే నాకు బయట కనిపించే ప్లాస్టిక్ బాటిళ్లను తీసుకురావడం నేర్పించారు. నేను తెచ్చిచ్చిన బాటిళ్లను ఆయన తిరిగి శుద్ధి చేయడానికి పంపిస్తాడు. అలా గత ఆరేళ్ల నుంచి నేను తెచ్చిన బాటిల్స్ సంఖ్య ఎంతో తెలుసా? ఏకంగా 26,000. పొద్దున్నే బ్రేక్‌ఫాస్ట్ తర్వాత రోడ్డు మీద పడతాను. అటూ ఇటూ చూసుకుంటూ రోడ్ల పైన, మురికి నీళ్లలో, చెత్తాచెదారంలో ఎక్కడ బాటిల్ కనిపించినా సరే, అస్సలు వదలను. ఇప్పుడు నాకు ఏడేళ్లు. పుట్టిన ఏడాది నుంచే ఇదే పని నాకు. అందుకే 'ఎక్కువ బాటిళ్లను రీసైకిల్ చేసిన కుక్క'గా గిన్నిస్ వాళ్లు గుర్తించారు. దేశదేశాల మీడియాలో నా గురించి బోలెడు వార్తలు రావడం చూసి గిన్నిస్ వాళ్లే నా దగ్గరికొచ్చి, ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేసి నాకు రికార్డు ఇచ్చేశారు. అన్నట్టు నాకో ఫేస్‌బుక్ అకౌంట్ కూడా ఉంది. నేను చేస్తున్న ఈ మంచి పని నచ్చి, దేశదేశాల వాళ్లు బోలెడు కానుకలు పంపుతున్నారు. ఈమధ్య అమెరికా నుంచి మెత్తని పరుపొకటి, రూ. 8వేల నగదు కూడా వచ్చింది. నా సేవకు మెచ్చి త్వరలో ఒక బహుమతి కూడా ఇవ్వనున్నారు. మరి ఉంటానేం భౌ..భౌ!

మూర్ఖుడి దగ్గర ధనం నిలవదు.

- థామస్ ఫుల్లర్

నా ఆటోగ్రాఫ్

డా॥ డి. రామా నాయుడు

నవ్వుల జల్లులు!

టీచర్: రాజూ! మీ నాన్నగారు ఏం చేస్తుంటారు?

రాజు: మా అమ్మ ఏం చెబితే అది...!

- కె. సరిత, ఇల్లంతకుంట

అప్పుడే పుట్టిన కంగారు పిల్ల టీస్పూన్‌పై పట్టేంత చిన్నగా ఉంటుంది.

ఈ హీరో ఎవరు?

ఏమిటిది చెప్మా?

అంకెల పిరమిడ్

ఇక్కడ పిరమిడ్ ఆకారంలో ఉన్న గడులను చూశారు కదా. ఖాళీ గడుల్లో సరి పోయే సంఖ్యలను నింపాలి. పైన ఉండే ప్రతి సంఖ్య దాని కింద ఉండే రెండు అంకె మొత్తానికి సమానమవుతుంది.



ఒకసారి ఏమయిందంటే.. బుట్టలోంచి... నదిలోకి!

ఒకసారి మా తమ్ముడు నేను స్కూలుకి వెళుతున్నాం. దారిలో సైకిల్ తొక్కుకుంటూ ఓ చేపల వాడు బుట్టలో చేపల్ని తీసుకెళ్తున్నాడు. రోడ్డు గతుకులుగా ఉండడంతో ఓ చిన్నచేప బుట్టలోంచి ఎగిరి కిందపడింది. అది బతికే ఉంది. రోడ్డుపై ఎగిరెగిరిపడుతోంది. వెంటనే మేము దాన్ని చేతుల్లోకి తీసుకొని మా నీళ్ల సీసాలో వేసాం. నాలుగు రోజులు మాదగ్గరే ఉంచుకున్నాం. తరువాత నాన్నగారు 'చిన్న సీసాలో దానికేం స్వేచ్ఛ ఉంటుంది?' అన్నారు. ఆయన సలహా మేరకు దానిని కృష్ణానదిలో వదిలేసి వచ్చాం.

- ఎండి. యూసఫ్ నుస్రత్ అలీఖాన్, 8వ తరగతి, విజయవాడ

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం.
మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-5000082; hai@eenadu.net

పదాల్లో సామెత

ఆంగ్ల పదాలకు తగ్గ తెలుగు పదాల్ని గళ్లలో రాసి రంగు గళ్లలోని అక్షరాలను కలిపి చదివితే ఒక సామెత వస్తుంది.

1. Total
2. Bush
3. Canal
4. Value
5. Heat
6. Small
7. Branch
8. River
9. Wave
10. Chair
11. Moral
12. Mouth
13. Competition
14. Ink
15. Believe
16. Promise

- టి. లాలస, శ్రీకాకుళం

టీకప్పులో చెంచా దేనికి?

ప్రశ్న: వేడిగా ఉన్న టీని పోసే ముందు కప్పుల్లో స్పూన్‌ను పెట్టడాన్ని చాలా చోట్ల గమనించాను. ఎందుకు?

-వి. వంశీ, 7వ తరగతి, విజయవాడ

జవాబు: అధిక ఉష్ణోగ్రతతో ఉన్న టీని ఒంపే ముందు పింగాణీ కప్పులో స్పూన్ వేయడానికి కారణం, వాటి ఉష్ణవాహకత్వాల్లో ఉన్న తేడానే. లోహంతో తయారు చేసే చెంచా ఉత్తమ ఉష్ణవాహకం (good conductor). పింగాణీ కాదు. వేడి టీని ఒంపినప్పుడు కప్పు గోడల లోపలి పొరలు మొదట వేడెక్కి, తర్వాత క్రమేణా వెలుపలి పొరలు వేడెక్కుతాయి. ఈ విధంగా ఉష్ణం కప్పు యొక్క వేర్వేరు పొరలకు సమంగా ఒకేసారి అందకపోవడం వల్ల వాటి వ్యాకోచం కూడా సరిగా ఉండదు. ఫలితంగా కప్పులో పగుళ్లు ఏర్పడి చిట్లి పోతుంది. ఈ ప్రమాదం మందమైన గోడలుండే కప్పుల విషయంలో మరీ ఎక్కువ. అదే కప్పులో చెంచా వేస్తే టీలోని ఉష్ణాన్ని అది కొంత గ్రహిస్తుంది. అందువల్ల కప్పు గోడలకు అందే ఉష్ణ తీవ్రత తగ్గి కప్పు పగలకుండా ఉంటుంది.

-ప్రా॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

త్రీడీ చిత్రం



ఇదొక త్రీడీ మాయాజాలం. దీన్ని చూడాలంటే ఈ చిత్రాన్ని మీ మొహానికి దగ్గరగా పెట్టుకోండి. ఆపై అందులోంచి చూస్తూ నెమ్మదిగా దూరంగా జరపండి. ఓపిగ్గా ప్రయత్నిస్తే అందులో అద్భుతం బయటపడుతుంది.

జవాబులు: అంకెల పిరమిడ్: 576, 275, 169, 140, 84, 44, 16, 47 **పదాల్లో సామెత:** పుచ్చకాయ పగిలినా పుచ్చకాయే. 1. పుచ్చకాయ 2. బాయి 3. కాలువ 4. విలువ 5. వేడి 6. చిన్న 7. కొమ్మ 8. నది 9. అల 10. కుర్చీ 11. నీతి 12. నోరు 13. పోటీ 14. సిరా 15. నమ్ము 16. ఇచ్చు **త్రీడీ చిత్రం:** అందరూ బాగుండాలి అందులో నేనుండాలి: అందరూ అందులో నేనుండాలి

హాయ్! ఓజ్జీ!!

ఆదర్శాలనూ, లక్ష్యాలనూ, సూత్రాలనూ విడిచినప్పుడే వైఫల్యం వస్తుంది.

- నెహ్రూ

నా ఆటోగ్రాఫ్



మహాత్మ గాంధీ

mkgandhi

మీరు అయిదున్నర కిలోల ఆపిల్ పళ్లు తింటే అరకిలో బరువు పెరుగుతారు.

పద మాలిక

ఆధారాలతో పదాలు కనుక్కోండి.

1. ఉత్సవం			క
2. ఆకాంక్ష			క
3. మూషికము			క
4. ఓ హీరోయిన్			క
5. దాహం			క
6. ఓ అప్సరస			క
7. మన పక్క దేశం			క
8. జిహ్వ			క
9. ఒక పక్షి			క
10. పాప			క

- జె. వీరసత్యనారాయణ, పేరవరం

అయస్కాంతం అబ్బాయి... అబ్బురమేనోయి!

చెంచాలు, బిళ్లలు... మొబైళ్లు, డంబుళ్లు... ఇనుప వస్తువులు.. ఇవన్నీ ఆ కుర్రాడికి... చటుక్కున అతుక్కుపోతాయి! ఇంతకీ ఎవరతను?

జనాలంతా ఇవాన్ స్లాయ్‌లోవిక్ ఎప్పుడు బయటకొస్తాడా అని ఎదురు చూస్తున్నారు. మనవాడు రానే వచ్చాడు. చొక్కా విప్పాడు. ప్రదర్శన మొదలెట్టాడు. అందరూ కేరింతలు కొట్టడం ప్రారంభించారు. ఇంతకీ ఇవాన్ ఎవరో తెలుసా? ముద్దుగా బొద్దుగా ఉండే ఆరేళ్ల పిల్లాడు. శరీరానికి ఇనుప వస్తువులు అతుక్కుపోవడమే ఇతని ప్రత్యేకత. అందుకే ఈ పిల్లాడిని చూడ్డానికి అందరూ తండోప తండాలుగా వస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇతని పేరు మార్మోగిపోతోంది.

ఈ పిల్లాడు ఉండేది క్రోటియాలోని కోప్రివినికా ప్రాంతంలో. కానీ అక్కడ ఇవాన్ ఇల్లెక్కడ అంటే ఎవరూ తెలీదంటారు. 'అయస్కాంతం అబ్బాయి ఎక్కడుంటాడండీ? ' అనడిగితే మాత్రం రక్కున చెప్పేస్తారు. వాళ్లింటికెళ్లి చూస్తే ఈ మాగ్నట్‌బాయ్ చొక్కా విప్పేసి, శరీరం నిండా చెంచాలు, కాయిన్స్, మొబైల్ ఫోన్‌లను తగిలించుకొని అటూ ఇటూ తిరుగుతూ ఉంటాడు. చిన్నచిన్న వస్తువులే కాదు, నాన్‌స్టిక్ పాన్, వ్యాయామం చేసే బరువైన డంబుళ్లు కూడా ఇతనికి అతుక్కుపోవడం చూస్తే ఆశ్చర్యమేస్తుంది. ఒకేసారి 25 కిలోల ఇనుప వస్తువులను అతికించుకొని అబ్బురపురుస్తాడు.

మరి ఈ లక్షణం ఎప్పుడు బయటపడింది? ఒకసారి ఇంట్లో నానమ్మతో కూర్చుని టీవీ చూస్తున్నాడట. అందులో ఒకబ్బాయి ఇలాంటి మ్యాగ్నటిక్ ప్రదర్శన ఇచ్చాడట. అది చూసి 'నానమ్మా! నాకూ అలా చేయాలని ఉంది' అని చొక్కా విప్పి నిల్చుంటే, నానమ్మ ఇనుప వస్తువుల్ని తెచ్చి మనవడి శరీరంపై పెట్టగానే అవి అతుక్కోవడం ప్రారంభించాయి. అలా అలా ఇప్పుడు పెద్దపెద్ద వస్తువులు కూడా అతుక్కుపోతున్నాయి. మొత్తానికి అయస్కాంతం అబ్బాయి ఒక వింతగా మారాడు. ఇలాంటి వారు ఇంకా కొందరున్నారు. మలేషియాలో ల్యూతో లిన్ అనే 78 ఏళ్ల తాతయ్యకు కూడా ఇలాంటి తత్వమే ఉంది. కొందరి శరీరాలకు ఇనుప వస్తువుల్ని ఆకర్షించే గుణం ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

ఆసియాలో...

అతి పెద్ద ఎడారి మంగోలియాలో ఉన్న గోబి. ఇది 1295000 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది.

కవలలేవీ?



- శ్రీనివాస్

నవ్వుల జల్లులు!

టీచర్: ఒరేయ్ బంటీ! నీకు మీ అమ్మ పది రూపాయలు ఇచ్చి, అందులో సగం నీ చెల్లికి ఇవ్వమంటే ఎంతిస్తావ్?

బంటి: రెండు రూపాయలు

టీచర్: ఏరా నీకు లెక్కలు రావా?

బంటి: నాక్కాదు, మా చెల్లికి రావు.

- పి. నేత్ర, గూడూరు

ఈ హీరోలు ఎవరు?

ఈ ఫోటోలో ఉన్న ఇద్దరు హీరోలెవరో పోల్చండి?



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Mammal = క్షీరదం
- అభీష్టము = కోరిక

చిలిపి ప్రశ్న

బుసకొట్టని పాము?

-ఆర్. సంగంనాయుడు, జరజాపుపేట

జవాబులు: 1. ఎలుగు 2. ఉడుత 3. ఆవు 4. పిచ్చుక 5. చేపలు 6. ఎద్దు 7. తేళ్లు 8. నాలుక 9. నాలుక 10. పాము

జవాబులు: 1. ఎలుగు, ఉడుత, ఆవు, పిచ్చుక, చేపలు, ఎద్దు, తేళ్లు, నాలుక, నాలుక, పాము (పై అక్షరాలు కలిపితే) **క్షీరదం** 1. 4 **అ**

కథ

కాకురోకో... తిప్పి చదువుకో

There was a fox in a forest that was intending to have a feast of cocks. It was ages since it had killed many cocks from the neighbouring village. One day the fox sneaked into a farm and grabbed a cock. The farmer saw him and raised the alarm to his dogs. "No!" suddenly shouted the cock. "Don't come near me!" "I hate my master very much. He was very cruel to me," explained the cock to the fox. The fox felt very happy. "He wants you to stay away from him!" he shouted at the farmer, in the process releasing his hold on the cock. Immediately the cock flew up onto a tree and stayed there till he was rescued by his master. Think twice before you open your mouth to speak.

బొమ్మల్లో సినిమా!

బొమ్మల తెలుగు పేర్లను గళ్లలో రాసి రంగు గళ్లలోని అక్షరాలను కలిపి చదివితే ఒక సినిమా పేరు వస్తుంది.



అనాథలకు భోజనం..!

నేను చేసిన మంచిపని!

ఒకసారి మేమంతా కలిసి ఊరెళ్లడానికి రైల్వే స్టేషన్‌కు వెళ్లాము. అప్పుడు ఇద్దరు పిల్లలు మా దగ్గరికి వచ్చారు. 'మేం అనాథలం, తినడానికి ఏదైనా ఇవ్వండి' అని నన్ను అడిగారు. కానీ నేను వాళ్లను నమ్మలేదు. కొద్ది సేపయ్యాక, వాళ్లొక బల్లపక్కన కూర్చుని ఏడుస్తుండడం చూశాను. అప్పుడు వాళ్లు చెప్పింది నిజమే ననిపించింది. వెంటనే ఆ పిల్లల్ని తీసుకెళ్లి హోటల్‌లో భోజనం పెట్టించా. తర్వాత చెరో 20 రూపాయలు ఇచ్చా. దానికి వాళ్లెంతో సంతోషించారు.

- **ఎం. సాంబశివరావు,** 8వ తరగతి, మేర్సిఅండ్ గ్రేస్ స్కూల్, హనుమాన్‌జంక్షన్

మీరు చేసిన మంచిపనులను రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net



చేసిన తప్పును దాచిపెట్టడం రెండో తప్పు.
– ఫ్రాంక్లిన్

ముచ్చటగా మూడు! క్విజ్

1. ఏ దేశాల్ని కలిపి యునైటెడ్ కింగ్‌డమ్ పిలుస్తారు?
2. CID పూర్తి నామం ఏమిటి?
3. మన దేశ జాతీయ ఫలం?

ప్రపంచంలో అన్ని దేశాల్లో కన్నా ఎక్కువ మొక్క జాతులు బ్రెజిల్ దేశంలోనే ఉన్నాయి.

హాయ్! ఓజీ!!

ముందువన్నీ ఒక్కటే!

ఆధారాలతో 'వృ'తో మొదలయ్యే పదాలు కనుక్కోండి.

1. చెట్టు వృ
2. జీవనోపాధి వృ
3. వలయం వృ
4. కథ వృ
5. వ్యర్థము వృ
6. ముసలివాడు వృ
7. తేలు వృ
8. ఎద్దు వృ
9. ఎదుగుదల వృ

- టి. రవి, పురుషోత్తపల్లి

ఈ హీరోయిన్ ఎవరు?

ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 4,5,6 కలిపితే గుహ అని, 6,5,7 కలిపితే వల అని, 1,3,6 కలిపితే సూర్యుడు అని, 2,5,6,7 కలిపితే గుడారము అని, 7,5,1,2 లను కలిపితే పరీక్ష అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

– సీతిని సాయివినయ్, పాతగాజువాక

ఏమిటిది చెప్మా?

అమ్మ పెట్టిన ఆమ్ పారేయకండేం?

కంచంలో అన్నం పెట్టుకుని కొంచెం తిని మిగతాది పడేస్తున్నారా? అయితే మీరు పర్యావరణానికి ఎంతో హానిచేస్తున్నట్టే, మరొకరి పొట్ట మాడుస్తున్నట్టే. ఎలాగో తెలుసుకోవాలంటే చదవండి!

ఒక ఊళ్లో రెండిళ్లు పక్కపక్కనే ఉన్నాయి. మొదటి ఇంటి వారు బాగా ధనవంతులు. రోజూ రకరకాల ఆహార పదార్థాలు వండుకుని తింటారు. రెండో ఇంటి వారు చాలా పేదవాళ్లు. పూట గడవడమే కష్టం వీళ్లకి. ధనవంతులు తమకు కావాల్సిందానికన్నా ఎక్కువ వండుకుని, తినలేక పడేస్తూ ఉంటే పేదవాళ్లు ఒకనికి సరిపోయేంత ఆహారాన్ని ముగ్గురు పంచుకుని తింటారు. ఇప్పుడు మన భూమిపైన పరిస్థితి కూడా ఇంతే. ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న ఆహారంలో సగం చెత్త కుప్పల పాలవుతుంటే, సుమారు వంద కోట్ల మంది ఆహారం లేక బాధపడుతున్నారు. అంటే

ఒక చోట వృథా ఎక్కువగా అవుతోంది కాబట్టే మరో చోట ఆహారపు కొరత వచ్చిందన్న మాట. ఇలా కాకుండా చూసుకుంటే అందరికీ ఆకలి బాధ తీరుతుంది కదా!

యునైటెడ్ నేషన్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ సంస్థ నివేదిక ప్రకారం ఒక్క అమెరికాలోనే ఏడాదికి 4 కోట్ల టన్నుల ఆహారం వృథా అవుతోంది. ఇక ప్రపంచ వ్యాప్తంగా సంపన్న దేశాలన్నీ కలిపి సుమారు 22 కోట్ల టన్నుల ఆహారాన్ని నేలపాలు చేస్తున్నాయి. అంటే ఇంత ఆహారాన్ని పండించడానికి ఉపయోగించిన నీరు, భూమి, సమయం, మనుషుల కష్టం, రవాణా ఇవన్నీ వృథా అయినట్టే కదా? ఈ ఆహారం చెత్తకుప్పల పాలవడం వల్ల అది కుళ్లిపోయి మీథేన్ వాయువును విడుదల చేస్తుంది. ఈ వాయువు మన వాతావరణాన్ని కార్బన్‌డయాక్సైడ్ కన్నా 20 రెట్లు ఎక్కువగా దెబ్బతీస్తుంది. ఓజోన్ పొరకు చిల్లులు పడతాయి. అతినీల లోహిత కిరణాల నుంచి మనల్ని కాపాడే ఓజోన్ పొర లేకపోతే రకరకాల చర్మవ్యాధులు వచ్చేస్తాయి. చూశారా? ఇలా మనం చేసే వృథా తిరిగి మనకే చేటు తెస్తుంది. కనుక మీరు అమ్మ పెట్టిన అన్నాన్ని పూర్తిగా తినేయండి లేదా ఎంత తినగలరో అంతే పెట్టుకోండి. అమ్మానాన్నల్ని కూడా ఆహారం వృథా కాకుండా చూడమనండి. ఇలా ప్రతి ఒక్కరూ పాటిస్తే పేద దేశాల ప్రజల ఆకలి తీర్చవచ్చు.

మీకు తెలుసా?

- ఒక మనిషి తన అవసరాలకి రోజుకి 135 లీటర్ల నీటిని వినియోగిస్తాడని అంచనా.
- అమెరికాలో వృథా అవుతున్న దానిలో అయిదు శాతం ఆహారాన్ని కాపాడుకున్నా అది 40 లక్షల మందికి ఒక రోజు ఆకలిని తీరుస్తుంది.
- బ్రిటన్‌లో ఉత్పత్తి అవుతున్న ఆహారంలో 25 శాతం వృథా అవుతోంది.
- ఏడాదికి వృథా అవుతున్న ఆహారం విలువ 4,800 కోట్ల డాలర్లు అయితే, దానిని పండించడానికి వాడే నీళ్లు సుమారు పది ట్రిలియన్ గ్యాలన్‌లని అంచనా.

పొడుపు కథలు

1. మామా మామా అంటే దగ్గరికి వస్తాడు, తాతా తాతా అంటే దూరంగా పోతాడు
2. దానిని ఎత్తలేం, పై నున్న పావలాల్ని లెక్క పెట్టలేం.

నవ్వుల జల్లులు!

డాక్టర్: అంతసేపు అద్దం ముందు నిలుచుని ఏం చూస్తున్నావు?

మతిమరుపు రోగి: అద్దంలో ఉన్న మనిషిని ఎక్కడో చూసినట్టుంటేనూ!

- పి. నేత్ర, గూడూరు

ఎందుకో తెలుసా?

మీరు రోడ్ల మీద చూస్తుంటారు కదా మ్యాన్ హోల్స్‌ను. అండర్ డ్రైనేజిలోకి మరమ్మతుల కోసం దిగడానికి వీలుగా ఏర్పాటు చేసిన ఇవి ఎక్కువగా వృత్తాకారంలోనే ఉంటాయి. ఎందుకో తెలుసా?

జ: చతురస్రాకారపు మ్యాన్‌హోల్స్ మూతలు వాటి పక్కన పడితే, అవి నిలువుగా నిలబడి లోపలికి జారిపోతాయి. అదే వృత్తాకారంలో ఉంటే అలా జారిపోవు. అందుకే వృత్తాకారంలో మ్యాన్‌హోల్ మూతలు ఉంటాయి.

బొమ్మలో బొమ్మ!

అక్షరాలా బొమ్మ!



జవాబులు: బొంబరిక్కి

జ: 1. కొక్కెం 2. కొత్తి 3. కొత్తెం 4. కొత్తెం 5. కొత్తి 6. కొత్తి 7. కొత్తెం 8. కొత్తెం 9. కొత్తి

మరో మాట: 1. గీతా (కొత్త), ఉత్తర 2. ఇంటర్ జనరేషన్ టెస్ట్ ఇన్ ఇండియా 3. మాయిస్టరీ ఆఫ్ ఇండియా: వరుసగా: Student బాలకృష్ణుడు: 1. కాలకృష్ణ 2. కృష్ణ, కొక్కెం, కొత్తెం: కొత్తెం కొత్తెం కొత్తెం

ప్రపంచంలో..!

అతిపెద్ద విశ్వవిద్యాలయం న్యూఢిల్లీలో ఉన్న ఇందిరా గాంధీ జాతీయ ఓపెన్ విశ్వవిద్యాలయం.

హాయ్! ఓజో!!

మంచి పుస్తకం బంగారం కంటే విలువైనది.
– జాన్ విల్సన్

ల..ల..ల..

ఆధారాలకు తగ్గ తెలుగు పదాల్ని కనుక్కోండి.

1. పండు		ల	
2. శక్తి		ల	
3. నీరు		ల	
4. నాగలి		ల	
5. లేఖిని		ల	
6. క్షేత్రము		ల	
7. తోక		ల	
8. సమయం		ల	
9. నుదురు		ల	

- సి.హెచ్. సాయిసూర్యవంశీ, హైదరాబాద్

దారి కనుక్కోండి!

కలిసికట్టుగా... బల్లకట్టులా!

వరదలొస్తే మనకి కంగారే... ఫైర్‌యాంట్స్ మాత్రం అలా కాదు! ఎందుకంటే... వాటికో అరుదైన విద్య తెలుసు! అదేంటో శాస్త్రవేత్తలు కనిపెట్టారు!

ఓక ఫైర్‌యాంట్ చీమని తీసుకుని నీటిలో వేయండి. మునిగిపోయి చనిపోతుంది. అదే గుప్పెడు చీమల్ని వేయండి, క్షణాల్లోనే అవన్నీ కలిసి తెప్పలా మారిపోతాయి. ఆపై తేలుకుంటూ పోతాయి. ఇలా ఇవి వారాల తరబడి బతికేయ గలవు. వీటిపై శాస్త్రవేత్తలు పరిశోధన చేసి, వాటికీ విద్య ఎలా సాధ్యమైందో చెప్పారు.

అమెరికా అడవుల్లో ఉండే ఫైర్‌యాంట్స్ తరచూ వరదల బారిన పడుతూ ఉంటాయి. అయినా అవి హాయిగా బతికేయడం ఇంతకాలం అంతుపట్టని సంగతే. ఇప్పుడు ఆధునిక సాంకేతిక పరికరాలతో వాటిని పరిశీలిస్తే ఆశ్చర్యకరమైన నిజాలు బయటపడ్డాయి. అధిక వర్షాలు, వరదలు ఏర్పడినప్పుడు ఇవి పుట్టల్లోంచి బిలబిల్లాడుతూ బయటకి వచ్చేస్తాయి. వచ్చేప్పుడు గుడ్లను, పిల్లల్ని కూడా తీసుకొచ్చి చుట్టూ మోహరించి సిద్ధంగా ఉంటాయి. వరద నీరు ముంచెత్తగానే ఇవన్నీ గుడ్లు, పిల్లల్ని మధ్యలో ఉంచి చకచకా ఒకదాని కాళ్లను మరొకటి కరుచుకుని బంధాలను ఏర్పరచుకుంటాయి. అలా అవన్నీ తెప్పల్లాగా మారి తేలుతూ పోతాయి.

ప్రపంచంలో ప్రమాదకరమైన చీమలు ఫైర్‌యాంట్స్. ఇవి కరిస్తే కలిగే విపరీతమైన మంట వల్లనే వాటికి ఆ పేరు పెట్టారు. వీటి కాళ్లకు సన్నని నూగులాంటి వెంట్రుకలు మందంగా ఉంటాయి.

వాటి మధ్య గాలి చిక్కుకుని ఉంటుంది. వరదల సమయంలో ఇవి ఒకదాన్నొకటి బంధించుకున్నప్పుడు వాటి కాళ్ల మధ్య ఉండే గాలి ఒక పొరలాగా ఏర్పడుతుంది. అలాగే వీటి కాళ్లకు ఉండే ఒక రకమైన నూనె లాంటి పదార్థం తడిసి పోకుండా కాపాడుతుంది.

అట్లాంటాలోని శాస్త్రవేత్తలు ఫైర్‌యాంట్‌లని తీసుకొచ్చి గాజు బీకర్లలో ఉంచి అందులోకి నీళ్లు ప్రవహించేలా చేశారు. అవి తెప్పలాగా మారినప్పుడు సూక్ష్మదర్శినిలతో ఫొటోలు, వీడియోలు తీసి పరిశీలన చేశారు. అవి ఒకదానినొకటి గట్టిగా తమ బరువుకి 400 రెట్ల శక్తితో పట్టుకుని బంధాలను ఏర్పరుచుకుంటున్నాయి. వీటిని పరిశీలిచడం ద్వారా పరస్పరం సహకరించుకునే రోబోట్ల వ్యవస్థను తయారు చేయవచ్చని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

చెప్పుకోండి చూద్దాం!

What occurs once in every minute, twice in every moment, yet never in a thousand years?

ఈ నాయికలు ఎవరు?

ఈ ఫోటోలో ఉన్న ఇద్దరు హీరోయిన్లు ఎవరో కనిపెట్టగలరా?

పిల్లలకి ఈత నేర్పించి...!

సెలవుల్లో మా ఊరెళ్లాను. అక్కడ కొంత మంది స్నేహితులం కలిసి రోజూ బావి దగ్గరికి వెళ్లి ఈతకొట్టేవాళ్లము. మా ఇరుగుపొరుగు పిల్లల్లో చాలా మందికి ఈతరాదు. అసలే మా ఊళ్లో బావులెక్కువ. వీళ్లందరికీ ఈత వస్తేనే మంచిదనిపించింది. ఓరోజు వాళ్లందరిని పిలుచుకుని వచ్చా 'మీరూ ఈత నేర్చుకుంటారా? ' అని అడిగితే వాళ్లు ఉత్సాహం చూపారు. మర్నాటి నుంచి వాళ్లకు స్నేహితులమంతా కలిసి ఈత నేర్పించాం. సెలవుల్లో ఓ మంచి పని చేశాననిపించింది.

- పి. జనార్ధన్, 9వ తరగతి, కేశవరం, రంగారెడ్డిజిల్లా

నేను చేసిన మంచిపని!

సరదాగా కాసేపు...!

కనుక్కోండి?

పదాల అమరికను బట్టి తరుచూ వాడే తెలుగు పదబంధాల్ని కనిపెట్టగలరా?

1

2

ఎవరు నేను?

నేను నాలుగక్షరాల తెలుగు పదాన్ని. నాలో 1,3 అక్షరాలను కలిపితే స్వప్నము అని, 2,3 కలిపితే చేపల్ని పట్టే సాధనం పేరు, 1,4,2లను కలిపితే ఒక పువ్వు పేరు వస్తుంది. ఇంతకీ నేనేవరిని?

-ఎస్. సాయి వినయ్, పాతగాజువాక

ఏమిటిది చెప్మా?

తమాషా ఇంగ్లిష్!

ఎటునుంచి చదివినా ఒకేలా ఉండే palindromes ఇవిగో

* Dog doo? good god!
* Drat such custard!
* Draw nine men inward.

పొడుపు కథలు

1. డాక్టర్ వచ్చారు, సూది వేశారు, పారిపోయారు
2. చెప్పి రానిది, చెప్పి పోనిది?

చిలిపి ప్రశ్న

నింప లేని ఫారం?

- బి. రాగదీపిక, పార్వతీపురం

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Mania = వ్యామోహం
- ఆసక = తర్వాత

Letter m.

జవాబులు: ఈ నాలుగు అక్షరాలు: ఛిత్రం, జిత్రిత్రం కలుపుండి: 1. ల్రిత్రిత్రం 2. ల్రిత్రిత్రం ల్రిత్రిత్రం ల్రిత్రిత్రం: ర..ర..ర..: 1. ల్రిత్రిత్రం 2. ల్రిత్రిత్రం 3. ల్రిత్రిత్రం 4. ల్రిత్రిత్రం 5. ల్రిత్రిత్రం 6. ల్రిత్రిత్రం 7. ల్రిత్రిత్రం 8. ల్రిత్రిత్రం 9. ల్రిత్రిత్రం ల్రిత్రిత్రం: 1. ల్రిత్రిత్రం 2. ల్రిత్రిత్రం ల్రిత్రిత్రం: ల్రిత్రిత్రం ల్రిత్రిత్రం: ల్రిత్రిత్రం ల్రిత్రిత్రం:

కోడికూత గోవిందు



ఊరికి ఓ చివర ఎత్తయిన గోడలు. రెండో చివర శివారులో నల్లటి రాతినేల మీద పచ్చటి ముళ్లచెట్ల నడుమ ఓ గుడిసె. అందులో ఓ పండు ముసలమ్మా, ఆమె మనవడు ఉంటున్నారు.

మనవడి పేరు గోవిందు. వాడికి వయసైతే వచ్చింది కానీ, అవ్వ కాయ కష్టం మీదనే బతుకుతున్నాడు. ఓ పాడి గేదె వాళ్లిద్దర్నీ పోషిస్తున్నది. ఓ కోడిపెట్టను, పుంజును కూడా అవ్వ సాకుతున్నది.

గోవిందు నౌకరీ కోసం నాలుగైదు ప్రయత్నాలు చేశాడు కానీ, ఫలితం లేకపోయింది. దాంతో వాడికి నిరుత్సాహం పుట్టుకొచ్చింది. ఎక్కడకీ వెళ్లేవాడు కాదు, ఏ పనీ చేసేవాడు కాదు. వేళకు తినేవాడు. నీడ పట్టున పడి ఉండేవాడు. రాత్రి, పగలూ నిద్రే. బద్ధకం ఎక్కువైపోసాగింది.

అవ్వ పెంచుకుంటున్న కోడిపుంజు వాడికి బద్ధశత్రువుగా తయారైంది. నిద్రను మించిన సుఖం వాడికి మరొకటి లేదు. నాలుగో జాము మొదలవగానే ఆ పుంజు పెట్టే కూతల్ని వాడు భరించలేక పోయేవాడు. దాన్ని తిట్టుకునేవాడు. అప్పటికప్పుడే దాన్ని చంపెయ్యాలన్నంతగా కోపం వచ్చేది. 'ఎందుకురా చిందులేస్తావు? కోడి అన్నాక కూత పెట్టకుండా ఉంటుందా? ' అంటూ నవ్వుకుంటూ ఉండేది అవ్వ. 'ఇవాళ దీన్ని కోసి కూరొండేస్తావా, లేదా? ' అని చాలాసార్లు నిగ్గదీశాడు.

'సరేలే! కోడిపెట్ట గుడ్లు పెట్టనీ! పొదిగి పిల్లల్ని చెయ్యనీ!' ఆనక కోసి వండుకుందాం అంది అవ్వ. ఆ ముచ్చటకూడా అయిపోయింది. పిల్లలు రెక్కలమీద, ముళ్లకంచెల మీదా గెంతుతూ తిరుగసాగాయి.

'ఇంక కోసేద్దాం!' అన్నాడు మనవడు. 'ఇప్పుడే వద్దురా!' అంది అవ్వ. ఇంక గోవిందు భరించలేకపోయాడు. అవ్వకు తెలియకుండా పుంజును పట్టుకుపోయి, ఊళ్లో ఓ ఇంట్లో అమ్మేశాడు. తిరిగి వస్తుంటే, దండోరా వినిపించింది. రాజుగారి కొలువులోకి కొత్తగా కొందరు భటులు కావాలి. రేపు ఉదయమే ఎంపిక జరుగుతుంది. నౌకరీ అవసరమైన వారు సూర్యోదయవేళ కల్లా కోటలోకి రావాలి... ఇదీ చాటింపు సారాంశం.

గోవిందు ఇల్లు చేరుకున్నాడు. తిని పడుకున్నాడు. తీయని కలగంటూ గురక పెట్టి నిద్రపోయాడు. కల బూరాలాటప్పన పేలినట్లయింది. అదిరి పడిలేచి కూర్చున్నాడు. పుంజు గుడిసె మీద నిలబడి 'కొక్కొరొకో, కొక్కొరొకో! గోవిందా మేలుకో!' అంటూ అలుపు లేకుండా కూస్తోంది. అది తాను అమ్మేసి వచ్చిన కోడి పుంజే! కట్టుతాడు తెంచుకుని రాత్రికి రాత్రే వచ్చేసిందన్నమాట!

గోవిందుడు గబగబా లేచి వడివడిగా కాలకృత్యాలు తీర్చుకుని సూర్యోదయం కాక ముందే కోటకు చేరుకున్నాడు. మధ్యాహ్నానికల్లా కోటలో ఉద్యోగం ఎంపిక పూర్తయింది. గోవిందు సంతోషంగా ఇంటి ముఖం పట్టాడు. తనకు మేలుకొలుపు పాడి, అదృష్టాన్ని చేతబెట్టిన కోడి పుంజుకు ఓ ముద్దివ్వాలి!

'ఇంకా ఎక్కడుందిరా కోడిపుంజు? దాన్ని అమ్మేశావటగా? పొద్దుటే వాడొచ్చి పట్టుకెళ్లిపోయాడు' అంది అవ్వ. గోవిందు ఊళ్లోకి పరుగు తీశాడు. ఆ ఇంటి ముందర కోడి ఈకలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. తల వంచుకొని భారంగా అడుగులు వేస్తూ వెనుదిరిగాడు గోవిందు.

మర్నాడే వెళ్లి ఉద్యోగంలో చేరాడు. భటాధికారి అతని పేరు రాసుకుంటూ, 'మీ ఇంటి పేరు చెప్పు' అన్నాడు. గోవిందు ఓ క్షణం ఆలోచించి, 'కోడికూత' అని చెప్పి, చెమర్చిన కళ్లను చేతితో తుడుచుకున్నాడు.

– కలువకొలను సదానంద



అవమానాన్నీ కష్టాన్ని ఎదుర్కోగల ఒకేఒక ఆయుధం చిరునవ్వు.
– గాంధీజీ

ధైర్యవంతురాలైన గొర్రెపిల్ల... మతిమరుపు కోడిపుంజు... తెలివైన ఎలుక... కలిసి చేసిన హంగామా మన ముందుకు రాబోతోంది!

హాయ్! బుజ్జీ!!

గొర్రెపిల్ల సాహసాలు భలేభలే!

ఓ గొర్రెపిల్లకి మృగరాజు సింహానికి ఉన్నంత ధైర్యం ఉంటుందా? యానిమేషన్ సినిమాలో అయితే ఉంటుంది. పైగా అది అందరికీ మంచి చేయాలనే సంకల్పం ఉన్నదైతే ఉంటుంది. అందుకే ఆ తెల్లని బుజ్జి గొర్రెపిల్లంటే అడవిలో జంతువులందరికీ ఇష్టం. దానికి అందరూ స్నేహితులే అయినా, ప్రాణస్నేహితులు మాత్రం ఆరుగురు. వీరంతా కలిసి చేసే అల్లరి, సాహసాలు ఇన్నీ అన్నీ కాదు. ఇంతకీ ఎక్కడ? 'ద లయన్ ఆఫ్ జుడా' సినిమాలో. ఇది త్వరలో మన ముందుకు రానున్న నేపథ్యంలో కథేంటోతెలుసుకుందాం!

అనగనగా ఓ అడవిలో జుడా అనే గొర్రెపిల్ల. దీని స్నేహితులు జాక్ అనే గాడిద, ఎస్మే అనే ఆవు, స్లింక్ అనే ఎలుక, డ్రాక్ అనే కోడిపుంజు, హారెక్ అనే పంది, మాంటీ అనే గుర్రం. ఎక్కడికెళ్లినా అన్నీ కలిసి వెళ్లాల్సిందే. ఏం చేసినా కలిసి కట్టుగా చేయాల్సిందే. ఆ అడవికి ఆనుకునే ఓ ఊరు. ఊరన్నాక జాతర జరుగుతుంది కదా? జాతరన్నాక గొర్రెని బలివ్వాలి కదా? అందుకని ఊరివాళ్లు ఓ మంచి గొర్రెపిల్ల కోసం వెతుకుతుంటే వాళ్లకి చెంగుచెంగున గెంతుతున్న జుడా కనిపిస్తుంది. ఒంటి మీద ఒక మచ్చ కూడా లేకపోవడం, పాల నురగలా తెల్లగా ఉండడంతో దీనినే బలిద్దామని పట్టుకుని తీసుకుపోతారు. ఈ విషయం మిగతా ఆరుగురు స్నేహితులకి తెలుస్తుంది. మరి వాళ్లు ఊరుకుంటారేంటీ? అవన్నీ కలిసి ఊళ్లోకి బయలుదేరుతాయి. తమ నేస్తాన్ని కాపాడుకోడానికి అవేం చేశాయో, ఎన్ని ఎత్తులు పైఎత్తులు వేశాయో, ఎన్ని పాట్లు పడ్డాయో అన్నీ కలిస్తే సినిమా.

ఇందులో పాత్రలు భలేగా ఉంటాయి. కోడిపుంజు డ్రాక్ పెద్ద వాగుడు కాయ్. దానికి సాయం మతిమరుపు. చెప్పిందే చెబుతూ, చేసిందే చేస్తూ నవ్విస్తుంది. ఇక గాడిద జాక్‌కి కోపం ఎక్కువ. తాను నడుస్తున్న దారిలో ఎవరైనా అడ్డొస్తే చాలు ఎగిరి తన్నిందన్నమాటే. ఆవు, గుర్రం, పంది చక్కగా ప్రేమగా ఉంటాయి. స్నేహితులందరిలో తెలివైనది ఎలుక స్లింక్. ఇది వేసే ఉపాయాలన్నీ భలేగా ఉంటాయి.

'ది లయన్ ఆఫ్ జుడా' సినిమా 30 ఏళ్ల క్రితం విడుదలైన 'వన్స్ అపాన్ ఎ స్టేబుల్' సినిమాకి సీక్వెల్. అమెరికా అడవులు, నగరాల ఫోటోలనే తీసుకుని యానిమేట్ చేశారు. గంటన్నర పాటు సాగే ఈ సినిమా తీయడానికి మొత్తం కోటిన్నర డాలర్లు ఖర్చయింది.

నేనెవరు?

నేను 5 అక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో చివరి 3 అక్షరాలకి వయసు అని, 4,3,2,5 అక్షరాలకు ఆట అని, 3,1,2 అక్షరాలకి లక్ష్యం అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

- కె. సాకేత్, విజయవాడ

చిలిపి ప్రశ్న

తాగలేని పాలు?

- జి. హలీమ సాదియా

జవాబులు: ఆరుగురు: Image చుట్టుపక్కలవాళ్లు: 1. గేదెలు 2. ఆవులు 3. బంగారం, వెండి, ఇత్తడి, రాగి. చుట్టుపక్కలు: రాజాలు! కథలు: 2. 4 ఉంగరపు వేలు: 1. గోళ్లు (గోళ్ల పుట్ట పెరుగు) 2. మాంసం చాలకపోతలు: 1. కళ్లు, గుండె 2. చుక్కలు

ముచ్చటగా మూడు! క్విజ్

1. NASA పూర్తి పేరేంటి?
2. ఏ క్రీడ ఆడే మైదానాన్ని డైమండ్ అని పిలుస్తారు?
3. ఏ దేశాల్ని కలిపి గ్రేట్‌బ్రిటన్ అంటారు?

నా ఆటోగ్రాఫ్

రాహుల్ గాంధీ

పొడుపు కథలు

1. చూచేవి చెప్పలేవు, చెప్పేది చూడలేదు?
2. మీద మెరుగు లోపల పురుగు

గబాగబా అనండి!

If you understand say "Understand"
If you dont understand, say "dont understand"
But if you understand and say "dont understand"
how do i understand that you understand? Understand

బొమ్మలో బొమ్మ!



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Manipulate = మోసపుచ్చు
- అంజనం = కాటుక



వేలి ముద్రల్లాగే నాలుక ముద్రలు కూడా ఒక్కొక్కరికి ఒక్కోలా ఉంటాయి.

చూడకుంటే ఏమయ్యేదో..!

ఒకసారి ఏమయిందంటే..

ఈ వేసవి సెలవులకి మా కుటుంబమంతా కలిసి బాసర వెళ్లాం. అక్కడ నదిలో మా అమ్మ చెల్లికి స్నానం చేయించి ఒడ్డున కూర్చోబెట్టింది. నేను చెల్లి పక్కనే నిల్చుని నీటి అలలని చూస్తున్నాను. ఇంతలో నదిలో దూరంగా ఒకబ్బాయి కనిపించాడు. చేతులు ఆడిస్తున్నాడు. అతన్ని ఎవరూ గమనించలేదు. నాకెందుకో అతడు ప్రమాదంలో ఉన్నాడనిపించింది. వెంటనే అమ్మని పిలిచి అతన్ని చూపించా. తరువాత చుట్టుపక్కల ఉన్న వాళ్లందరూ వినేలా అతన్ని కాపాడండి అని అరిచా. ఒడ్డున ఉన్న ఒక వ్యక్తి గబుక్కున దూకి అబ్బాయిని ఒడ్డుకు చేర్చాడు. నేను చూడకపోయుంటే అతను మునిగిపోయేవాడే.

-సాయి ప్రసన్న, 3వ తరగతి, భైంసా, ఆదిలాబాద్

ఇలాంటివి రాసి పంపితే మీ ఫొటోతో సహా ప్రచురిస్తాం. మా చిరునామా: హాయ్‌బుజ్జీ, ఈనాడు కార్యాలయం, సోమాజీగూడ, హైదరాబాద్-500082; hai@eenadu.net

వాచీ..వాచీ.. టైమెంత?

మెదడుకు మేత

పక్కన కొన్ని ఎలక్ట్రానిక్ వాచీలు ఉన్నాయి చూడండి. మొదటి నాలుగు గడియారాలలో వేర్వేరు సమయాలు నమోదై ఉన్నాయి. వాటిని బట్టి అయిదో గడియారంలో ఉండాల్సిన సమయం ఎంతో అంచనా వేయండి.

జవాబు: 3,4,5 అక్షరాలకు ఆట అని అర్థం కనుక ఆ అక్షరాలు ఉండే అంకెలు కలిపితే 12 వస్తుంది. అలాగే 3,1,2 అక్షరాలకి లక్ష్యం అని అర్థం కనుక ఆ అక్షరాలు ఉండే అంకెలు కలిపితే 6 వస్తుంది. అలాగే 4,3,2,5 అక్షరాలకు ఆట అని అర్థం కనుక ఆ అక్షరాలు ఉండే అంకెలు కలిపితే 14 వస్తుంది. కనుక సమాధానం 5:35

బొమ్మకో సినిమా!

బొమ్మలతో ముడిపడి ఉన్న తెలుగు సినిమాల పేర్లని కనుక్కోండి?

చుక్కలు కలపండి!



వాటికి పసుపు రంగు ఇష్టమా?



ప్రశ్న: పసుపు రంగు గాజు పెట్టెలు బొద్దింకలకు బోనుల్లాగా పనిచేస్తాయి. ఎందుకు?

-పి. సుందరి, 8వ తరగతి, అరకులోయ (విశాఖ)

జవాబు: మనం చూడగలిగినట్టు ప్రాణులన్నీ వివిధ రంగులను చూడలేవు. బొద్దింకలు (కాక్రోచ్) పసుపు రంగును చూడలేవు. ఎందుకంటే వాటి కళ్లలో ఆ రంగు పౌనఃపున్యానికి స్పందించే కణాలు ఉండవు. అందువల్ల వాటికి పసుపు రంగు నలుపుగా కనిపిస్తుంది. అందువల్లనే పసుపు రంగు గాజు పెట్టెను అవి చీకటి ప్రాంతంగా భ్రమించి అక్కడ క్షేమంగా దాక్కోవచ్చనే భావనతో అందులోకి చేరుకుంటాయి. అందుకనే ఆ రకమైన పెట్టెలను వాటికి బోను (trap)ల్లాగా ఉపయోగించి వాటి బెడదను వదిలించుకుంటారు.

-ప్రొ॥ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

కవలలేవీ?

-శ్రీనివాస్